అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 10-12-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 | సంచిక : 339 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + సోపతి (వెల్‌లో) వెల : 8.00

పథకాలకు శ్రీకారం

వందరోజుల్లో ఆరు గ్యారంటీల అమలు : సీఎం రేవంత్

- తెలంగాణ అంటే సోనియమ్మ గుర్తొస్తుందని వ్యాఖ్య
- చేయూత కింద బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు
- అసెంబ్లీ నుంచి ట్యాంక్‌బండ్ వరకు మహిళా మంత్రులు, అధికారులతో కలిసి ప్రయాణం
- టికెట్ కొన్న సీఎం

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వందరోజుల్లో అమలు చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే 'మహాలక్ష్మి' పథకాన్ని, ఆరోగ్య పరిమితిని రూ. 10 లక్షలకు పెంచుతూ మరో పథకాన్ని సీఎం శనివారం ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రొటెం స్పీకర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇకపై మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడికి అయినా బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ. ఐదు లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచుతూ ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.



మహిళల హర్షం

ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ ప్రారంభం

- రాష్ట్రమంతటా కిటకిటలాడిన బస్సులు, బస్టాండ్‌లు
- అట్టహాసంగా బస్సుల అలంకరణ
- మాకో వరం అంటున్న బాలికలు
- ప్రభుత్వానికి మహిళల కృతజ్ఞతలు
- టికెట్ల కోసం త్వరలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్

వివరాలు 3లో

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

చేయూత పథకం కింద వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను ఆయన అందించారు. పథకాలు ప్రారంభమవుతున్న వేళ తెలంగాణ ప్రజలకు పండగ రోజని చెప్పారు. సోనియా జన్మదినమైన 2009, డిసెంబర్ తొమ్మిదిన తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారనీ, అందులో రెండు గ్యారంటీలను ఆమె పుట్టినరోజు నాడే ప్రారంభించడం చాలా ...13లో

మంత్రులకు శాఖలు కేటాయింపు

భట్టికి ఆర్థికం, ఇంధనం..ఉత్తమ్‌కు భారీసాగునీటి పారుదల

- సీతక్కకు పంచాయతీరాజ్, తాగునీటి సరఫరా
- కీలకశాఖలు సీఎం దగ్గరే
- విస్తరణలో ఇతరులకు ఇచ్చే అవకాశం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర మంత్రులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శాఖలు కేటాయించారు. ఇందుకోసం శుక్రవారం ఢిల్లీ వెళ్లిన సీఎం, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సుదీర్ఘ చర్చలు జరిపారు. శనివారం ఉత్తర్వులు జారీచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. ఈ మేరకు జీవో నెంబరు 179 విడుదలైంది. సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు, హోం, పురపాలక, విద్య, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమంతో పాటు మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు సైతం ప్రస్తుతం సీఎం దగ్గరే ఉన్నాయి. రెండో విడత విస్తరణ అనంతరం వాటిని ఇతరులకు ...13లో


రేవంత్‌రెడ్డి
సాధారణ పరిపాలన శాంతిభద్రతలు, మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు


మల్లు భట్టి విక్రమార్క
ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ


ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి
భారీ నీటిపారుదల, పౌరసరఫరాలు


దామోదర రాజనర్సింహ
వైద్య,ఆరోగ్యశాఖ,కుటుంబ సంక్షేమం, సైన్స్ టెక్నాలజీ


సీతక్క
పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, ఉమెన్ వెల్ఫేర్, తాగునీటి సరఫరా


శ్రీధర్‌బాబు
ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు


కొండా సురేఖ
అటవీ శాఖ, దేవాదాయ, పర్యావరణ


పొంగులేటి శ్రీనివాస్
రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలు


కోమటిరెడ్డి వెంకటరెడ్డి
రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ


జూపల్లి
ఎక్సైజ్, పర్యాటకం, పురావస్తు


తుమ్మల నాగేశ్వరరావు
వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, చేనేత


పొన్నం ప్రభాకర్
రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ

బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్

ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికయ్యారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలందరూ ఆయన్ను ఏకగ్రీవంగా తమ నేతగా ఎన్నుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే.కేశవరావు అధ్యక్షతన శాసనసభాపక్ష సమావేశాన్ని నిర్వహించారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి... ఎల్పీ లీడర్‌గా కేసీఆర్ పేరును ప్రతిపాదించగా, మాజీ మంత్రులు కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాసయాదవ్ బలపరిచారు. మిగతా కమిటీని ఎంపిక చేసే బాధ్యతను కేసీఆర్‌కు అప్పగిస్తూ శాసనసభాపక్షం ఏకగ్రీవంగా తీర్మానించింది.


వాకర్ సాయంతో నడిచిన కేసీఆర్



ఆరోగ్యం మెరుగుపడుతోంది :డాక్టర్ ప్రవీణ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైంది. ప్రస్తుతం ...13లో



ఎమ్మెల్యేల ప్రమాణం...

తొలుత సీఎం రేవంత్, తర్వాత మంత్రులు

కేసీఆర్, కేటీఆర్ సహా 18 మంది గైర్హాజరు

- సభకు రాని బీజేపీ సభ్యులు
- అసెంబ్లీ వాయిదా
- 14న తిరిగి ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ మూడో అసెంబ్లీ శనివారం కొలువుదీరింది. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీ ఉదయం తొమ్మిది గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం 11.10 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శనివారం వంద మంది ఎమ్మెల్యేల చేత ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి, ఆ తర్వాత వరుసగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రమాణం చేశారు. అనంతరం మహిళా సభ్యులు ఆ తర్వాత మిగతా ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ నుంచి 61 మంది, బీఆర్ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి ఒకరు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీతో కలిపి మొత్తం 101 మంది ఎమ్మెల్యేలు మొదటిరోజు ప్రమాణస్వీకారం చేశారు. బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, పి సబితా ఇంద్రారెడ్డి, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, చామకూర మల్లారెడ్డి, గంగుల కమలాకర్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంఐఎం సభ్యులు అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జాఫర్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, మీర్ జుల్ఫీకర్ అలీ, మహమ్మద్ మాజిద్ హుస్సేన్, మహమ్మద్ మోబిన్, సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఉన్నారు. చివరిగా కాంగ్రెస్ సభ్యుడు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రమాణం చేశారు. బీజేపీ ...13లో



ప్రమాణస్వీకారాన్ని బహిష్కరించిన బీజేపీ ఎమ్మెల్యేలు

అసెంబ్లీ ఎదుట నిరసనకు యత్నం..అడ్డుకున్న పోలీసులు

- అమరవీరుల స్థూపానికి, అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యేల నివాళి
- ప్రొటెం స్పీకర్ ఎన్నిక సరిగాదంటూ గవర్నర్ కార్యదర్శికి ఫిర్యాదు

వివరాలు 13లో..

లెక్కకు లెక్క..దెబ్బకు దెబ్బ

ఆర్థిక, విద్యుత్ శాఖలపై శ్వేతపత్రాలు

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వ శాఖలపై విస్తృత కసరత్తు చేస్తున్నారు. ఒకవైపు రాజకీయ వ్యవహారాలు చక్కబెడుతూనే, మరోవైపు సర్కారీ శాఖల పనులు సైతం కొలిక్కితెచ్చే పనిలోపడ్డారు. బీఆర్ఎస్ సర్కారు చేసిన తప్పిదాలు, అవినీతి అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నారు. ఇందుకు కాంగ్రెస్ హైకమాండ్ సైతం రేవంత్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలొస్తున్నాయి. శాఖలవారీగా సమీక్షలు చేపడుతూ గత ప్రభుత్వ అవినీతి మకిలీపై కూపీలాగే పనిలో నిమగ్నమయ్యారు. వ్యవస్థలను ప్రక్షాళన చేసే ప్రయత్నంలో ఉన్నారు.

- సీఎం రేవంత్ విస్తృత కసరత్తు
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- అవినీతి అంతు తేల్చేదిశగా అడుగులు
- కాళేశ్వరంపైనా నిపుణులతో సమాలోచన



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే ఆర్థిక, విద్యుత్ శాఖలపై సీఎం సమీక్ష చేశారు. ఆర్థిక శాఖ ద్వారా 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన నిధుల కేటాయింపు, విద్యుత్ శాఖలోని రూ. 85 వేల కోట్ల అప్పులపై ప్రత్యేకంగా సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఇప్పటికే ఒకదఫా చర్చించారు. పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని ఇప్పటికే ఆ రెండు శాఖలను ఆదేశించారు. దీనిపై మలివిడత శాసనసభ సమావేశాల్లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రజలకు ఉన్నది ఉన్నట్టుగా వాస్తవ పరిస్థితి చెప్పే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలి ఐదేండ్ల కాలంలో మాజీ సీఎం కేసీఆర్, ప్రాజెక్టులపై ఎమ్మెల్యేలకు పవర్‌పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చినట్టుగా, ఆర్థిక, విద్యుత్ శాఖలపై ఆ తరహా చర్యలకు పూనుకోవాలని అనుకుంటున్నట్టు తెలిసింది. అంతకంటే మునుపే శ్వేతపత్రాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజలు కట్టే ...6లో

సోషల్ మీడియా పోస్టులపై ఉక్కుపాదం

ఐదేండ్లలో 36 వేలకు పైగా పోస్టులపై నిషేధం

- అధిక భాగం 'ఎక్స్'లోనివే


న్యూఢిల్లీ : 2018-2023 అక్టోబర్ మధ్యకాలంలో సామాజిక మాధ్యమాలలో వచ్చిన వేలాది పోస్టులపై కేంద్రం ఉక్కుపాదం మోపింది. ఈ కాలంలో 36,838 పోస్టులను తొలగించారు. వీటిలో ఎక్కువ భాగం 'ఎక్స్' (ఒకప్పటి ట్విట్టర్)లో పెట్టినవే. అందులో పెట్టిన 13,660 పోస్టులను కేంద్రం తొలగించింది. రాజ్యసభలో సీపీఐ(ఎం) సభ్యుడు జాన్ బ్రిట్టాస్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం ఈ మేరకు సమాధానం ఇచ్చింది. కోవిడ్ వచ్చిన 2020లో అత్యధికంగా 9,849 పోస్టులను ప్రభుత్వం తొలగించింది.

గత ఐదేండ్ల కాలంలో పోస్టుల తొలగింపునకు సంబంధించి ప్రభుత్వం ట్విట్టర్, ఫేస్‌బుక్ సహా సామాజిక మాధ్యమాలకు ఎన్ని ఆదేశాలు జారీ చేసింది పోస్టులలో సమాచారం తొలగింపు, సవరణలకు సంబంధించి జారీ చేసిన ఆదేశాల వివరాలు ఏమిటి? అని బ్రిట్టాస్ ప్రశ్నించారు. సంవత్సరాలు, సంస్థల వారీగా వివరాలు అందజేయాలని కూడా ఆయన కోరారు. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ 'వినియోగదారులందరికీ ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉండాలని, అది సురక్షితంగా, నమ్మదగినదిగా ఉండాలని, అందరికీ జవాబుదారీగా ఉండాలని ప్రభుత్వం కోరుకుంటోంది. దానికి అనుగుణంగానే ప్రభుత్వం చట్టబద్ధంగా ఆదేశాలు జారీ చేసింది. ఐటీ చట్టం-2000లోని సెక్షన్ 69ఏ ప్రకారం ప్రజలకు సమాచారం అందకుండా వాటిని తొలగించాలని ఆదేశాలు జారీ చేశాం. దేశ సమగ్రతను కాపాడేందుకు, దేశ భద్రతకు, విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించేందుకు అలాంటి చర్యలు అవసరమని ప్రభుత్వం భావిస్తే అందుకు అనుగుణంగా ఆదేశాలు జారీ చేసే అధికారం ఈ చట్టం ప్రకారం కేంద్రానికి ఉంది' అని తెలిపింది. గడచిన ఐదేండ్లలో ఎక్స్‌లోని 13,660, ఫేస్‌బుక్‌లోని 10,197, యూట్యూబ్ లోని 5,759, ఇతర సామాజిక మాధ్యమా లలోని 4,199, ఇన్‌స్టాగ్రామ్‌లోని 3,023 పోస్టులను కేంద్రం తొలగించింది.ఎలన్ మస్క్ అధీనంలోకి వచ్చిన తర్వాత ఎక్స్ కార్పొరేషన్‌పై భారత్ సహా పలు దేశాలు అనేక ఫిర్యాదులు చేశాయి. భావ ప్రకటనా స్వేచ్ఛకు పెద్దపీట వేస్తానని, సామాజిక మాధ్యమంలో రాజకీయ జోక్యాన్ని అనుమతించబోనని మస్క్ గతంలోనే చెప్పారు. 2022 సెప్టెంబర్ 27-ఈ ఏడాది ఏప్రిల్ 27 మధ్యకాలం లో పోస్టుల తొలగింపునకు సంబంధించి ఎక్స్‌కు కేంద్రం యాభై విజ్ఞాపనలు చేసింది.

బిజినెస్

స్టార్టప్‌లకు గడ్డుకాలం

- నిధుల లభ్యతలో 72% పతనం
- ఈ ఏడాది 50వేల కోట్లకే పరిమితం
- ఐదేళ్లలో అతి కనిష్టం..



న్యూఢిల్లీ: భారత్‌లోని స్టార్టప్ సంస్థలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయి. నిధుల సమీకరణలో తీవ్ర సవాళ్లను చవి చూస్తున్నాయి. గతేడాదితో పోల్చితే ప్రస్తుత ఏడాదిలో నిధుల లభ్యతలో 72 శాతం పతనాన్ని చవి చూశాయని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. 2023లో ఇప్పటి వరకు 7 బిలియన్ డాలర్లు (దాదపు రూ.58 వేల కోట్లు) నిధులు అందాయని మార్కెట్ ఇంటిలిజెన్సీ వేదిక ట్రాక్సన్ జియో తన ఇంటియా టెక్ 2023 వార్షిక రిపోర్ట్‌లో వెల్లడించింది. గతేడాది మొత్తంగా 25 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.2లక్షల కోట్లు) నిధులు సమీకరించగలిగాయని తెలిపింది. 2023లో అంతర్జాతీయంగా అత్యధికంగా నిధులు సమీకరించిన దేశాల్లో భారత్ నాలుగో స్థానంలో ఉంది.

కాగా ప్రస్తుత ఏడాది నాలుగో త్రైమాసికంలో స్టార్టప్‌లు 957 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8వేల కోట్లు) నిధులను సమీకరించాయి. 2016 మూడో త్రైమాసికం తర్వాత అత్యంత కనిష్ట స్థాయికి నిధుల సమీకరణ పడిపోయిందని ట్రాక్సన్ జియో వెల్లడించింది. 2022లో 15.6 బిలియన్ డాలర్ల నిధులను అందుకున్నాయి. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు 17 ఫండింగ్ రౌండ్లలో ప్రతీ దఫాలో సగటున 100 మిలియన్ డాలర్ల చొప్పున నిధులను సమీకరించాయి. నిధుల సమీకరణలో ఫోన్‌పే అత్యధికంగా 750 మిలియన్ డాలర్లను అందుకుంది. కాగా స్టార్టప్‌ల నుంచి గతేడాది 19 సంస్థలు ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రాగా.. ఈ ఏడాది 18 టెక్ సంస్థలు ఇష్యూకు వచ్చాయి. ఇందులో యాత్ర, ఇక్సో లైటింగ్ లాంటి కీలక సంస్థలు ఉన్నాయి. కాగా.. బెంగళూరు, ముంబయి, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లోని స్టార్టప్‌లు అధిక ఫండింగ్స్‌ను ఆకర్షించాయి.

"2023లో నిధుల లభ్యతలో మందగమనం భారత స్టార్టప్‌లకు సవాళ్లను విసురుతోంది. అయినప్పటికీ భవిష్యత్తు ఆశాజనకంగానే ఉంది. ప్రభుత్వ విధానాలకు తోడు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థతో భారత్ మంచి స్థానంలో ఉందని నమ్ముతున్నాము. మా దృష్టి కొత్త ఆవిష్కరణ, విలువను సృష్టించడంపైనే ఉంటుంది. పరిశ్రమ పుంజుకుంటుంది. అభివృద్ధి చెందుతుందని మేము విశ్వసిస్తున్నాము." అని ట్రాక్సన్ జియో సహ వ్యవస్థాపకురాలు నేహా సింగ్ అన్నారు. అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న ఆర్థిక మందగమనం.. టెక్ కంపెనీలు పొదుపు చర్యలకు దిగడం తదితర అంశాలు స్టార్టప్‌ల నిధుల సమీకరణలో ప్రతికూలతలను పెంచుతున్నాయి. ఈ రంగంలో ఫండింగ్ తగ్గిపోవడంతో పాటు భారీగా ఉద్యోగాలు ఊడుతోన్న విషయం తెలిసిందే. స్టార్టప్‌లకు నిధుల మద్దతులో కేంద్ర ప్రభుత్వం సరైన విధానాన్ని అనుసరించకపోవడం, బడా కార్పొరేట్లకు కొమ్ము కాయడం వల్లే అవి ఒత్తిడిలోకి జారుకుంటున్నాయని.. కొత్తవి రాలేకపోతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

హీరో మోటోతో ఏథర్ ఎనర్జీ జట్టు

ATHER

న్యూఢిల్లీ : విద్యుత్ వాహనాల తయారీదారు ఏథర్ ఎనర్జీ ఇంటర్ ఫాస్ట్ ఛార్జింగ్ నెట్‌వర్క్ విస్తరణ కోసం హీరో మోటోకార్ప్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఈ ఒప్పందంలో ఏథర్ ఎనర్జీ ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్‌లను, ఏథర్ గ్రిడ్స్, హీరో మోటోకార్ప్ ఛార్జింగ్ స్టేషన్‌లను సజావుగా ఏకీకృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. కంబైన్డ్ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవి వినియోగదారులకు అసమానమైన, సౌకర్యవంతమైన యాజమాన్య అనుభవాన్ని అందించడంలో దిగ్గజ సంస్థగా మారనున్నట్లు పేర్కొంది.

మరో రెండు విడతల్లో పసిడి బాండ్లు జారీ

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో రెండు విడతల్లో సౌర్వభౌమ పసిడి బాండ్ల(ఎస్‌జిబి)ను జారీ చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. మూడో విడతగా డిసెంబర్ 18 నుంచి 22 తేదీల్లో, నాలుగో విడత బాండ్లను 2024 ఫిబ్రవరి 12 నుంచి 16 తేదీల్లో జారీ చేయనుంది. ఇంతక్రితం జూన్ 19-23, సెప్టెంబరు 11-15 తేదీల్లో బాండ్లను జారీ చేసింది. ఈ బాండ్లను ఎస్‌జిబిలను బ్యాంక్‌లు, తపాళ శాఖ, స్టాక్ ఎక్సేంజీల్లో కొనుగోలు చేయడానికి వీలుంది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ నుంచి కొత్త క్రెడిట్ కార్డ్



న్యూఢిల్లీ: ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, మాస్టర్ కార్డ్‌లు సంయుక్తంగా కొత్తగా ఫస్ట్ స్వైప్ క్రెడిట్ కార్డ్‌ను ఆవిష్కరించాయి. వినూత్నమైన ఇఎంఐ ఫీచర్‌లు, చెల్లింపు సౌలభ్యం, ఉత్తేజకరమైన మర్చంట్ ఆఫర్‌లు, వేగవంతమైన రిఫరల్ బెనిఫిట్ ప్రోగ్రామ్ ఫీచర్లతో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ బిజినెస్ హెడ్ శిరీష్ భండారి తెలిపారు.

హౌసింగ్.కమ్‌లో ఎఐ ప్రైస్ ట్రెండ్ ఇంజిన్

న్యూఢిల్లీ : రియల్ ఎస్టేట్ వేదిక అయినా హౌసింగ్.కమ్ కొత్తగా ఎఐ ఆధారిత ప్రైస్ ట్రెండ్ ఇంజిన్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఈ అత్యాధునిక ఫీచర్ వినియోగదారులకు క్లిష్టమైన ధరల డేటాను అందించడానికి దోహదం చేస్తుందని పేర్కొంది. ఆస్తులను కొనడం, విక్రయించడం, అద్దెకు తీసుకోవడం తదితర సమాచారాన్ని మరింత సులభతరం చేస్తుందని ఆ సంస్థ ప్రొడక్ట్ అండ్ డిజైన్ హెడ్ సంగీత్ అగర్వాల్ పేర్కొన్నారు.

టెక్నో నుంచి స్పార్క్ గో2024 స్మార్ట్‌ఫోన్



న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ టెక్నో కొత్తగా స్పార్క్ గో 2024ను విడుదల చేసింది. దీని ధరను రూ.6,699గా నిర్ణయించింది. రూ.7వేల లోపులో 3జిబి ర్యామ్, 64 జిబి మెమోరీతో దీన్ని ఆవిష్కరించామని టెక్నో మొబైల్ ఇండియా సిఇఒ అరిజీత్ తాలపత్ర పేర్కొన్నారు. 6.56 అంగుళాల డాట్ ఇన్ డిస్‌ప్లే కలిగిన స్మార్ట్‌ఫోన్‌ను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విక్రయిస్తున్నామన్నారు.

ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన లభించింది. వృద్ధులు, వికలాంగులు, మహిళలు పెద్దఎత్తున ప్రజాదర్బార్‌కు వచ్చారు. వారి నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్‌ఏ నవీన్ మిత్తల్ విజ్ఞాపనలు స్వీకరించారు. సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తేనున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ అదనపు కలెక్టర్ మధుసూదన్, జీహెచ్‌ఎంసీ అధికారులు ముషారఫ్ అలీ, రవికుమార్ లు ప్రజాదర్బార్ నిర్వహణను సమన్వయం చేశారు.

ప్రభుత్వ సలహాదారుల నియామకాలు రద్దు

- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో నియమితులైన ప్రభుత్వ సలహాదారుల నియామకాలను కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సలహాదారులుగా నియమితులైన రాజీవ్ శర్మ, అనురాగ్ శర్మ, ఏకే ఖాన్, సోమేశ్‌కుమార్, జీఆర్ రెడ్డి, ఆర్.శోభ, చెన్నమనేని రమేష్ నియామకాలను ప్రభుత్వం రద్దు చేసింది.

మైనారిటీ విద్యార్థుల పట్ల వివక్షను ఆపండి

ఎంఏఎన్‌ఎఫ్‌ను పునరుద్ధరించండి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాబోయే బ్యాచ్‌ల కోసం మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్ (ఎంఎఎన్ఎఫ్)ని నిలిపివేసిన బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఇప్పటికే ఉన్న ఎంఏఎన్ఎఫ్ పొందుతున్న వారికిచ్చే మొత్తాన్ని పెంచకుండా మైనార్టీ విద్యార్థుల పట్ల వివక్షను కొనసాగిస్తోందని ఎస్ఎఫ్ఐ విమర్శించింది.

ఈ మేరకు శనివారం ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి విపి సాను, మయూక్ బిశ్వాస్ ప్రకటన విడుదల చేశారు. రీసెర్చ్ ఫెలోషిప్‌లు షెడ్యూల్డ్ కులాల కోసం నేషనల్ ఫెలోషిప్ (ఎన్ఎఫ్ఎస్సీ), షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోసం నేషనల్ ఫెలోషిప్ (ఎన్ఎఫ్ఎస్టీ), ఇతర వెనుకబడిన తరగతుల కోసం నేషనల్ ఫెలోషిప్ (ఎన్ఎఫ్ఓబీసీ), మైనారిటీ విద్యార్థులకు మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్ (ఎంఎఎన్ఎఫ్)లకు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జెఆర్ఎఫ్)లతో సమానంగా ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు.

"జెఆర్ఎఫ్ కోసం రూ.31,000 నుంచి రూ.37,000, ఎస్ఆర్ఎఫ్ కోసం రూ.35,000 నుండి రూ.42,000 రీసెర్చ్ ఫెలోషిప్‌లను ఈ సంవత్సరం పెంచడానికి యుజిసి ఆమోదించింది. ఈ ఆమోదం తరువాత ఎస్ఎఫ్ఎస్సి, ఎస్ఎఫ్ఎస్టీ, ఎస్ఎఫ్ఓబిసి, ఫెలోషిప్ గ్రహీతలకు పెండింగ్‌లో ఉన్న బకాయిలతో వారి సవరించిన ఫెలోషిప్ మొత్తాలను పొందారు.

అయినప్పటికీ, ఎంఎఎస్ఎఫ్ ఫెలోషిప్ దారులకు మాత్రమే అందలేదు. ఫెలోషిప్ పెంపుకు సంబంధించి ఎటువంటి అప్ డేటు వారికి నేటి వరకు అందలేదు. ఎంఎఎస్ఎఫ్ ఎంపిక మతపరమైనది. మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన విద్యార్థులను లక్ష్యంగా చేశారు. బీజేపీ ప్రభుత్వ ప్రయత్నం రాజకీయ ప్రేరేపితమైనది. దేశంలోని ముఖ్యమైన పరిశోధనా స్కాలర్‌ల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. యూజీసీ జేఆర్ఎఫ్, ఎన్ఎఫ్ఎస్సి, ఎన్ఎఫ్ఎస్టీ, ఎన్ఎఫ్ఓబిసి, వంటి ఇతర ఫెలోషిప్‌లతో పోలిస్తే అన్యాయమైన వివక్షను ఎత్తిచూపుతూ మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్ (ఎంఎఎన్ఎఫ్)లో తక్షణ పెంపును ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. దేశంలోని అర్హులైన విద్యార్థులందరికి వారి మతంతో సంబంధం లేకుండా విద్యలో అందరికీ సమానమైన ఫెలోషిప్ లు ఇవ్వాలి. ఫెలోషిప్ లు తక్షణమే పెంచాలి" అని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని విశ్వవిద్యాలయ విద్యార్థులకు పిలుపు ఇచ్చారు.

గౌరీ లంకేష్ హత్య కేసులో నిందితుడికి బెయిల్

విచారణలో జాప్యమే కారణమని తెలిపిన కర్నాటక హైకోర్టు



బెంగళూరు : జర్నలిస్ట్ గౌరీ లంకేష్, రచయిత ఎంఎం కల్బుర్గీ హత్య కేసులను త్వరితగతిన విచారించేందుకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఓ నిందితుడికి కర్నాటక హైకోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. పాత్రికేయురాలు గౌరీ లంకేష్ హత్య కేసులో 11వ నిందితుడైన మోహన్ నాయక్‌కు హైకోర్టు శుక్రవారం బెయిల్ ఇచ్చింది. గౌరీ లంకేష్ తన నివాసంలో ఉండగా 2017 సెప్టెంబర్ ఐదున కొందరు దుండగులు కాల్చి చంపారు. ఈ కేసులో 18 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినప్పటికీ విచారణలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. నాయక్‌కు బెయిల్ మంజూరు కావడానికి ఇది ఓ కారణం. నిందితుడు 2018 జూలై 18 నుండి కస్టడీలోనే ఉన్నాడు.

'ఈ కేసులోని 527 మంది ఛార్జిషీటు సాక్షులలో కేవలం 90 మందిని మాత్రమే విచారించారు. విచారణను వేగవంతం చేయాలని ట్రయల్ కోర్టును మేము 2019 ఫిబ్రవరి 11న ఆదేశించాం. 2021 అక్టోబర్‌లో అభియోగాలు మోపినప్పటికీ ఇంకా 400 మందికి పైగా సాక్షులను విచారించాల్సి ఉంది. గడచిన రెండు సంవత్సరాల కాలంలో కేవలం 90 మందిని మాత్రమే విచారించారు. దీనిని బట్టి చూస్తే విచారణ ఇప్పట్లో పూర్తయ్యేలా లేదు' అని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ఐదు సంవత్సరాలకు పైగా కస్టడీలో ఉన్నాడని గుర్తు చేసింది. కాగా తన ప్రమేయానికి సంబంధించి 23 మంది సాక్షులను విచారించాల్సి ఉండగా కేవలం ఒక్కరిని మాత్రమే విచారించారని నాయక్ కోర్టు దృష్టికి తెచ్చారు. నాయక్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం లక్ష రూపాయల వ్యక్తిగత బాండ్, అంతే మొత్తానికి రెండు పూచీకత్తులు సమర్పించాలన్న షరతుతో బెయిల్ మంజూరు చేసింది.

కేసీఆర్‌కు అసదుద్దీన్ ఓవైసీ పరామర్శ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించారు. హైదరాబాద్ సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో కేసీఆర్ చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. శనివారం ఆస్పత్రికి వెళ్లిన ఓవైసీ కేటీఆర్‌ను కలిసి మాజీ సీఎం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

త్వరగా కోలుకోవాలి :అఖిలేష్ యాదవ్

కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ఆరా తీశారు. ఈ మేరకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని అఖిలేష్ ఆకాంక్షించారు.

మరో రోజు సమయం ఇవ్వండి : కేటీఆర్

కేసీఆర్ సర్జరీ నేపథ్యంలో కేటీఆర్ మరొక రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. శనివారం జరిగిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరు కాలేదు. ఇందు కోసం మరో రోజు సమయం కేటాయించాలని శాసనసభ సెక్రటరీని కేటీఆర్ కోరారు.శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన టిఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి కూడా కేటీఆర్ హాజరు కాలేకపోయారు. కేసీఆర్ ఆరోగ్యం కుదుటపడిన తర్వాత ఎమ్మెల్యేగా మరో రోజు ప్రమాణస్వీకారం చేయనున్నట్టు కేటీఆర్ తెలిపారు.

మంత్రివర్గానికి సీపీఎస్ యూనియన్ శుభాకాంక్షలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన మంత్రివర్గానికి టీఎస్‌సీపీయస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో ఉన్న సీపీఎస్ యూనియన్ కార్యాలయంలో స్థితప్రజ్ఞ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఉద్యోగులు వారధిగా పని చేస్తారని చెప్పారు. సీపీఎస్ ఉద్యోగుల ఆకాంక్ష పాత పెన్షన్‌ను పునరుద్ధరించడమేనని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో అందుకనుగుణంగా ప్రకటించిందనీ, ఓట్ ఫర్ ఓపీఎస్ ద్వారా సంపూర్ణ మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల్లో రెండు గ్యారంటీలను అమలు చేసి నిబద్ధతను చాటుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు చేసినట్టు అతి త్వరలో తెలంగాణలోనూ ఓపీఎస్‌ను అమలు చేస్తారనే నమ్మకముందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యా పరిశోధన శిక్షణ మండలిలో దస్త్రాల తరలింపునకు దుండగుల యత్నం

అధికారులను చూసి పారిపోయిన ఆగంతకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఉన్న రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ)లో కొందరు దుండగులు చోరీకి ప్రయత్నించారు. ఆటోలో దస్త్రాలను తరలించేందుకు కుట్ర పన్నారు. ఇద్దరు దుండగులు దస్త్రాలను తరలించేందుకు ప్రయత్నించడాన్ని విద్యాశాఖ అధికారులు గమనించి వారిని అడ్డుకున్నట్టు తెలిసింది. అక్కడికి మీడియా ప్రతినిధులు రావడంతో దస్త్రాలున్న ఆటోను ఆగంతకులు వదిలేసి పారిపోయారు. అయితే అదే కార్యాలయం పక్కన విద్యాశాఖ మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి కార్యాలయం ఉండేది. ఆ దుండగులు ఎస్‌సీఈఆర్టీ దస్త్రాలను తరలించేందుకు యత్నించారా? లేదంటే మంత్రి చాంబర్‌లో ఉండే వాటిని తీసుకెళ్లేందుకు ప్రయత్నించారా? అన్నది పోలీసుల విచారణలో తేలనుంది. గతంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కార్యాలయం నుంచి కంప్యూటర్లు, దస్త్రాలను తరలించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు ప్రారంభించినట్టు సమాచారం. ఆటోలో ఉన్న దస్త్రాలు ఎక్కడివి, ఎవరిని అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు.

మంత్రి పొన్నంకు గౌడ, కల్లుగీత సంఘాల శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ గౌడ, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ శుభాకాంక్షలు తెలిపింది. శనివారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నంను ఆ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మెన్ యెలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ కలిశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా గౌడ, కల్లుగీత వృత్తిదారుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు.

తుమ్మినా..దగ్గినా కూలిపోయే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

- లోపాయికారీ ఒప్పందంతోనే ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ : కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తుమ్మినా..దగ్గినా కూలిపోయే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందనీ, లోపాయికారీ ఒప్పందంలో భాగంగానే ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీని ప్రొటెం స్పీకర్‌గా చేశారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. సభలో చాలా మంది సీనియర్లున్నప్పటికీ అక్బరుద్దీన్‌నే ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించారు.

రెగ్యులర్ స్పీకర్ వచ్చాక ఆయన సమక్షంలోనే తమ పార్టీ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేస్తారని స్పష్టం చేశారు. అందుకే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తమ ఎమ్మెల్యేలు బహిష్కరించారని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి 14 శాతం ఓట్లు లభించాయనీ, 8 మంది ఎమ్మెల్యేలు గెలిచారని తెలిపారు.

గెలిచిన చోట్ల మంచి మెజార్టీ వచ్చిందనీ, పలు నియోజకవర్గాల్లో ద్వితీయ స్థానాల్లో నిలిచామని చెప్పారు. నూతన శాసనసభ కొలువుతీరుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ తన పాత అలవాటు ప్రకారం శాసనసభ నియమాలు, విధానాలు, గౌరవాన్ని కాలరాసిందని విమర్శించారు.

శాసనసభలో సీనియర్ సభ్యులను ప్రొటెం స్పీకర్‌గా నియమించే సంప్రదాయం ఉందనీ, దాన్ని ఆ పార్టీ తుంగలో తొక్కిందని చెప్పారు. మజ్లిస్ పార్టీతో చేసుకున్న లోపాయికారి ఒప్పందం మేరకే అక్బరుద్దీన్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించారని విమర్శించారు. ఆయన్ను ప్రొటెం స్పీకర్‌గా నియమించడాన్ని తమ పార్టీ ఖండిస్తోందన్నారు.

సభలో కాంగ్రెస్ పార్టీకి బొటాబొటీ మెజార్టీ ఉన్న నేపథ్యంలోనే ఎంఐఎంతో మిలాఖత్ అయ్యిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ నియమాలను ఉల్లంఘించినందుకే ఆ కార్యక్రమాన్ని బహిష్కరించామని స్పష్టం చేశారు. కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటేనన్న విషయాన్ని ఇప్పటికే చాలాసార్లు చెప్పామన్నారు. ఇప్పుడు అదే నిజం అవుతున్నదని చెప్పారు. శాసనసభ నిబంధనలను ఉల్లంఘించి ప్రొటెం స్పీకర్ బాధ్యతలు అక్బరుద్దీన్‌కు ఇవ్వడంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

లోపాలను సమీక్షించుకుంటాం ప్రజలపక్షాన ఉంటాం

ప్రజాసమస్యలకే సీపీఐ(ఎం) అధిక ప్రాధాన్యత : జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వైపు నుండి జరిగిన లోపాలను సమీక్షించుకొని, జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రం లోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ(ఎం), ప్రజా సంఘాల నుండి రావాల్సిన ఓట్లను ఎన్నికలో రాబట్టులేకపోయామన్నారు. దీనిపై పార్టీ ఆత్మపరిశీలన చేసుకొని ముందుకు సాగుతామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు సంబంధించిన వారు విచ్చలవిడిగా డబ్బు, మద్యం వంటి అనేక రకాలుగా ప్రలోభాలకు గురిచేసి ఓట్లను ఆకర్షించే విధంగా చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారిపై చర్చించి పార్టీ వారు ఎంతటి వారైనా పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.పార్టీ క్యాడర్ మరింత ప్రజలకు దగ్గరకు కావాలన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడాలని పార్టీ నిర్మాణాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు.కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు అభినందనలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు.కాంగ్రెస్ చేసే ప్రతి మంచి పనికి పార్టీ మద్దతు, సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని, ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఓడినా,గెలిచినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో ముందువరసలో ఉంటామన్నారు.పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నారు..కూనంనేని



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రజలు పదేండ్లుగా ఉక్కిరి బిక్కిరయ్యారనీ, ఈ రోజు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద ఆయన సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డితో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించారన్నారు. ఒక్కరైనా కమ్యూనిస్టు నేత అసెంబ్లీలో ఉండాలనీ, ఉంటే పేద వర్గాలకు కొండంత అండ ఉంటుందని తనకు అవకాశమిచ్చా రన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడు తానని తెలిపారు. పేద వర్గాల సమస్యలు ప్రభుత్వం ముందుంచే బాధ్యత తనపై ఉందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సహకారంతో గెలిచినప్ప టికీ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లడం తన బాధ్యతని చెప్పారు. ఉపా లాంటి చట్టాలు పోవాలని ఆకాంక్షిం చారు. ధరణి అనేక సమస్యలున్నాయనీ, వాటి పరిష్కారం కోసం కృషి జరగాలని అన్నారు.



అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్‌తో

ప్రమాణం చేయించిన గవర్నర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంఐఎం పార్టీకి చెందిన చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం ఉదయం 8.30 గంటలకు రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. సాధారణంగా సీనియర్ సభ్యులకు ప్రొటెం స్పీకర్ బాధ్యతలు అప్పగించడం ఆనవాయితీగా వస్తున్నది. ఇందులో భాగంగా ఆ బాధ్యతలు నిర్వహించాలని అక్బరుద్దీన్‌ను కోరగా అందుకాయన అంగీకరించారు. ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇతర పార్టీల ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

అధ్యక్షా.. ఇంతలో ఎంత మార్పు...

సరిగ్గా నాలుగు నెలల ముందున్న సీన్ రివర్స్

- ఆనాడు అధికార పక్షమైన బీఆర్ఎస్-నేడు ప్రతిపక్ష హోదాలో
- అప్పట్లో పట్టుమని పది స్థానాల్లేని కాంగ్రెస్ - ఇప్పుడు అధికార పక్షంగా
- మంత్రి కాకుండా ఏకంగా ముఖ్యమంత్రి స్థానంలో రేవంత్
- కేసీఆర్, కేటీఆర్ లేకుండానే సభ
- సాధారణ సభ్యుడిగా మాజీ స్పీకర్ పోచారం
- అసెంబ్లీలో గులాబీ పార్టీకి పెద్ద దిక్కయిన హరీశ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయి...' రాష్ట్ర మూడో శాసనసభ తొలి సమావేశాన్ని తిలకించిన వారికెవరికైనా ఈ సామెత గుర్తుకు రాకమానదు. సరిగ్గా నాలుగు నెలల క్రితం (ఈ యేడాది ఆగస్టు మూడున) ప్రారంభమైన అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో బీఆర్ఎస్ అధికార పక్షంగా వ్యవహరించింది. అప్పుడు ప్రతిపక్ష హోదాలో కేవలం ఐదుగురు సభ్యులతో ఉన్న కాంగ్రెస్... ఇప్పుడు 64 మందితో అధికార పక్షంలో కూర్చుంది. 'కుడి ఎడమైతే...' అనే రీతిలో శాసనసభలో ఆనాటి సీన్ రివర్సయింది. రేవంత్ సారథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత శనివారం తొలిసారిగా నిర్వహించిన శాసనసభా సమావేశంలో పదేండ్లపాటు అధికారపక్షంగా వ్యవహరించిన బీఆర్ఎస్ జ్ఞాపకాలతోపాటు ఇప్పటి దృశ్యాలు ఆసక్తికరంగా మారి చర్చనీయాంశమయ్యాయి.

తొలుత ఉదయం 11.10 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ... కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొదటగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణం చేశారు. మొన్నటి వరకూ బీఆర్ఎస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అంటూ చెప్పుకున్న ఎంఐఎం నేతే... కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించటం విశేషం. అదే సభలో మజ్లిస్‌ను తమ స్నేహితుడిగా పేర్కొన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేకుండానే అసెంబ్లీ ప్రారంభమైంది. ఆయన శస్త్ర చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో ఉండటంతో సభకు హాజరు కాలేకపోయారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం తన తండ్రి ఆపరేషన్ కోసం ఆస్పత్రిలోనే ఉండాల్సి రావటంతో గైర్హాజరయ్యారు. ఇలా బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇద్దరూ సభకు రాలేని సమయంలో ఆ పార్టీకి పెద్ద దిక్కుగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యవహరించారు. మొన్నటిదాకా సభాపతి(స్పీకర్)గా వ్యవహరించిన సీనియర్ నేత పోచారం శ్రీనివాసరెడ్డి... ఇప్పుడు సాధారణ సభ్యుడిగా మారిపోవటం గమనార్హం.

ఇక తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో పదవులను నిర్వర్తించినప్పటికీ... ఒక్కసారి కూడా మంత్రి కాని రేవంత్‌రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి స్థానంలో ఆసీనులవటం ఈ సభలో హైలెట్‌గా నిలిచింది. గత సభ వరకూ మాట్లాడేందుకు అవకాశం కోసం, మైకు కోసం ఎదురు చూసిన మల్లు భట్టి విక్రమార్క...ఇప్పుడు సీఎం పక్క స్థానంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో కూర్చోవటం ఆకర్షణగా నిలిచింది. గత సెషన్ వరకూ 'ఊ అంటే... ఎదురుదాడే' లక్ష్యంగా, ప్రతిపక్షాన్ని తూలనాడటానికే అసెంబ్లీకి వస్తున్నామన్నట్టు వ్యవహరించిన నలుగురైదుగురు (బీఆర్ఎస్) సభ్యుల స్థానాల్లో కొత్త ముఖాలు కనిపించాయి.

వామపక్షాలకు ప్రతినిధిగా ఉన్న సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు ప్రజల తరపున వాణిని వినిపించేందుకు సభలో అడుగుపెట్టారు. అధికార కాంగ్రెస్ సభ్యులందరూ మూడు రంగుల కండువాలను, బీఆర్ఎస్ సభ్యులు గులాబీ కండువాలను, సీపీఐ సభ్యుడు ఎర్ర కండువాతో శాసనసభకు విచ్చేశారు. ఎంఐఎం సభ్యులు ఎలాంటి కండువాల్లేకుండానే తమకే ప్రత్యేకమైన షేర్వాణీలతో సభలో కాలుమోపారు. ఎంఐఎంకి చెందిన సభ్యుడు ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరిస్తున్న నేపథ్యంలో తాము సభను బహిష్కరిస్తున్నట్టు బీజేపీ సభ్యులు ప్రకటించిన విషయం విదితమే. మొత్తం మీద తొలి రోజు సభ ప్రమాణాలకే పరిమితమైనప్పటికీ...గతానుభవాలను గుర్తు చేస్తూ సరికొత్త దృశ్యాలను ఆవిష్కరించింది.

అమరులకు బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేల నివాళులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాల మొదటి రోజు శనివారం ఉదయం బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు అమరవీరులకు నివాళులర్పించారు. హైదరాబాద్‌లో అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్కు వద్ద అమరవీరుల స్థూపానికి ముందుగా బీజేపీ ఎమ్మెల్యేలు నివాళులర్పించారు. ఆ పార్టీ నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు గెలవగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తప్ప మిగిలిన ఎమ్మెల్యేలు అమరులను గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ శాసనసభ్యులు, మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, లాస్య నందిత సాయన్న తదితర ఎమ్మెల్యేలు అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వివేక్ తో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి గెలుపొందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామ్యేల్ తదితరులు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం హర్షణీయం : ఆప్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల ఆప్ మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్‌లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్ లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్‌తో కలసి వారు మాట్లాడారు. హేమ జిల్లోజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయానికి ఆప్ మ్యానిఫెస్టోనూ కాపీ కొట్టడమే కారణమని తెలిపారు. ఢిల్లీ, పంజాబ్‌లో ఉచిత విద్య, వైద్యం, నీరు, విద్యుత్తు, మహిళలకు ఉచిత రవాణా, నెలవారీ భత్యం గురించి ఆప్ చేసిన వాగ్దానాలు సక్రమంగా అమలు చేస్తున్నదని గుర్తుచేశారు. తమ పార్టీ మ్యానిఫెస్టోను కాపీ కొట్టినా సరే.... వాటిని సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆప్ అధికార ప్రతినిధి అఫ్సహా, నేతలు మౌనిక, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవులకు పల్లా, కడియం, కౌశిక్‌రెడ్డి రాజీనామా

- ఆమోదించిన మండలి చైర్మెన్ గుత్తా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎమ్మెల్సీ పదవులకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, హుజురాబాద్ నుంచి పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో వారు ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని శనివారం కలిసి అందజేశారు. వారి రాజీనామాలను ఆయన వెంటనే ఆమోదించారు. నిబంధనల ప్రకారం 15 రోజుల్లోపు వారికున్న పదవుల్లో ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వారు ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఖాళీ అయిన ఈ స్థానాలకు ఎన్నికల కమిషన్ ఆరు నెలల్లో ఎన్నికలను నిర్వహిస్తుంది.





మహిళల హర్షం

- ఆర్టీస్ బస్సుల్లో ఫ్రీ జర్నీ ప్రారంభం
- కిటకిటలాడిన బస్సులు, బస్టాండ్‌లు
- అట్టహాసంగా బస్సుల అలంకరణ
- మాకో వరం అంటున్న బాలికలు
- ప్రభుత్వానికి మహిళల కృతజ్ఞతలు
- టికెట్ల కోసం త్వరలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్

నవతెలంగాణ-విలేకరులు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం పట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఈ పథకం ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహాలక్ష్మి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఎంజీబీఎస్, జేబీఎస్ బస్‌స్టేషన్‌ల్లో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి మొగ్గుచూపడంతో దాదాపు అన్ని బస్ స్టేషన్‌లు మహిళలతో కిటకిటలాడాయి. హైదరాబాద్‌లోని ప్రధాన బస్‌స్టేషన్‌లో బాలికలు, మహిళలు ఆర్డీనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. శనివారం హాలీ డే ఉండడంతో కొంచెం రద్దీ తక్కువగా ఉందని అధికారులు తెలిపారు. సోమవారం నుంచి రద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. టికెట్ల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఇది వారం రోజుల్లో అందుబాటులోకి వస్తుందన్నారు.

హైదరాబాద్ నగరంలోని 25 ఆర్టీసీ డిపోల నుంచి 2800 బస్సుల్లో ఏసీ బస్సులు మినహాయించి మిగతా అన్ని బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొత్తం 589 బస్సులను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దాదాపు అన్ని బస్సుల్లో 70శాతం వరకు మహిళలే ప్రయాణం చేసినట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రోజు కేవలం సాంపిల్ టికెట్లు ఇచ్చినట్టు చెప్పారు. ఉచిత బస్ సర్వీసుల ప్రారంభం తమకు ఒక వరమని, ఇది తమకు చెప్పలేని ఆనందం అని పలువురు మహిళలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు కృతజ్ఞతలు చెప్పారు. ఫ్రీ జర్నీతో రద్దీ పెరుగుతుందని, అందుకనుగుణంగా బస్సులు పెంచి ఇబ్బందులు లేకుండా చూడాలని మహిళలు కోరుతున్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 డిపోల పరిధిలోని బస్టాండ్లు మహిళా ప్రయాణికులతో కిటకిటలాడాయి. పెద్దమొత్తంలో మహిళా ప్రయాణికులే శనివారం ప్రయాణం చేశారు. డిపో అధికారులు బస్టాండ్లలను అందంగా పూలు, మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు. భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లో కలెక్టర్లు ప్రారంభించారు. ఖమ్మం రీజియన్ పరిధిలో ఎక్స్‌ప్రెస్‌లు 173, పల్లెవెలుగు 194, మొత్తం 367 బస్సులు రవాణా కొనసాగించాయి. ప్రతీ రోజు రీజియన్ పరిధిలో 1,17,000 మంది మహిళా, పురుష ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారని ఆర్ఎం తెలిపారు. మహిళా ప్రయాణికులు 47000 మంది ఉంటారని చెప్పారు. శనివారం మహిళా ప్రయాణికులకు టిక్కెట్ ఇవ్వలేదు కాబట్టి ఎంత మంది ప్రయాణికులు ప్రయాణించారన్నది వివరాలు తెలియదని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్ రాహుల్‌రాజ్ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించగా.. నిర్మల్‌లో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావ్, మంచిర్యాలలో కలెక్టర్ బదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం మహిళా సాధికారతకు తొలి అడుగని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సూర్యాపేటలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డితో కలిసి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. నల్లగొండలో జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, భువనగిరిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలను కలెక్టర్ హనుమంతు జెండగే ప్రారంభించారు.

ఆనందకరం : నాగుల స్వరూప, ప్రయాణీకురాలు, బెజ్జంకి

కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండు రోజుల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ హామీని అమలు చేయడం చాలా ఆనందకరం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

మహిళలకు చేయూత : పావని, పరిగి

సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకం తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. ఈ పథకం ద్వారా ఎంతో మంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. చదువుకునే యువతులకు, ప్రయివేట్ ఉద్యోగాలు చేసే మహిళలకు ఈ పథకం ఎంతగానో మేలు చేకూరుస్తుంది.

అభినందనీయం

ఈ రోజుల్లో ఆర్టీసీ బస్సుల్లో అంతంత మాత్రమే ఆర్థిక స్థోమత కలిగిన బడుగు బలహీన వర్గాల ప్రజలు, వృద్ధులు అధికంగా ప్రయాణం సాగిస్తుంటారు. సంపన్న వర్గాల వారు ప్రయివేటు వాహనాల్లో ప్రయాణం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడం అభినందనీయం.

- అంజలి, మహిళా కండక్టర్, కరీంనగర్ డిపో

చాలా ఆనందంగా ఉంది : సిరామే శీతల్, ఉట్నూర్

మాది ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామం. మా బంధువులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉంటారు. వారి దగ్గరకు వెళ్లి రావడానికి బస్‌లో వెళుంటాను. ఆర్డినరి బస్‌లో టికెట్ రూ.60, ఎక్స్‌ప్రెస్‌లో రూ.80 ధర ఉంది. నూతన ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఈ డబ్బును మేము ఆదా చేసుకోవచ్చు. మహిళల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉంది.

నాకు డబ్బులు మిగిలాయి : పద్మ, ఎం.వి బంజర, పెనుబల్లి

విఎం బంజర నుంచి ఖమ్మంకు వచ్చి.. మా ప్రాంతానికి తిరిగి వెళ్లే దానిని. అలా వెళ్లే క్రమంలో నెలకు సుమారు రెండు నుంచి మూడు వేల వరకు డబ్బులు ఖర్చు అయ్యేవి. మహాలక్ష్మి పథకం ద్వారా నాకు ఈ డబ్బులు మిగిలాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

స్టూడెంట్ పాస్ డబ్బులు మిగిలాయి.. : ప్రియాంక, సత్తుపల్లి

నేను చదువు కోసం సత్తుపల్లి నుంచి ఖమ్మంకు ప్రతిరోజు వెళ్తాను. నాకు స్టూడెంట్ పాస్ ఉంది. దీనికోసం కొంత చెల్లించేదానిని. ఇప్పుడు ఆ డబ్బులు కూడా లేకుండా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు థాంక్స్..

సంతోషంగా ఉంది...బిందు, మునగాల

ప్రతిరోజూ మునగాల నుండి సూర్యాపేటలోని కాలేజీకి బస్సులో వస్తున్నాం. ఇందుకు గాను రానుపోను చార్జీలు రోజుకు రూ.60 అవుతున్నాయి. ప్రభుత్వం తెచ్చిన మహాలక్ష్మీ పథకంతో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంతో డబ్బులు ఆదా అవుతున్నాయి. చాలా సంతోషంగా ఉంది.

సందర్శకుల గ్యాలరీకి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి శనివారం అసెంబ్లీ సందర్శకుల గ్యాలరీకి వచ్చారు. సాధారణ ప్రజల తరహాలో వచ్చిన ఆయన ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని తిలకించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఇతర ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఆయన వెళ్లిపోయారు. అసెంబ్లీ సమావేశాల మొదటిరోజు సందడి వాతావరణం నెలకొంది. నూతన సభ్యుల ప్రమాణస్వీకారం ఉండడంతో వారి కుటుంబ సభ్యులు ఆ కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చారు.

వీఆర్‌ఏలుగానే కొనసాగించాలి

వారసులకు ఉద్యోగాలివ్వాలి : జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వివిధ శాఖలకు బదిలీ చేసిన తమను తిరిగి వీఆర్‌ఏలుగానే కొనసాగించాలని వీఆర్‌ఏ జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 55 ఏండ్లు పైబడిన వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఐదు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద వీఆర్‌ఏ జేఏసీ సమావేశం జరిగింది. అందులో జేఏసీ రాష్ట్ర నాయకులు వంగూరు రాములు, గోవింద్, రాజయ్య మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్‌ఏలను ఇరిగేషన్, మిషన్ భగీరథ, మున్సిపాలిటీ, పశుసంవర్థక, తదితర శాఖలకు బదిలీ చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 వేల మంది వీఆర్‌ఏలున్నారనీ, వారిని ఇతర శాఖలకు పంపించడంతో అక్కడ పని చేయలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెం.81, 85 ప్రకారం రాష్ట్రంలోని వీఆర్‌ఏలు చాలామంది ఇప్పటికే రిటైర్ అయ్యారనీ, మరి కొంతమంది ఒకటి, రెండు నెలల్లో రిటైర్మెంట్ కాబోతున్నారని చెప్పారు. 81, 85 జీవో ప్రకారం వారు నష్టపోయే ప్రమాదం ఉందని వాపోయారు. డిసెంబర్ 15న ప్రజాదర్బార్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖామంత్రి, సీసీఎల్ఏ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు. ప్రభుత్వం స్పందనను బట్టి తదుపరి కార్యాచరణ చేపడుతామన్నారు. కార్యక్రమంలో గిరిరావు, నాగయ్య, మల్సూర్, రాజు, యాకేష్, రాజేందర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు

- కొత్త రేషన్‌కార్డులివ్వాలి..ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి
- గుడిసెవాసులకూ ఇందిరమ్మ పక్కా ఇండ్ల పథకం వర్తింపజేయాలి : వ్యకాస

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


నూతనంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అభినందనలు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతిరోజూ ప్రజాదర్బార్ నిర్వహించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను స్వాగతిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డులు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయనీ, వారికి కార్డులివ్వాలని కోరారు. ఉపాధి హామీ చట్టం పనుల్ని వ్యవసాయానికి అనుసంధానిస్తామని చెప్పడం సరిగాదనీ, దాన్ని వెనక్కి తీసుకోవాలని విన్నవించారు. ఇంటిస్థలముంటే రూ.5 లక్షలు, ఎస్సీ, ఎస్టీ వారికి స్థలమిచ్చి రూ.6 లక్షలతో ఇందిరమ్మ పక్కా ఇండ్లు కట్టిస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 69 కేంద్రాల్లో లక్ష పేద కుటుంబాలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నాయనీ, ఆ కుటుంబాలకూ ఇందిరమ్మ పక్కా ఇండ్ల పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డులివ్వాలనీ, 14 రకాల నిత్యావసర సరుకులను ఇవ్వడంతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకు పేదలకు భూమి పట్టాలివ్వాలని కోరారు. ప్రజాప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

కథలు చరితలౌతాయా!

మన దేశంలో ఆవిర్భవించిన సాహిత్యాన్ని చదువుకోవచ్చు. ఆస్వాదించవచ్చు. అధ్యయనమూ చేయవచ్చు. కానీ కావ్యాలను, పురాణ కథలను వాస్తవిక చరిత్రగా చదవటం వలన సమాజం పట్ల శాస్త్రీయ అవగాహన లోపిస్తుంది. అయితే కల్పన ఏమిటో వాస్తవమేమిలో తెలియక గందరగోళమవుతుంది. రామాయణ, భారతకథల సారాంశం, కులపరంగా విభజితమైన నిచ్చెనమెట్ల సామాజిక జీవనం. దీన్ని ఒక ఆదర్శంగా, అదే మన జీవన విధానంగా స్థిరపరిచేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగమే ఇది.

చిన్నతనంలో సాయంత్రం కాగానే పల్లెల్లో ఏదో ఒక కళాప్రదర్శన రచ్చబండ దగ్గర జరుగుతుండేవి. ఒక సారి హరికథ కాలక్షేపమయితే, మరోసారి బుర్రకథ, ఒగ్గుకథ, తోలుబొమ్మలు ఇలా కొనసాగేవి. వీటిల్లో ఎక్కువ శాతము హరిని గురించిన పురాణమే కథలుగా వినిపించేవారు. రోజంతా పనిచేసి అలసిపోయి వచ్చిన సామాన్య జనులకు వినోదము, సాంస్కృతిక కళాపోషణ వుండేది. తమ బతుకులకతీతమైన ఓ సుందర కథాగానంతో తేలిక పడేవాళ్లు వారు. ఆ కళారూపాల్లో ప్రధానంగా రామాయణ, మహాభారత కథలు, అందులోని అనేక ఉపకథల ఉపదేశాలే వుండేవి. అందుకనే 'తింటే గారెలే తినాలి.. వింటే భారతం వినాలి' అనే నానుడీ వచ్చింది. ఇక రామాయణ కథా రసాస్వాదనలో తెలియాడేవారు. ఎందుకంటే కరుణ రసం కదిలించని హృదయముంటుందా? కథలు వినటం, కథలు చెప్పటం మానవ పరిణామంలో సాంస్కృతిక చలనంలోంచి సంతరించుకొన్నదే. పురాణాలన్నీ ఆర్యుల జయాపజయాలు, వైదికమత ప్రచారాల నిమిత్తమై నిర్మాణమైనవన్నది జగద్వితమే. అయితే రామాయణం గొప్ప కావ్య గౌరవాన్ని పొందింది. ఇప్పటికీ జనుల ఆదరణ, ఆలకింపు పొందుతోందంటే ఆ కథా కథనంలో వున్న గొప్పతనమే కారణం. ఇక భారతాన్ని ఇతిహాసంగా పేర్కొంటారు. అంటే కొంత చరిత్ర మిళితమైన కథాసారమని చెప్పవచ్చు. వీటిల్లో కొంత కాల్పనికత, సామాజికత, రాజుల, రాజ్యాల వైయిక్తిక వైభవ ప్రదర్శన అన్నీ కలిసి వున్న వాటిగానే పురాణేతిహాసాలను, కావ్యాలను చూడాలి. అందుకనే మనం అప్పుడప్పుడు హరికథలు చెప్పకురా! అంటాం.

ఇప్పుడివన్నీ ఎందుకు ప్రస్తావించడమంటే, ఈ రామాయణ, మహాభారతాలను చరిత్ర పాఠాలుగా విశ్వవిద్యాలయాలు పెట్టబోతున్నాయి.మనం హరికథలుగా విన్నవన్నింటిని పాఠాలుగా అధ్యయనం చేయాలన్నమాట. కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల చరిత్ర పాఠ్య పుస్తకాలలో రామాయణ కథను, మహాభారత కథను, భగవద్గీత విషయాలను చరిత్రగా పాఠాలు చెప్పబోతున్నారు. కేంద్రంలో మతతత్వ శక్తులు అధికారంలోకి వచ్చాక చరిత్రను వక్రీకరించడం, వాస్తవిక చరిత్రను తొలగించడం చేస్తున్నారు. వాటి స్థానంలో మత సంబంధిత అంశాలను, పురాణ కథలను చరిత్రగా బోధించేట్లయితే రాబోయే తరం భవిష్యత్తు తీవ్ర సంక్షోభంగా మారుతుందని విద్యావేత్తలు వాపోతున్నారు. ఇలా చరిత్రను ఎందుకు మారుస్తున్నారన్న ప్రశ్నకు, గతంలో చరిత్రను రాసిన వాళ్లంతా మార్క్సిస్టులు కాబట్టి పాఠ్యాంశాలను మారుస్తున్నామని చెపుతున్నారు. ఎవరు రాసినా ఆ చరిత్ర వాస్తవమా? కాదా? అనేది ముఖ్యమనే విషయాన్ని, విస్మరిస్తున్నారు. మన దేశంలో ఆవిర్భవించిన సాహిత్యాన్ని చదువుకోవచ్చు. ఆస్వాదించవచ్చు. అధ్యయనమూ చేయవచ్చు. కానీ కావ్యాలను, పురాణ కథలను వాస్తవిక చరిత్రగా చదవటం వలన సమాజం పట్ల శాస్త్రీయ అవగాహన లోపిస్తుంది. అయితే కల్పన ఏమిటో వాస్తవ మేమిలో తెలియక గందరగోళమవుతుంది. రామాయణ, భారతకథల సారాంశం, కులపరంగా విభజితమైన నిచ్చెనమెట్ల సామాజిక జీవనం. దీన్ని ఒక ఆదర్శంగా, అదే మన జీవన విధానంగా స్థిరపరిచేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగమే ఇది. అంతేకాక అన్ని అన్యాయాలను, అసమానతలను ధర్మబద్ధం చేయటమూ ఈ బోధనలో వుంది.



సంపాదకీయం

ఒకవైపు శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రయోగాలు చేస్తూ, ఖగోళ విజ్ఞానం చంద్రునిపై కాలుమోపి ప్రయోగాలు చేసి విజయం పొందుతున్న సందర్భంలో, విశ్వాసాల ప్రాతిపదికన చరిత్రను విద్యార్థులకు అందిస్తే ఏ రకమైన సమాజం ఏర్పడుతుందో మనం ఊహించవచ్చు. మన రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తికి భిన్నమయిన ఆచరణ ఇది. చరిత్ర అంటే మానవజాతి పరిణామక్రమ శాస్త్రం. చరిత్ర పఠనం ద్వారా మనం స్పష్టమైన దృక్పథాన్ని అలవరచు కొని, నాణ్యమైన విజ్ఞానం ద్వారా మన జీవితాలను మెరుగు పరచుకోవాలి. కానీ నేడు కేంద్రంలో అధికారం చేస్తున్న పాలక వర్గాలు, తమ రాజకీయ, భావజాలానికి అనుగుణంగా చరిత్రనే వక్రీకరించే పనికి పూనుకోవటం తగనిపని. ఇది విజ్ఞాన భవిష్యత్తుకు హాని కలిగిస్తుంది. "ఈ రాణీ ప్రేమ పురాణం, ఆ ముట్టడికైన ఖర్చులూ, మతలబులూ, కైఫీయతులూ ఇవికావోయ్ చరిత్ర సారం" అన్న శ్రీశ్రీ మాటలు అక్షరసత్యాలు. పుక్కిటి పురాణాలను మన చరిత్రగా చెప్పే ప్రయత్నం చేయడం అత్యంత బాధాకరం. చరిత్రకారులు, మేధావులు, విద్యావేత్తలు దీన్ని అడ్డుకోవాలి.

లౌకిక శక్తులకు ఎన్నికల పాఠాలు



తెలకపల్లి రవి

అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను దేశ ప్రజలూ, పార్టీలూ, మీడియా ఇంకా మాట్లాడుకుంటుండగానే ప్రధాని మోడీ కేంద్రంలో హ్యాట్రిక్ నినాదం మీడియాలో తీసుకురావడం యాదృచ్ఛికమేమీకాదు. తెలంగాణను మినహాయించితే మూడు కీలక హిందీ రాష్ట్రాల గెలుపుతో మరోసారి తన సంఖ్య పెంచుకున్న కాషాయపార్టీ నుంచి ఈ దూకుడు వూహించిందే. బీజేపీ రాజకీయ వ్యూహాలు, ప్రతిపక్షాలను ఉక్కిరిబిక్కిరి చేసి ప్రజల ముందు తనే బాహుబలిగా ప్రత్యక్షం కావాలనే మోడీ రాజకీయం గత పది పదిహేనేళ్లుగా దేశం చూస్తూనే వుంది. అన్ని విధాల వంతపాడే బడా మీడియా, అధికార రాజకీయాలలో మునిగితేలుతూ బీజేపీ హైపర్ హిందూత్వ దాడి నుంచి దృష్టి మరల్చే జాతీయ, ప్రాంతీయ, లౌకిక పార్టీల పోకడలూ ఇందుకు తోడవుతుంటాయి. గెలుపు ముందు ఓటమి ఎప్పుడూ వెలవెలబోతుందన్నట్టు విజయం విశ్వరూపంలో కనిపిస్తుంటే పరాజితులను పరాభవించడం పరిపాటి. బహుశా ఈ సన్నివేశంలో ఈ లక్షణం మరింతగా ఆవిష్కృతమవుతున్నది. పార్లమెంటు సమావేశాల ప్రారంభ ఘట్టంలో మోడీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని ప్రతిపక్షాలు ప్రతికూల వైఖరి అనుసరించ తగదని మరోసారి గెలిచే అవకాశాలు ఎప్పుడూ వుంటాయని మనస్తత్వ పాఠాలు ప్రవచించారు. ప్రతిపక్షాల సవాళ్ల నుంచి ఎప్పుడూ పలాయనం చిత్తగిస్తూ దేశం ముందుకొచ్చిన సవాళ్లకు సమాధానమివ్వకుండా ఏకపక్ష ఆధిక్యతతో పార్లమెంటు పనితీరును ప్రహసనంగా మార్చిన ఘనత నిజానికి అయనదే.ఇప్పుడు ఇది మరింత ముదురుతుందని తాజా సంకేతాలు చెబుతూనే వున్నాయి. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత తొలి సమావేశాల్లోనే జమ్మూకాశ్మీర్ 370 రద్దు బిల్లు ఆమోదింపచేసుకున్న ఈ ప్రభుత్వం ఈ ముగింపు దశలో అక్కడ రిజర్వేషన్లు అనీ, ఆక్రమిత కాశ్మీర్‌కూ సీట్లు అట్టి పెట్టడం, విముక్తి చేయడమనీ కొత్త నినాదం తీసు కొస్తున్నది. ఇవన్నీ వచ్చే ఎన్నికలకు సన్నాహాలే. అయోధ్యలో ఆలయ ప్రతిష్టాపన, నెహ్రూ తప్పిదాలంటూ దాడి, చరిత్ర పుస్తకాలను మరింత తలకిందులు చేయడం ఇవన్నీ దాని కొనసాగింపే. రాబోయే కాలానికి సంబంధించిన రాజకీయ హెచ్చరికలే ఇవి. ఇదే శీర్షికలో ఇండియా వేదిక, కాంగ్రెస్ పోకడలు పేరిట (నవంబర్5న) ప్రచురితమైన వ్యాసం ఒకసారి గుర్తు చేసుకుంటూ ఈ పరిస్థితికి కారణాలు కనిపిస్తాయి. వివిధ ప్రాంతీయ లౌకిక పార్టీలకూ ఆ వ్యాఖ్యలు వర్తిస్తాయి. మోడీత్వ విజృంభించే తరుణంలో ప్రజల తీర్పు పాఠాలను వంటపట్టించుకోవడమే ఇప్పుడు తక్షణ కర్తవ్యం. 119 స్థానాలు గల శాసన సభలో 65(సీపీఐ1) సీట్లు గెలిచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ ప్రమాణస్వీకారానికి నాయకత్వమంతా తరలి రావడం మినహా ఫలి తాలపై బీజేపీ దూకుడు ఇలా వుంటే కాంగ్రెస్ ఇంతవరకూ సమగ్రమైన వ్యాఖ్యలు కూడా చేయలేదు.

> **మధ్యప్రదేశ్‌లో ఫిరాయింపులతో తిరిగొచ్చిన బీజేపీ ముఖ్య మంత్రి శివరాజ్ చౌహాన్ హిందూ త్వ రాజకీయాలనూ కొన్ని పథకాలను ఆధారం చేసుకుని గెలుపొందారు. కాంగ్రెస్ మాజీ ముఖ్య మంత్రి కమల్‌నాథ్ కూడా బీజేపీ నమూనాను అనుకరించబోయి రెండు విధాలా భంగపడ్డారు. ఛత్తీస్‌గఢ్ మాత్రం గెలుస్తామను కుని దారుణ ఓటమి పాలైంది కాంగ్రెస్. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఆదివాసీ ప్రాంతాలలో ఎస్‌టి సీట్లలో బీజేపీ చాలా పట్టు సాధించడం ప్రత్యేకించి ఆందోళన కరం. ఈ మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్, బీజేపీల మధ్య 1997, 2003, 2018 ఎన్నికలలో శాసనసభ, లోక్‌సభ ఫలితాలు తారుమారయ్యాయి. ఇప్పుడు ఓట్ల సంఖ్య కూడా బీజేపీ కూటమి కన్నా ఇండియాలో భాగస్వాములైన వారికే ఎక్కువ అని లెక్కలు చెబుతున్నారు.**

బీఆర్ఎస్‌కు గుణపాఠం, రేవంత్‌కు సారథ్యం

తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందనేది ముందుగా అత్యధిక సర్వేలు, వాటికి తారాస్థాయిగా ఎగ్జిట్‌పోల్స్ ముందే ఊహించాయి. వాటిని ఏ మేరకు విశ్వసించవచ్చుననేది కూడా ఇక్కడ చర్చించాము. తెలంగాణలో కాస్త అటూఇటూగా నిజమైన ఈ పోల్స్ మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో విఫలమయ్యాయి. తెలం గాణపై కచ్చితంగా చెప్పిన ఇండియా టుడే కూడా అక్కడ దెబ్బతిన్నది. ఆ సంగతి అలా వుంచితే తెలం గాణలో కేసీఆర్ ఏకపక్ష పోకడల పట్ల, ప్రభుత్వ తప్పులపట్ల ఓటర్ల ఆగ్రహం తీవ్రంగానే వుందని ఫలితాలు తేటతెల్లం చేశాయి. ఆఖరుకు ఆయన, రేవంత్‌రెడ్డి కూడా ఒక స్థానంలో ఓడిపోయారు. తెలంగాణ సాధించిన నేతగా కేసీఆర్ వీటన్నిటినీ అధిగమిస్తారనే బీఆర్ఎస్ ఆశలు ఆచరణలో కుప్ప కూలాయి. సెంటిమెంటు, సంక్షేమ పథకాల ప్రభా వం పల్లెల్లో అధికంగా వుంటుందనే అంచనాలు కూడా తలకిందులయ్యాయి. ఎందుకంటే హైదరా బాద్, రంగారెడ్డిలో కాంగ్రెస్ సీట్లు తెచ్చుకోలేక పోయింది. ఉత్తర తెలంగాణలో అధికంగానూ, దక్షిణ భాగంలో పూర్తిగానూ దాని విజయాలు లభించాయి. ఉత్తర భాగంలో బీజేపీ కూడా మంచి ఫలితాలే సాధించింది. వాస్తవానికి బీజేపీతో బీఆర్ఎస్ రాజీ పడటం, ఉభయులూ కలసి కాంగ్రెస్‌ను రాకుండా చేయడం కోసం వారి మధ్య తెర వెనక దోస్తీ వుందనే బలమైన అభిప్రాయం తీర్పును చాలావరకూ ప్రభావితం చేసింది. మునుగోడులో వామపక్షాల మద్దతుతో బీజేపీని ఓడించిన తర్వాత తెలంగాణ రాజకీయ దృశ్యం మారింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోడీపై తీవ్ర విమర్శలే కురిపించారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ పాత్ర నిర్వహిస్తామన్నారు. అయితే అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య సమదూరం సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. మహారాష్ట్రలో రాజకీయ హడావుడి చేశారు. (గత ఎన్నికల తరుణంలోనూ దేశ్‌కీ నేతా నినాదంతోనే ఓటర్ల ముందుకు వెళ్లారని గుర్తుంచుకోవాలి.) కానీ ఇవన్నీ ఒక్కసారిగా ఆపేశారు.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితపై దర్యాప్తు, నోటీసుల తర్వాత కేసీఆర్ వెనక్కు తగ్గారనే భావం బలంగా వ్యాపించింది. కమ్యూనిస్టులతో పొత్తు వుంటుందనే సూచనలను మొదట ఇచ్చిన ఆయన తర్వాత తనే వాటిని ఏకపక్షంగా వమ్ముచేయడానికి కూడా ఇదే కారణమైందని అభిప్రాయమేర్పడింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కూడా బీజేపీ మత రాజకీయాలు, కేంద్రీకృత పెత్తనంపై పోరాటం కంటే రాష్ట్రాధిపత్యం కోసం తమలో తమ పోటీనే ముందుకు తెచ్చారు. బీజేపీ ఇక్కడ శక్తికాదనే వాదన చేశారు. అవతలివారే బీజేపీతో కలసిపోయారని ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి ఏబీవీపీ నేపథ్యం గురించి బీఆర్ఎస్ చెప్పింది. కవితను అరెస్టు చేయకపోవడం,మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుపై కేంద్ర దర్యాప్తు జరిపించకపోవడం, సిబిఐ దాడులు లేకపోవడం కుమ్మక్కు వల్లనేనని కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర నాయకులు విమర్శలు గుప్పించారు. మరోవైపు కాంగ్రెస్ మిగిలినచోట్ల వలెనే వామపక్షాల విషయంలో అవాస్తవిక వైఖరి అనుసరించింది. ఇవన్నీ ఫలితాలలో ప్రతిబింబించాయి. సీపీఐ ఒక్కస్థానంతో సర్దుబాటు చేసుకుని విజయం సాధించింది. (గత రెండు ఎన్నికల్లో కూడా సీపీఐ, కాంగ్రెస్ కలిసే పోటీ చేశాయి) ఆహ్వానం వస్తే మంత్రివర్గంలో చేరే విషయం పరిశీలిస్తామని సానుకూల సూచనలు ఇచ్చింది కానీ ఇప్పటికైతే ఆ దిశలో అడుగులు పడలేదు. సీపీఐ(ఎం) స్వతంత్రంగా పోటీ చేసింది. సీపీఐకి మద్దతునిచ్చింది. అది ఎక్కడా విజయం సాధించకపోవడం, ఓట్లు బాగా తక్కువగా రావడం ఉద్యమాభిమానులకు నిరుత్సాహం కలిగించింది. వీటిపై సమీక్ష చేసుకుంటామని, ఎప్పటిలాగానే ప్రజల కోసం పోరాడతామనీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. కొత్త ప్రభుత్వాన్ని స్వాగతిస్తూనే ప్రజల తీర్పును సరిగ్గా అర్థం చేసుకుని సరైన పాలన అందించాలని సూచించారు.ఈ సందర్భంలో రాజకీయ నేపథ్యాన్ని రూ.వందల కోట్లతో నడిచిన ఎన్నికల రాజకీయాన్ని విస్మరించి కమ్యూనిస్టులను చులకన చేస్తూ మాట్లాడటం దారితప్పిస్తుంది. బీజేపీ కూడా 13.9 శాతం ఓట్లు,8 సీట్లు పొంది ఒక శక్తిగా వచ్చింది. నిజానికి 2019 పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఇది కొంచెం తక్కువ కాగా గత అసెంబ్లీ ఎన్నికల కంటే బాగా ఎక్కువ. ఈ దఫా కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య ఓట్ల తేడా రెండు శాతంలోపు వచ్చింది. మజ్లిస్ తన ఏడు స్థానాలు నిలబెట్టుకుంది. ఇరు పక్షాల మధ్య తేడా తొమ్మిదే గనక ఆరు నెలల్లో అంతా మారిపోతుందనే ప్రచారం వివిధ రూపాల్లో సాగుతూనే వుంది. విజయానికి నాయకత్వం వహించిన రేవంత్‌రెడ్డి సహజంగానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినా అంతర్గత ఐక్యత, శాసనసభలో సవాళ్ల తీవ్రంగానే వుంటాయనడం నిస్సందేహం.మూడు మాసాల్లో వచ్చే లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాతనే రాజకీయ పరిస్థితి ఒక కొలిక్కి వస్తుందని విస్తృత చర్చ జరుగుతున్నది. ఫిరాయింపులతో కేసీఆర్ బలం విపరీతంగా పెంచుకున్న గత పద్దతులు పునరావృతం కాబోవని, కాంగ్రెస్ నాయకులు బాధ్యతగా వ్యవహరించి ప్రజల తీర్పును సార్థకం చేసుకుంటారని ఆశించాలి. అయితే కొంత మంది ఈ కారణంగా చులకన చేస్తూ మాట్లాడటం మాత్రం సరికాదు. బీజేపీ ఎంఎల్ఎ రాజాసింగ్ రేవంత్ ప్రభుత్వం ఆరునెలల్లో పడిపోతుందని బెదిరించడం మాత్రం దారుణం,అప్రజాస్వామికం. తీర్పును స్వాగతిస్తామని బీఆర్ఎస్ చెబుతున్నా అటూ ఇటూ అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. రేవంత్ విజయం వెనక తెలుగుదేశం ప్రధానంగా వుందని ఒక ప్రచారం జరిగినా తమకేమీ సంబంధం లేదని ప్రకటించింది. టీడీపీ మిత్రపక్షం, ఎన్‌డిఎ భాగస్వామి జనసేన బీజేపీతో కలిసి ఎనిమిది చోట్ల పోటీ చేసి డిపాజిట్లు కోల్పోయింది. అక్కడ టీడీపీ ఇక్కడ బీజేపీ అనే ప్రశ్న ఒకటి రాగా టీడీపీ వరకూ కాంగ్రెస్‌తో తాము లేమన్న సందేశం బీజేపీకి చేర్చడానికి జాగ్రత్త పడుతున్నది. ఈ ఎన్నికల ఫలితాలపై రాజకీయ పరిణామాలపై మరింత వివరమైన చర్చ మున్ముందు తప్పక జరపాల్సి వుంటుంది.




కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

ఈశాన్య రాష్ట్రమైన మిజోరాంలోనూ కొత్త ప్రాంతీయ పార్టీ జెడ్‌పిఎం అధికారం చేపట్టింది, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి లాల్‌ధూమా ఏ కూటమిలోనూ చేరేయోచనలో లేరు. ఇక రాజస్థాన్ చేజారుతుందనుకున్నా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ అంచనాలు తలకిందులయ్యాయి. బీజేపీయే ఊహించిన దానికన్నా ఎక్కువ విజయం సాధించింది. ఇందుకు దారితీసిన రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్ ఒంటెత్తుపోకడల గురించి పీపుల్స్ డెమోక్రసీ తాజా సంపాదకీయం సమగ్రంగానే విశ్లేషించింది, హెచ్చరిస్తున్నది కూడా. అయితే ఛత్తీస్‌గఢ్, ఎంపీలలో తమ వాళ్ల మధ్య తగాదాల గురించి నాయకుల తేడాల గురించి మాత్రమే కాంగ్రెస్ చర్చ ఎక్కువగా నడుస్తున్నది. రాజస్థాన్‌లో ఓటమి రావచ్చని భావించినా తీవ్రత చాలా ఎక్కువగా వుంది. 17 మంది మంత్రులు ఓడిపోయారు. మధ్యప్రదేశ్‌లో ఫిరాయింపులతో తిరిగొచ్చిన బీజేపీ ముఖ్యమంత్రి శివరాజ్ చౌహాన్ హిందూత్వ రాజకీయాలనూ కొన్ని పథకాలను ఆధారం చేసుకుని గెలుపొందారు. కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ కూడా బీజేపీ నమూనాను అనుకరించబోయి రెండు విధాలా భంగపడ్డారు. ఛత్తీస్‌గఢ్ మాత్రం గెలుస్తామనుకుని దారుణ ఓటమి పాలైంది కాంగ్రెస్. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఆదివాసీ ప్రాంతాలలో ఎస్‌టి సీట్లలో బీజేపీ చాలా పట్టు సాధించడం ప్రత్యేకించి ఆందోళనకరం. ఈ మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్, బీజేపీల మధ్య 1997, 2003, 2018 ఎన్నికలలో శాసనసభ, లోక్‌సభ ఫలితాలు తారుమారయ్యాయి. ఇప్పుడు ఓట్ల సంఖ్య కూడా బీజేపీ కూటమి కన్నా ఇండియాలో భాగస్వాములైన వారికే ఎక్కువ అని లెక్కలు చెబుతున్నారు. 12.29 కోట్ల ఓట్లు పోలవగా బీజేపీ కూటమికి 4.82 కోట్ల ఓట్లు, కాంగ్రెస్‌కు 4.92కోట్ల ఓట్లు, ఇండియాలో భాగస్వాములైన వాటికి మొత్తంగా 5.06కోట్ల ఓట్లు వచ్చాయి.వీటి ఆధారంగా నిపుణులు ఏవో లెక్కలు కడుతున్నారు గానీ నిజంగా జరగాల్సింది కాంగ్రెస్ ధోరణిలో మార్పు. 'ఇండియా' వేదికను సక్రమంగా నిర్వహించడం. రాజకీయంగా సైద్ధాంతికంగానే గాక ఓట్ల చీలిక నివారించేందుకు కృషి చేస్తే వచ్చే లోక్‌సభ ఎన్నికల పోరాటం సరైన ఫలితాలిస్తుంది.

> **ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితపై దర్యాప్తు, నోటీసుల తర్వాత కేసీఆర్ వెనక్కు తగ్గారనే భావం బలంగా వ్యాపించింది. కమ్యూనిస్టులతో పొత్తు వుంటుందనే సూచనలను మొదట ఇచ్చిన ఆయన తర్వాత తనే వాటిని ఏకపక్షంగా వమ్ముచేయడానికి కూడా ఇదే కారణమైందని అభిప్రాయమేర్పడింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కూడా బీజేపీ మత రాజకీయాలు, కేంద్రీకృత పెత్తనంపై పోరాటం కంటే రాష్ట్రాధిపత్యం కోసం తమలో తమ పోటీనే ముందుకు తెచ్చారు. బీజేపీ ఇక్కడ శక్తికాదనే వాదన చేశారు. అవతలివారే బీజేపీతో కలసిపోయారని ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి ఏబీవీపీ నేపథ్యం గురించి బీఆర్ఎస్ చెప్పింది. కవితను అరెస్టు చేయకపోవడం, మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుపై కేంద్ర దర్యాప్తు జరిపించక పోవడం, సిబిఐ దాడులు లేకపోవడం కుమ్మక్కు వల్లనేనని కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర నాయకులు విమ ర్శలు గుప్పించారు.**

హక్కుల ఉల్లంఘన ఓ చేదునిజం



కె.శాంతారావు
9959745723

మానవ హక్కులు వేరు, పౌరహక్కులు వేరు. ప్రపంచంలో ఎక్కడ పుట్టినా మనిషికి సహజంగా లభించే స్వేచ్ఛా జీవన హక్కులు మానవ హక్కులుగా పరిఢవిల్లుతాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులు మాత్రమే పౌరహక్కులుగా విరాజిల్లుతాయి. మత చాంధస పురుషాధిక్య రాజ్యాల్లో మహిళాహక్కులు కాలరాయబడతాయనే విషయం ఎల్లరకూ తెలిసిందే. పెట్టుబడిదారీ దోపిడీ ఆర్థిక విధానాలు అమలవుతున్న చోట శ్రామికవర్గం హక్కులు గల్లంతవుతాయి. అలాగే బాలకార్మిక వ్యవస్థతో బాలల హక్కులు మృగ్యం అవుతాయి. పేదరికం అణచివేత ఉన్నచోట మానవహక్కులు వర్ధిల్లుతాయని, వికసిస్తాయని భావించడంకంటే పెద్ద భ్రమ ఏదీ ఉండబోదు.


తమ రాజ్యాంగం ప్రసాదించిన పౌరహక్కులను కాపాడుకుంటూ విశ్వ మానవ హక్కులవైపునకు ప్రయాణించడమే హక్కుల పోరాటంగా అభివర్ణిస్తారు పరిశీలకులు. కనుకనే ఐక్య రాజ్య సమితి సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన (1948 డిసెంబరు 10) మానవ జాతి చరిత్రలోనే ఓ విశిష్ట అధ్యాయంగా చెప్తారు. ఆ ప్రకటన వచ్చిన అమృతోత్సవ వేళలో (75 ఏండ్లు) మనం ఉన్నాం. ప్రపంచ ప్రజల సార్వజనీన జీవన విలువల రక్షణకు, సుస్థిర భద్రతకు, అవాంఛనీయ హింసోన్మాద ఉద్రిక్తతలు తగ్గించడానికి ఈ ప్రకటన ఎంతగానో తోడ్పడుతుందని ఐ.రా.స. ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గుటెరెస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ ఇతర కారణాలతో వివక్షలేని జీవనం గడపడం, చిత్రహింసల క్రూరత్వం నుంచి బయటపడటం, వెట్టిచాకిరి బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ పొందడం, నిర్బంధం లేని జీవన విధానం సాగించడం, స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాలలో పర్యటించే హక్కు కలిగి ఉండటం, సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు, బలవంతపు పనులనుండి విముక్తి, విద్యాహక్కుతో బాలలకు స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు మొదలైనవి మానవ హక్కుల ప్రధాన లక్ష్యాలని ఆ ప్రకటన సారాంశం.

మన దేశంలో ఈ మానవ హక్కుల పరిరక్షణా చట్టాన్ని 1993లో ఆమోదించుకున్నాం. తత్సంబంధిత మానవహక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేసుకున్నాం. ఇది చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి గల సంస్థ. తొలుత దీనికి రాజ్యాంగ బద్ధత లేదు. ఆ తర్వాత కొన్ని సవరణలతో గాని (2006లో) ఇది చట్టంగా అవతరించలేదు. అంటే మానవ హక్కుల విషయంలో మనం ఎంత నెంపాదిగా ఉన్నామో అర్థమవుతుంది. పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించడానికి హక్కులుంటాయని అధీకృతంగా గుర్తించడం, తెలపడం కమిషన్ ద్వారా సాధ్యమైంది. మరి ఆచరణే తత్ విరుద్ధం గా సాగుతుంటుంది. ఇదే చేదు నిజం.

అంతర్జాతీయంగా చూస్తే ప్రస్తుతం మధ్య ఆసియాలో ఇజ్రాయిల్, పాలస్తీనా ప్రజలపై భయంకర యుద్ధ దాడులు సాగిస్తూనే ఉన్నది. రక్తపుటేరులు పారిస్తున్నది. దాదాపు 15 వేల మందికి పైగా ప్రాణాలు పోగొట్టుకున్నారు. రెండ్నెల్లుగా ఈ ఘోరకలి నడుస్తున్నది. ఈ యుద్ధోన్మాద దుర్మార్గానికి జీవితాలు జీవితాలే ధ్వంసమై పోతున్నాయి. క్షణంక్షణం పరిస్థితి దిగజారుతున్నది. మధ్యలో కొన్నాళ్ళు కాల్పులు విరమణ జరిగినా పరిస్థితి శాంతించలేదు. 'పాలస్తీనీయులు నివసించే గాజాలో ఇప్పుడు సురక్షిత ప్రాంతం ఏదీ లేకుండా పోయిందని యునెసెఫ్ ప్రకటించింది కూడా. అంటే ఆ ప్రజలు తమ హక్కులే కాదు ప్రాణాలు సైతం భయం గుప్పెట్లో పెట్టుకుని బ్రతుకుతున్నట్టు అర్థమవుతున్నది.

అలాగే జాతీయంగా చూస్తున్నపుడు మణిపూర్ మంటలు చల్లారడం లేదు. మంటలను కావాలని



ఎగదోస్తున్నారా? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతున్నది. తాజాగా రెండు జాతుల సాయుధ మూకల మధ్య కాల్పుల్లో పదమూడుమంది నేలకొరిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. మానవ హక్కుల కమిషన్ ఉన్నది. మరెందుకని ఈ పరిస్థితి? ఏడు నెలల క్రితం ప్రారంభం అయిన మెయితీ-కుకీ తెగల మధ్య ఘర్షణలో ఇప్పటికీ దాదాపు 175 మంది మరణించారు. ఏభైవేల మంది ప్రజానీకం అక్కడ కొంపా గోడు వదిలి నిరాశ్రయులయ్యారు. సుప్రీం కోర్టు నియమించిన ప్రత్యేక కమిటీ తాజా పరిస్థితిని సమీక్షించింది. శాంతి భద్రత పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పలు ఆదేశాలు ఇచ్చింది. అయినా ఈ తాజా ఉదంతం చోటు చేసుకోవడం వల్లనే ఆ ప్రశ్న. అందుకే మణిపూర్ బాధితులు మేం 'భారతీయులం కాదా? మీలాంటి మనుషులమేగా? మాపై ఈ వివక్ష ఎందుకు? అని కన్నీటితో ప్రశ్నించడం చూస్తుంటే ఎవరికైన గుండె తరుక్కుపోతుంది. మానవహక్కుల సంస్కృతి కోణంలో చూసినపుడు మనమెంత అనాగరికంగా వ్యవహరిస్తున్నామో తెలుస్తున్నది.

కాగా, దేశంలో గంటకు మూడుపైగా హత్యలు జరుగుతున్నాయని. రోజుకు ఆ విధంగా 78 మంది నిష్కారణంగా చనిపోతున్నారని జాతీయ నేర నమోదు సంస్థ (ఎన్.సి.ఆర్.బి) వివరించింది. ఆ విధంగా దాదాపు ప్రతి ఏటా ముప్పై వేలమంది హతులవుతున్నారు. ఈ హత్యలు ఎక్కువగా యు.పి.లో జరుగుతున్నాయి. అలాగే మహిళా నేరాలకు సంబంధించి గతేడాది దేశవ్యాప్తంగా నాలుగున్నర లక్షల కేసులు నమోదయ్యాయి. ఒక్క రాజధాని ఢిల్లీ నగరంలోనే బాల నేరస్తులపై 2,436 కేసులు నమోదయినట్టు తెలిపింది. ఇది కేసులుగా నమోదైన సమాచారం. నమోదు కానిదెంతో? హక్కుల ఉల్లంఘన కిందే వస్తుంది ఇదంతా. మానవ హక్కుల సాధన విషయంలో ఎంత వెనుకబడి ఉన్నామో తెలియడానికి ఈ అంకెలు చాలు.

అయితే, కొవ్వొత్తిలా కాలుతూ మానవ హక్కుల సాధనపోరాటంలో వెలుగులు ప్రసాదించే ఎందరో వీరులు మనకు ఉన్నారు. ఆదివాసుల హక్కుల కోసం ఆదివాసుల మధ్యనే ఏళ్ళ తరబడి పని చేస్తు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని జైలు పాలయిన స్టాన్ స్వామి మనకు తెలుసు. చివరకు పార్కిసన్ వ్యాధితో బాధపడుతున్న ఆ వృద్ధునికి తాగేందుకు జైలులో సిప్పర్ కూడా అందించక ఈ ప్రభుత్వం అమానుషంగా పొట్టనపెట్టుకుంది. పాలకుల క్రౌర్యం ఎలాంటిదో ఇలాంటి ఘటనలు మనకు కళ్లకు కడతాయి.

హక్కు అనేది ఓ సామాజిక భావన. మానవీయ దృక్పథం పునాదిగా ఒక అర్థవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణమే మానవ హక్కుల పోరాటలక్ష్యం. మానవ హక్కుల ప్రజాస్వామ్య సంస్కృతిని పాలకులు పాలితులు విస్మరిస్తే ఏ దేశమూ ప్రశాంతంగా మనజాలదు. ఇప్పుడు జరుగుతున్నది ఇదే.

(నేడు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం)

గుళ్లు- యాగాలు

నజర్

కైలాసంలో ముగ్గురు మూలపుటమ్మలు కూర్చుని మాట్లాడుకుంటున్నారు. చాలా కాలం తర్వాత ముగ్గురూ కలసి మాట్లాడుకునే వీలు చిక్కింది. వారు అట్లా చర్చలలో ఉండగానే నారదుడు వచ్చాడు! నమస్కరించాడు. కాని నారదుడి రాకను తల్లులు గమనించలేదు.

"నారాయణ, నారాయణ"! అన్నాడు నారదుడు గట్టిగా

తల్లులకి వినబడలేదు వారివి సుదీర్ఘమైన చర్చలు మరి!

నారదుడికి పరిస్థితి అర్థమైంది.

"లోకమాతలకి వందనం"! అన్నాడు.

అప్పుడు నారదుడిని గమనించారు. ఎంతైనా తల్లులు కదా!

"ఏమి నారదా! బహుకాల దర్శనం! అంతా కుశలమేనా"! అన్నారు.

"కుశలమే తల్లీ!" మీ కోసం పదమూడు లోకాలు గాలించి చివరికి ఇక్కడికి వచ్చితిని తల్లీ!" అన్నాడు నారదుడు మంచుదిమ్మె మీద చతికిల పడుతూ.

"పదమూడు లోకములు తిరగనేల? అలసిపోనేల? మేము ముగ్గురమూ కలసుకునే చోటు ఇదే కదా! నేరుగా ఇక్కడికే వచ్చినచో నీకు మార్గాయాసము తప్పేది కదా!" అన్నది లక్ష్మీదేవి నవ్వుతూ!

నిజమే తల్లీ! నేరుగా ఇక్కడికే వచ్చినచో నా అనుమానాలు తొందరగా నివృత్తి అయ్యి ఉండేవి"! అన్నాడు నారదుడు.

"నీ అనుమానాలు ఏమిటి చెప్పుము నాయనా! తీర్చెదము". అన్నది చదువుల తల్లి సరస్వతి.

"ఏమీ లేదు! యజ్ఞ యాగములు చేసిన ఫలితము దక్కునా లేదా?" అన్నాడు నారదుడు.

ముగ్గురు తల్లులు ఫక్కున నవ్వారు.

"అయ్యో! నాయనా! ఇదే ప్రశ్న మానవులు అడిగనట్లైతే నీవు ముసలివాడవు అయ్యావు! అందుకే నీ బుద్ధి మందగించినది! అనే వారము. నీవేమో నిత్య యవ్వనుడవు! అయినా నీ బుద్ధి మందగించింది! కారణమేమిటో"! అన్నది లక్ష్మీదేవి.

"నారదుడి బుద్ధి మాంద్యానికి కారణమేమిటో, నాకు తెలుసు చిరకాలంగా బ్రహ్మచారిగా ఉండటమే దీనికి కారణము. పెళ్ళి చేసుకో నారదా. నీ బుద్ధి కూడా మా గణపతి బుద్ధి వలె ప్రకాశించును"! అన్నది పార్వతి నవ్వుతూ.

"తల్లులారా! ఇది మీకు న్యాయమా నా సందేహాన్ని తీర్చకుండా నా బ్రహ్మచర్యముపై చర్చించుకురేల?" అన్నాడు నారదుడు చిన్నబుచ్చుకుని.

"నారదా! యజ్ఞ యాగాదులు చేసినపుడు హవిస్సు దేవతలకు, చేసినవారికి కోరుకున్న ఫలితము లభించును. ఇదే గతంలో కొనసాగింది. భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది. ఇందులో నీకు అనుమానం ఎందుకు వచ్చింది?" అన్నది సరస్వతి దేవి.

"తెలంగాణలో ఇందుకు విరుద్ధంగా జరిగింది కదా!" అన్నాడు నారదుడు.

"తెలంగాణలో ఏమి జరిగింది నాయనా? మేము మాటల్లో పడి, దృష్టి సారించలేదు!" అన్నది లక్ష్మీదేవి.

"తెలంగాణ ఎన్నికల్లో కేసీఆర్ ఓడిపోయాడు. ఆయన ఎన్నికలకు ముందు రాజశ్యామల యాగం చేశాడు. అంతకుముందు జరిగిన రెండు ఎన్నికల సమయంలో రాజశ్యామల యాగం చేస్తే మీరు అనుగ్రహించి. కేసీఆర్‌కు రాజ్యాధికారం ప్రసాదించారు కదా!" ఇప్పుడు ఎందుకిలా జరిగింది. యాగం చేసే సమ



యంలో ఏదైనా అపచారం జరిగి మీరు ఆగ్రహించినారా? ప్రశ్నించాడు నారదుడు.

"అపచారం జరగలేదు! మేము ఆగ్రహించలేదు!" అన్నది పార్వతి.

"మరి యాగ ఫలితం ఎందుకు తారుమారైంది!" అడిగాడు నారదుడు.

"ఆగ్రహించినది మేము కాదు తెలంగాణా ప్రజలు!" అన్నది పార్వతి.

"తెలంగాణ ప్రజలకేమి తక్కువైనది. రైతు బంధు, దళిత బంధు, డబుల్ బెడ్రూములు, కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు, ఉచిత విద్యుత్, సాగునీరు, తాగునీరు, లక్షల సంఖ్యలో ఉద్యోగాలు ఇలా ఒకటేమిటి? ఎన్నో అమలు చేసినారు! ఇక ఆగ్రహానికి తావెక్కడిది తల్లీ! అన్నాడు నారదుడు ఆశ్చర్యంగా.

పార్వతి చిన్నగా నవ్వింది.

"ఉచితాలు, సంక్షేమ పథకాలు మాత్రమే ప్రజలను సంతృప్తి పరచలేవు నాయనా! ఉచితాలు పొందేవారి కన్నా శ్రమ చేసుకుని బతికే వారి సంఖ్య చాలా ఎక్కువ. పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, వివిధ రంగాలలో పనిచేసే కార్మికులు, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా రెక్కల కష్టం చేసుకుని బతికేవారు. వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తే వారిని నిర్దాక్షిణ్యంగా అణిచివేసి, తనను అడుక్కోవాలని కేసీఆర్ అలోచించాడు. అన్నిటినీ మించి ఆర్టీసీ కార్మికులు 55 రోజుల సమ్మె చేస్తే, 39 మంది ఆ సమ్మెలో ప్రాణాలు అర్పించినా తన అహంకారం వీడలేదు! తన నియంతృత్వం తగ్గించుకోలేదు. తెలంగాణ రాష్ట్రంలో పోరాటాలు, సమ్మెలు, నిత్యకృత్యమయ్యాయి. వాటికి ప్రభుత్వ అధినేత ఏనాడూ స్పందించలేదు. "పైగా పోరాటాలు వీగిపోయేలా చేశానని విర్రవీగడం. అప్పటికప్పుడు సమ్మెలు ఏమీ సాధించినట్లు కన్పించలేదు! కాని వాటి ఫలితము ఎన్నికల్లో ఇట్లా కన్పించింది. ఇక రాజశ్యామల యాగం ఫలితం అంటావా? కార్మికులు కన్నెర్ర చేస్తే, ఏ యాగ ఫలితము దక్కదు నాయనా? వివరించింది! పార్వతి.

నారదుడు కొంత శాంతించాడు. కాని ఇంకా అనుమానం మిగిలే ఉంది.

"తల్లి! గత 70 ఏళ్ళలో ఎవరూ చేయని విధంగా లక్ష్మీ నర్సింహస్వామికి గొప్ప గుడి కట్టించిన చరిత్ర కేసీఆర్‌ది. మరి దాని ఫలితమైనా దక్కలేదు! స్వయంగా కిలో బంగారాన్ని సమర్పించాడు కూడా!" అన్నాడు నారదుడు.

లక్ష్మి చిన్నగా నవ్వింది.

"తన స్వప్రయోజనాలను, ఆశించి స్వార్థ చింతనతో గుళ్ళూ గోపురాలు కట్టించినచో మేము ప్రసన్నమవుతామని నమ్మటం మూర్ఖత్వం. గుడి కట్టించేటపుడు, బంగారాన్ని సమర్పించేటపుడు, భక్తుడు ఏమి ఆలోచిస్తున్నాడో తెలుసుకోని అమాయకులమా మేము! గుళ్ల గోపురాలు కట్టించి, యజ్ఞ యాగాదులు చేసి, కానుకలు సమర్పించి. కష్టజీవుల పోరాటాలను, వారి హక్కులను కాలరాస్తే సహిస్తామా? గుళ్ల కట్టించి, యాగాలు చేసి పుణ్యం సాధించుకున్నామని భావించుకుని, ఆ అహంకారంతో కష్టజీవుల పోరాటాలను, హక్కులను అణచివేస్తే కలిగే పాపాలను గుర్తించకపోతే ఎట్లా? ఆ పుణ్యమూ దక్కదు, ఈ పాపఫలితమూ అనుభవించక తప్పదు. ఇది అందరూ తెలుసుకోవల్సిన సత్యము!" అన్నది లక్ష్మీదేవి.

"తల్లీ! ఇంకొక్క అనుమానమూ కలదు! దానినీ నివృత్తి చేయండి! ఇప్పుడు మీరు చెప్పినది. కేవలం తెలంగాణకు మాత్రమే వర్తించునా లేక యావత్ భారతదేశానికి వర్తించుతుందా?" అడిగాడు నారదుడు.

"ఇప్పుడు మేము చెప్పినది. యావత్ భారత దేశానికి వర్తించును. గుళ్ళూ గోపురాలు, యజ్ఞ యాగాలు కన్నా కష్టజీవుల చెమట చుక్కలే మిన్న. కార్మికులు, రైతులే సంపద సృష్టికర్తలు. కష్టజీవులకు మేలు జరిగితే సంతోషిస్తాము. వారికి నష్టం జరిగితే ఆగ్రహిస్తాము. అయితే కలియుగంలో ప్రజలే చరిత్ర నిర్మాతలు అది గుర్తెరిగి పాలించుట పాలకుల వంతు!" అన్నారు ముగ్గురమ్మలు.

నారదుడు కైలాసం నుండి బయలు దేరాడు.

\- ఉషాకిరణ్

తక్షణ కాల్పుల విరమణ కోసం ఐరాస పిలుపు

వీటో పవర్‌తో అడ్డుకున్న అమెరికా

న్యూయార్క్ : ఇజ్రాయెల్ హమాస్ మధ్య భీకర పోరు వేళ .. తక్షణ కాల్పుల విరమణ కోసం ఐరాస భద్రతా మండలి పిలుపునిచ్చింది. ఈ దాడుల కారణంగా గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతున్నదని, గాజాలో తక్షణమే కాల్పులు విరమణ జరగాలని ఐరాస భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని అమెరికా వ్యతిరేకించింది. అందుకోసం తన వీటో పవర్‌ను ఉపయోగించింది. కాల్పుల విరమణ కోసం తీర్మానాన్ని ఆమోదించడానికి గతంలో చేసిన అనేక ప్రయత్నాలు వీటో చేయబడ్డాయి.

ఐక్యరాజ్యసమితి వివరణ

ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలోని విస్తారమైన ప్రాంతాలు బంజరు భూమిగా మారాయి. వ్యాధి ముప్పుతోపాటు ఆహారం, ఇంధనం, నీరు, ఔషధాల కొరతను ఎదుర్కొంటున్న 80 శాతం జనాభా స్థానభ్రంశం చెందారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. 'అంతర్జాతీయ మానవతా చట్టం పౌరులను రక్షించే బాధ్యతను కలిగి ఉంటుంది' అని గుటెర్రెస్ చెప్పారు.

వీటో అధికారంతో తీర్మానాన్ని అడ్డుకున్న అమెరికా

గాజాలో మానవతా సంక్షోభ నివారణ నిమిత్తం ఇటీవల ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ అసాధారణ అధికారాన్ని ఉపయోగించారు. యూఎన్ ఛార్టర్‌లోని ఆర్టికల్ 99ను ప్రయోగించారు. ఈ ప్రత్యేక అధికారంతో అంతర్జాతీయంగా ఆందోళనలను కలిగించే పరిస్థితుల్లో భద్రతా మండలిని సమావేశపరచవచ్చు. దీనిలో భాగంగా సమావేశమైన మండలిలో ఓటింగ్ జరిగింది. అయితే మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా తన వీటో అధికారంతో తీర్మానాన్ని అడ్డుకుంది. మండలిలో మొత్తం 15 సభ్య దేశాలు ఉన్నాయి.



ఓటింగ్‌కు బ్రిటన్ దూరం..

గాజాలో తక్షణమే కాల్పుల విరమణ కోసం భద్రతా మండలిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతిపాదించిన ముసాయిదాకు 13 మంది అనుకూలంగా ఓటేశారు. బ్రిటన్ ఓటింగ్‌కు దూరంగా ఉంది. హమాస్ చర్యల పట్ల ఎలాంటి ఖండన లేకపోవడంతో ఓటింగ్‌కు దూరమయ్యామని బ్రిటన్ తెలిపింది.

అమెరికా, ఇజ్రాయెల్ వ్యతిరేకత

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కాల్పుల విరమణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అది హమాస్ పుంజుకునేందుకు ఉపయోగపడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే గాజాలో పౌరుల రక్షణ కోసం, బందీల విడుదల కోసం యుద్ధంలో స్వల్ప విరామాలకు మాత్రం అమెరికా అనుకూలంగా ఉంది.

అమెరికన్ రాయబారి రాబర్ట్ వుడ్ స్పందన

అమెరికన్ రాయబారి రాబర్ట్ వుడ్ మాట్లాడుతూ.. తీర్మానం వాస్తవికతకు దూరంగా ఉందన్నారు. "నేల మీద సూదిని ముందుకు కదిలించలేరు" అని చెప్పారు. ఈ తీర్మానం ఇప్పటికీ షరతులు లేని కాల్పుల విరమణ కోసం పిలుపునిస్తుందని చెప్పారు. ఇది అక్టోబర్ 7న హమాస్ చేసిన పనిని పునరావతం చేయగలదు అని అభిప్రాయపడ్డారు.

పాలస్తీనా ప్రతినిధి స్పందన

"మీరు దానిని (యుద్ధాన్ని) సమర్థిస్తే, మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాలకు మద్దతు ఇస్తున్నారు" అని పాలస్తీనా ప్రతినిధి రియాద్ మన్సూర్ అన్నారు.

ప్రతి ఇంటికి 6,000 సాయం

- తమిళనాడు సీఎం స్టాలిన్

తమిళనాడు : తమిళనాడులో మిచౌంగ్ తుఫాను ప్రభావితమైన కుటుంబాలన్నింటికీ ఒక్కొక్కరికి రూ.6,000 చొప్పున ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రకటించారు. ఈ మొత్తాన్ని రేషన్ షాపుల ద్వారా అందచేయనున్నామని తెలిపారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఇచ్చే పరిహారాన్ని రూ. 4లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచారు. తుఫాను కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న గుడిసెలను బాగు చేయడానికి రూ.5,000 నుంచి రూ.8,000 ఇవ్వనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆహార పొట్లాలు, పాలపొడి, తాగునీటి సీసాలు, బ్రెడ్, బిస్కెట్లు తుఫాను ప్రభావిత ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో 25 వేల మందికి పైగా పారిశుధ్య కార్మికులు, విపత్తు నిర్వహణ బందాలతో కలిసి యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారని సీఎం చెప్పారు.

పంట నష్ట పరిహారం

33శాతం కంటే ఎక్కువ దెబ్బతిన్న వరి పొలాలకు పరిహారం మొత్తాన్ని హెక్టారుకు రూ.13,500 నుంచి రూ.17,000కి పెంచారు. ఎండిపోయిన పంటల నష్టపరిహారం హెక్టారుకు రూ.7,410 నుంచి రూ.8,500కు పెంచారు.

ఆవులు, గేదెల కోల్పోయిన వారికి రూ.30,000 నుంచి రూ.37,500 పెంచారు. మత్స్యకారులకు, వలలతో సహా పూర్తిగా దెబ్బతిన్న పడవలకు పరిహారం రూ.32,000 నుంచి రూ.50,000కి పెంచారు. పాక్షికంగా దెబ్బతిన్న పడవలకు, మొత్తం రూ.10,000 నుండి రూ.15,000కు పెంచారు.

మా కుటుంబాలు రోడ్డున పడతాయి

- సీఎం రేవంత్ రెడ్డి తగిన పరిష్కారం చూపించాలి
- నెలకు రూ.15 వేల జీవన భృతి అందించాలని విజ్ఞప్తి
- హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్స్ సమావేశం



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఆటోడ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడతాయని తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంపై తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల మారయ్య మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన నేపథ్యంలో తమకు జీవన భృతి కింద నెలకు రూ. 15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్లకు తగిన పరిష్కార మార్గాలు చూపాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఆటో మోటార్స్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలన్నారు. ఆటో మీటర్ రేట్లు పెంచి కొత్త పర్మిట్ ఇవ్వాలని కోరారు. ఓలా, ఉబర్ సంస్థలను ప్రభుత్వం వారి ఆధీనంలోకి తీసుకొని నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి చిన్న బాల నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతం రమేష్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ నిరంజన్, ఎండి. వాజిద్, ఎండి పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల మనసు దోచిన రాజ్‌ఠాకూర్

- సింగరేణి కార్మికుని వేషధారణతో అసెంబ్లీకి
- భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణి ప్రాంతం నుంచి వచ్చాడు. తొలిసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాడు. తాను సింగరేణి కార్మికుల ప్రతినిధినంటూ కార్మికుల డ్రస్సు వేసుకుని, తట్ట, చెమ్మాస్ చేతిలో పట్టుకుని, లైట్‌తో కూడిన హెల్మెట్ పెట్టుకుని శాసనసభ ఆవరణలోకి శనివారం ఎంట్రీ ఇచ్చాడు. అందరి చూపూ తనవైపు తిప్పుకున్నాడు. అసెంబ్లీ ఆవరణలోకి రాగానే భావోద్వేగానికి లోనయ్యాడు. ఇంతకీ అతనెవరనుకుంటున్నారా? కాంగ్రెస్ నుంచి గెలుపొందిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్. తొలిరోజు తన వేషధారణతో అసెంబ్లీకి వచ్చి సింగరేణి కార్మికుల మనస్సు దోచేశాడు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. '25 ఏండ్ల నా సుదీర్ఘ పోరాటం ఫలించింది. సింగరేణి ప్రాంతం నుంచి కార్మికుల ప్రతినిధిగా అసెంబ్లీకి వచ్చా. వారి గౌరవం కాపాడుతా. గడీల పాలనకు చరమగీతం పాడి నాకు భారీ మెజార్టీ ఇచ్చిన సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలందరికీ ధన్యవాదాలు. సింగరేణి కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓపెన్‌కాస్టులు ఇబ్బందికరంగా మారాయి. ఆ ప్రాంతమంతా కాలుష్యమైపోయింది. చుట్టూ నీళ్లున్నా కాలుష్యంతో తాగలేని పరిస్థితి ఉంది. అక్కడి వాతావరణంతో పెరాలసిస్, గుండెజబ్బులు, ఇతరత్ర అనారోగ్య సమస్యలతో ప్రజలు చనిపోతున్నారు.



ఆ ప్రాంతంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాల్సిన పరిస్థితి నెలకొంది. అక్కడ పర్యావరణం పునరుద్ధరించాలంటే వేల ఎకరాల్లో మొక్కలు నాటాలి. నేడు సింగరేణిలో కార్మికుల సంఖ్య ఏటేటా తగ్గిపోతున్నది. యువతకు మేలు చేయాలి. సింగరేణి ప్రాంతంలో చేయాల్సిన పనులెన్నో ఉన్నాయి. నాకు సాధ్యమైనంత మేరకు నియోజకవర్గ ప్రజలకు, సింగరేణి కార్మికులకు మేలు జరిగేలా సింగరేణి కార్మికుల ప్రతినిధిగా అసెంబ్లీలో మాట్లాడుతా' అంటూ భావోద్వేగంతో అన్నారు. అసెంబ్లీకి తన కుటుంబంతో కలిసి వచ్చారు.

ఎస్ఎల్‌బీసీ కాల్వ పొడిగింపు కోసం కృషి చేస్తా : కె.జయవీర్‌రెడ్డి



ఎస్ఎల్‌బీసీ కాలువను మరో తొమ్మిది కిలోమీటర్లు పొడిగించేందుకు తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ శాసనసభ్యుడు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు.

శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా అవకాశమిచ్చిన ఏఐసీసీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తన తాత, తండ్రిని ఆదర్శంగా తీసుకుని నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని హామీనిచ్చారు

రైతుబంధు ఎప్పుడు జమ చేస్తారు..?

- మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అధికారంలోకి వచ్చాక డిసెంబర్ తొమ్మిదో తేదీన రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పారనీ, అవి ఎప్పుడు ఇస్తారో చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. శనివారం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అధికార పక్షమైనా.. ప్రతిపక్షమైనా ఎప్పటికీ తాము ప్రజల పక్షాన నిలబడుతామన్నారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగమంతా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్నదని తెలిపారు. 'వడ్లు అమ్ముకోకండి.. తాము బోనస్‌తో వడ్లు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అధికారంలోకి వచ్చారు కదా రూ. 500 బోనస్‌తో వడ్లు ఎప్పుడు కొంటారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మిగ్‌జాం తుపాను కారణంగా కొన్ని చోట్ల వడ్లు తడిశాయనీ, అలాంటి రైతులను ఆదుకోవాలని కోరారు.

వికలాంగులకు ఉచిత ప్రయాణ హామీని అమలు చేయాలి :ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామంటూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య కోశాధికారి ఆర్ వెంకటేశ్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహాలక్ష్మి పథకంపేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, వికలాంగులకు ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ నిర్ణయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

నవచిత్రం



ఘనంగా తండేల్ ప్రారంభం

నాగ చైతన్య అక్కినేని, దర్శకుడు చందూ మొండేటి కాంబినేషన్‌లో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించనున్న క్రేజీ ప్రాజెక్ట్ 'తండేల్'. శనివారం ఈ సినిమా గ్రాండ్‌గా ముహూర్తం వేడుకను జరుపుకుంది. నాగార్జున, వెంకటేష్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు ఈ పూజా కార్యక్రమానికి హాజరయ్యారు.

ముహూర్తం షాట్‌కు నాగార్జున కెమెరా స్విచాన్ చేయగా, వెంకటేష్ క్లాప్ ఇచ్చారు. అల్లు అరవింద్ స్క్రిప్ట్‌ను దర్శకుడికి అందజేశారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ, 'మా హీరో, దర్శకుడు ఎప్పుడు షూటింగ్ అనే కంగారు లేకుండా, ఈ కథని మనం అనుకున్న స్థాయిలో అద్భుతంగా చూపించాలనే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ కథని ఒక వరల్డ్‌లోకి తీసుకెళ్ళి చూపించాలి. ఆ వరల్డ్ క్రియేట్ చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. నాగచైతన్యకు సరైన జోడిగా సాయిపల్లవి వచ్చారు' అని తెలిపారు.

'ఏడాదిన్నరగా కథపై వర్క్ చేశాం. వాసు, అరవింద్ అద్భుతంగా ప్రోత్సహించారు. నాగచైతన్య, సాయి పల్లవి, మిగతా టెక్నీషియన్స్ అందరూ బెస్ట్ ఇవ్వడానికి రెడీ అయిపోయారు. వాళ్ళంతా నన్ను ఎంతగానో మోటివేట్ చేస్తున్నారు' అని దర్శకుడు చందూ మొండేటి చెప్పారు.

సాయి పల్లవి మాట్లాడుతూ, 'దర్శకుడు, రచయిత, నిర్మాతలు అందరికీ ఈ సినిమా పట్ల ఒక విజన్ ఉంది. ఆ విజన్ మీ అందరికీ సరిగ్గా చేరుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. 'ఇది ప్రతి సినిమాలా కాదు. చాలా ప్రత్యేకమైనదని, బలమైన కథ, కావాల్సిన సమయం తీసుకొని పక్కాగా ప్లాన్ చేసుకొని వెళ్దామని అరవింద్ ముందు నుంచి మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించారు. కథకు కావాల్సిన బడ్జెట్, సపోర్ట్ ఇస్తున్న ఆయనకు ధన్యవాదాలు. నా కెరీర్‌లో గుర్తుండిపోయే సక్సెస్ 100% లవ్ అరవిందే ఇచ్చారు. ఇప్పుడు ఈ చిత్రాన్ని ఆయన నిర్మించడం చాలా ఆనందంగా ఉంది. అలాగే వాసుకి ధన్యవాదాలు. చందూ దర్శకుడిగా కంటే నాకు మంచి స్నేహితుడు. తనతో ప్రతి విషయాన్ని ఓపెన్‌గా చర్చించగలుగుతాను. మా ఇద్దరం కలసి చేస్తున్న మూడో సినిమా ఇది. సాయి పల్లవి చాలా పాజిటివ్ ఎనర్జీ ఉన్న యాక్టర్. తను ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా వుంది. దేవిశ్రీ ప్రసాద్, షామ్‌దత్, శ్రీనాగేంద్ర ఇలా అద్భుతమైన టీం ఈ చిత్రానికి పని చేస్తుంది. ఈనెల 15 తర్వాత షూటింగ్ స్టార్ట్ చేస్తున్నాం' అని హీరో నాగ చైతన్య చెప్పారు.

నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ, 'ఇది గీతాఆర్ట్స్‌కి చాలా ప్రత్యేకమైన స్క్రిప్ట్. ఇంత రీసెర్చ్ ఏ సినిమాకి జరిగి ఉండదు. చందు కథని అద్భుతంగా మలిచారు. ఆయనకి హ్యాట్సాప్ చెప్పాలి. ఇందులో చైతూది ఫిషర్ మ్యాన్ క్యారెక్టర్. దీనికి చైతు స్కిన్ టోన్‌తో పాటు అన్నీ ఎలా కుదురుతాయో అనే ఆలోచన ఉండేది. అయితే 'తండేల్' ఫస్ట్ లుక్ చూసి ఆడియన్స్‌తో పాటు నేను షాక్ అయ్యాను' అని అన్నారు.

డంకీ కోసం స్పెషల్ సాంగ్


షారూక్ ఖాన్

షారూక్ ఖాన్, డైరెక్టర్ రాజ్‌కుమార్ హిరానీ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'డంకీ'. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా ఈనెల 21న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలను పెంచుతున్న ఈ మూవీ నుంచి 'డంకీ డ్రాప్ 4' అంటూ ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. దీంతో అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కి చేరుకున్నాయి. డైరెక్టర్ రాజ్ కుమార్ హిరాని అందరి హృదయాలను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించిన తీరుని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింత పెంచేలా ఈ సినిమా కోసం స్పెషల్ సాంగ్‌ను యు.ఎ.ఇలో చిత్రీకరించారు. మూవీ ప్రమోషన్స్ కోసం ఈ డాన్స్ నెంబర్‌ను మేకర్స్ చిత్రీకరించారని తెలుస్తోంది. 'షారూక్, హిరానీ కలిసి ఈ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేశారు. పరిమితమైన క్రూ సాయంతో అబుదాబి సరిహద్దు ప్రాంతాల్లో పాటను చిత్రీకరించారు. యు.ఎ.ఇలో షారూక్‌కి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండటంతో భారీ సంఖ్యలో అభిమానులు అక్కడకు చేరుకున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపారు.

ఈ చిత్రంలో బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ వంటి టాలెంటెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్, రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్ కుమార్ హిరాణి, గౌరి ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్ కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈ చిత్రానికి రచయితలు. ఈ చిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున ఈనెల 21న రిలీజ్ అవుతుంది.

అందర్నీ నవ్వించే నమో..



విశ్వంత్ దుద్దంపూడి, అనురూప్ కటారి హీరోలుగా, విస్మయ హీరోయిన్‌గా శ్రీ నేత్ర క్రియేషన్స్, ఆర్ఖ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ల పై ఏ.ప్రశాంత్ నిర్మిస్తున్న చిత్రం 'నమో'. సర్వైవల్ కామెడీ జోనర్‌లో పూర్తి వినోదాత్మక చిత్రంగా తెరకెక్కబోయే ఈ చిత్రంతో ఆదిత్య రెడ్డి కుందూరు దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. శనివారం ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన దర్శకులు భీమనేని శ్రీనివాసరావు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆదిత్య నా దగ్గర అసిస్టెంట్‌గా పని చేశారు. ఎంతో సిన్సియర్‌గా పని చేస్తాడు. నమో అనే పేరు వినగానే.. నరేంద్ర మోదీ గారి మీద కథ అనుకున్నా. నగేష్, మోహన్ హీరోల పాత్రల పేర్ల మీద టైటిల్ పెట్టానని తెలిపాడు. ఈ మూవీ పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'నా కథను ఒప్పుకున్న మా హీరో విశ్వంత్, హీరోయిన్ విస్మయకు థ్యాంక్స్. మా సినిమా చాలా బాగా వచ్చింది. సినిమా హాయిగా నవ్వుకునేలా ఉంటుంది' అని దర్శకుడు ఆదిత్య రెడ్డి కుందూరు చెప్పారు.

హీరో విశ్వంత్ దుద్దంపూడి మాట్లాడుతూ,'ఇదొక డిఫరెంట్ చిత్రం. మా డైరెక్టర్ ఆదిత్య డిఫరెంట్ కథ రాసుకున్నారు. ఎంతో వేగంగా సినిమాని పూర్తి చేశారు. ఈ 'నమో'ను ముందు సిరీస్‌లుగా కూడా తీయొచ్చు' అని అన్నారు.

భయపెట్టడమే మా లక్ష్యం


సాయికిరణ్ దైదా

శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఈనెల 15న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు సాయికిరణ్ దైదా మీడియాతో మాట్లాడుతూ, 'నల్గొండ జిల్లాలో ఒక ఘటన జరిగింది. అది మా నాయనమ్మ చెప్పడం వల్ల నాకు బాగా గుర్తుండిపోయింది. దాని చుట్టూ కథ అల్లుకుని, దీన్ని హర్రర్ జోనర్‌లో చెప్తే బాగుంటుందనే ఆలోచనతో ఈ సినిమా మొదలుపెట్టాను. యదార్థ ఘటన చుట్టూ కల్పిత కథ అల్లుకోవటం జరిగింది. ప్రేక్షకులు హర్రర్ జోనర్ సినిమాలు చూడటానికి వచ్చేది భయపడటం కోసమే. ఆ హర్రర్ అనుభూతిని కలిగించి, భయం ఇవ్వాలి. ఇది నా మొదటి సినిమా కాబట్టి భారీ తారాగణం ఉండదు. కథ బలంగా ఉండాలి. దానిని దృష్టిలో పెట్టుకొని స్క్రిప్ట్‌ని ఎంతో శ్రద్ధతో రాసుకున్నాను. ఫస్ట్‌కాపీ చూసుకున్న తర్వాత విజయం పట్ల మరింత నమ్మకం కలిగింది. 'పిండం' అంటే రెండు అర్థాలు ఉన్నాయి. కడుపులో బిడ్డ పెరుగుతున్నప్పుడు పిండాకారం అంటారు. అలాగే ఒక మనిషి చనిపోయాక పెట్టేది కూడా పిండం అనే అంటాం. అసలు అది ఏంటి అనేది సినిమా చూస్తే తెలుస్తుంది. ఎందుకంటే కథలో కోర్ పాయింట్ అదే. టీజర్‌కి, ట్రైలర్‌కి రెండింటికీ మంచి స్పందన వచ్చింది. కేవలం టీజర్‌తోనే మా సినిమా బిజినెస్ అయిపోయింది. ట్రైలర్ చూసి ఎందరో అభినందించారు. మీరు టీజర్, ట్రైలర్‌లో చూసిన దానికంటే ఎన్నో రెట్ల కంటెంట్ సినిమాలో ఉంటుంది. ఈ సినిమా తర్వాత 'కృష్ణుడి లంక' అనే క్రైమ్ కామెడీ సినిమా చేయబోతున్నాను. దీని వివరాలు త్వరలోనే తెలియజేస్తాను' అని తెలిపారు.

సూపర్‌విలన్‌తో ఓ సామాన్యుడి పోరాటం


ఆకాంక్ష రంజన్ కపూర్

హీరో సందీప్ కిషన్, విఐ ఆనంద్ కాంబినేషన్‌లో ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో చేస్తున్న చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. ఈ సినిమా త్వరలోనే విడుదలకు సిద్ధంగా ఉంది. లేటెస్ట్‌గా ఇదే బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం.26 కోసం సందీప్‌కిషన్ మళ్ళీ నటిస్తున్నారు. 'ప్రాజెక్ట్‌జెడ్' సంచలన విజయం తర్వాత సందీప్ కిషన్‌తో సివి కుమార్ ఈ ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. 'ప్రాజెక్ట్‌జెడ్' వరల్డ్‌లో సెట్ చేయబడిన ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ దీనికి సీక్వెల్.

ఈ చిత్రానికి 'మాయావన్' అని టైటిల్ పెట్టారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పణలో రాంబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కిషోర్ గరికిపాటి (జికె) ఎగ్జిక్యూటివ్ నిర్మాత. ఈ చిత్రం సందీప్ కిషన్‌కు జోడిగా ఆకాంక్ష రంజన్ కపూర్ నటిస్తున్నారు. సూపర్‌విలన్‌తో ఓ సామాన్యుడి ఘర్షణ కథగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: సివి కుమార్, నిర్మాత: రామబ్రహ్మం సుంకర, డీవోపీ: కార్తీక్ కె తిల్లై, సంగీతం: సంతోష్ నారాయణన్.

లవ్, లస్ట్ నేపథ్యంలో ఈ కథలో నేను..

అవతార్ ఫిలిమ్స్ బ్యానర్ పై ఎం.అచ్చిబాబు సమర్పణలో టి-కేశవ తీర్థ నిర్మించిన సినిమా 'ఈ కథలో నేను'. బుర్రా సాయి మాధవ్ రచన చేసిన ఈ సినిమాకి ఎమ్మెస్ ఫణిరాజ్ దర్శకుడు.

ఈ మూవీలోని పాటలు నచ్చి మంచి ఫ్యాన్సీ రేటుకి ఆదిత్య ఆడియో హక్కుల్ని సొంతం చేసుకుంది. ఈ చిత్ర ట్రైలర్‌ని దర్శకుడు క్రిష్ లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'సాయి మాధవ్ బుర్రా రచనలో వస్తున్న ఈ చిత్రం కచ్చితంగా ఈ ట్రెండ్‌కి, ఇప్పటి యూత్‌కి సరిపోయే విధంగా ఉంటుంది. ముఖ్యంగా ఈ సినిమా ట్రైలర్లో ఉన్న డైలాగ్స్ చాలా బాగున్నాయి. ఈ సినిమా డైరెక్టర్‌కి, టీమ్‌కి మంచి పేరు వస్తుంది. ఈ సినిమా మా సాయి మాధవ్‌కి మంచి పేరుతో పాటు మంచి విజయం అందించాలి' అని అన్నారు. 'సాయి మాధవ్ అందించిన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందర్నీ తప్పకుండా అలరిస్తాయి' అని హీరో హోమానంద్ చెప్పారు.


హోమానంద్, సిమ్రాన్ పరింజా

సమర్పకుడు అచ్చిబాబు మాట్లాడుతూ, 'అతి త్వరలో చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని గ్రాండ్‌గా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని తెలిపారు. 'ఈ సినిమాలో సిరివెన్నెలతో పాటలు రాయించుకునే అదృష్టం మా సినిమాకి, నాకు దక్కింది. సిరివెన్నెల తనయుడు యోగిశ్రీ దీనికి మ్యూజిక్ చేశారు' అని దర్శకుడు ఎమ్మెస్ ఫణి రాజ్ చెప్పారు.





ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పాలన

- సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రజా పాలన ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. సోనియాగాంధీ జన్మ దినం తెలంగాణ ప్రజలకు ఓ పండుగ రోజనని ఆయన అన్నారు. డిసెంబర్ 9, 2009న తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మొదలైందని గుర్తు చేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని ఉక్కు సంకల్పంతో సోనియమ్మ మన ఆకాంక్షలు నెరవేర్చారని గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ 78 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 78 కిలోల కేక్‌ను పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించడం ద్వారా ప్రజలు సోనియమ్మకు కృతజ్ఞతలను వ్యక్తం చేశారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజలు తనకు ఈ బాధ్యతను అప్పగించారని చెప్పారు. ఒక సేవకుడిగా ప్రజలందరి ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యతను తీసుకుంటాననీ, కార్యకర్తలకు కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే, కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కోదండరెడ్డి, జి.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

గని గుర్తింపు ఎవరిదో..?

27న సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు

బరిలో 13 సంఘాలు

- ఓటు వేయనున్న 39,748 మంది కార్మికులు
- మైన్‌లపై ఎన్నికల ప్రచార జోష్

నవతెలంగాణ- కోల్‌సిటీ

సింగరేణిలో గుర్తింపు కార్మికసంఘం ఎన్నికలు ఈ నెల27న జరగబోతున్నాయి. దీనికోసం కార్మికసంఘాలు సిద్ధమవుతున్నాయి. 13 సంఘాలు బరిలో నిలుస్తున్నాయి. సింగరేణి కార్మికుల హక్కుల సాధన, పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి కృషి, కార్మికులు, ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక వారధిలా ఉండేందుకు ఒక యూనియన్‌ను కార్మికులు ఈ ఎన్నికల్లో ఎన్నుకొని ఆ సంఘానికి తగిన ప్రాతినిధ్యం కల్పిస్తారు. ఆ సంఘమే కార్మికుల పక్షాన పోరాడేందుకు అన్ని విధాలుగా ముందుంటుంది. సింగరేణిలో కార్మికులకు ప్రాతినిధ్యం వహించే సంఘాన్ని ఎన్నుకునేందుకు గత అక్టోబర్‌లో నోటిఫికేషన్ జారీ అయింది. అయితే నవంబర్30న అసెంబ్లీ ఎన్నికల ఉన్న నేపథ్యంలో సింగరేణి ఎన్నికలను అధికారులు డిసెంబర్27 వరకు వాయిదా వేశారు. ఇప్పటికే దీనికి సంబంధించిన నామినేషన్లు, ఓటర్ల జాబితా, గుర్తుల కేటాయింపు లాంటి ప్రక్రియలు ముగిసాయి. పోటీ చేస్తున్న గుర్తింపు సంఘాలు ప్రచారం చేపట్టాయి.

11 డివిజన్‌లు..

సింగరేణి బొగ్గు గనులు తెలంగాణలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉండగా వాటిని 11 డివిజన్‌లు(ఏరియాలు)గా ఏర్పాటు చేసి బొగ్గు ఉత్పత్తి కొనసాగిస్తున్నారు. మొత్తం

డివిజన్‌లు	కార్మికుల సంఖ్య
బెల్లంపల్లి -	985
మందమర్రి -	4876
శ్రీరాంపూర్ -	9124
ఆర్‌జీ 1 -	5430
ఆర్‌జీ 2 -	3479
ఆర్‌జీ 3 -	4007
భూపాలపల్లి -	5350
కార్పొరేట్ (కొత్తగూడెం)	1192
కొత్తగూడెం -	2370
ఇల్లందు -	603
మణుగూరు -	2414
మొత్తం :	39,748



కార్మికులు 39,748 మంది సింగరేణి సంస్థల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. వీరంతా కలిసి తమకు ప్రాతినిధ్యం వహించే సంఘాన్ని ఈ నెల 27న ఎన్నుకోనున్నారు.

గణనీయంగా తగ్గిన కార్మికుల సంఖ్య..

1998లో గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు ప్రారంభం కాగా ఆ సమయంలో సింగరేణిలో కార్మికుల సంఖ్య లక్షా20 వేలకుపైగా ఉండేది. 1998కి ముందు ఏ గుర్తింపు సంఘానికి ప్రాతినిధ్యం లేదు. చాలా మంది కార్మికులు రిటైర్ కావడం, కొత్త గనుల ఏర్పాటు లేకపోవడం, వారసత్వ ఉద్యోగాల కల్పన లేకపోవడం లాంటి అంశాలతో ప్రస్తుతం కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం ఈ సంఖ్య 39,748కి దిగజారింది.

గనులపై ప్రచార జోష్..

ఎన్నికలకు మరో 17 రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో కార్మిక సంఘాలన్నీ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశాయి. గనులు, కార్మికులు పని చేసే ఇతర స్థలాల్లో ప్రచారం చేస్తూ గుర్తింపు సంఘాన్ని ఎన్నుకోవాలని అభ్యర్థిస్తున్నారు. తమను ఎన్నుకుంటే సంస్థ నుంచి కల్పించాల్సిన హక్కులు, ఇతర సౌకర్యాల కోసం పోరాటం కొనసాగిస్తామని హామీలు గుప్పిస్తున్నారు.

ఇప్పుడి వరకు గెలిచిన సంఘాలు..

సుమారు 25 ఏండ్లుగా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరుగుతుండగా 3 సార్లు సీపీఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ, 2 సార్లు బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్, ఒకసారి కాంగ్రెస్ అనుబంధ సంఘం అయిన ఐఎన్‌టీయూసీ గెలుపొందాయి.

ఏడాది	విజేత	కాలపరిమితి
09-09- 1998	ఏఐటీయూసీ	రెండేండ్లు
19-02-2001	ఏఐటీయూసీ	రెండేండ్లు
14-05-2003	ఐఎన్‌టీయూసీ	నాలుగేండ్లు
09-08-2007	ఏఐటీయూసీ	నాలుగేండ్లు
28-06-2012	టీబీజీకేఎస్	నాలుగేండ్లు
05-10-2017	టీబీజీకేఎస్	నాలుగేండ్లు

ఆలస్యంగా ఎన్నికలు..

బీఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్న టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం కాలపరిమితి 2021లోనే ముగిసినా కోవిడ్ కారణంగా ఎన్నికలు నిర్వహించలేదు. అనంతరం పలు కారణాల రీత్యా ఈ ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఎట్టకేలకు డిసెంబరు 27న ఈ ఎన్నికకు ముహూర్తం ఖరారు అయ్యింది. గతంలో మాదిరిగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుబంధమైన గుర్తింపు సంఘానికే కార్మికుల మద్దతు ఉంటుందని చర్చ సాగుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది అధికారంలోకి రాగానే వచ్చిన ఈ ఎన్నికలపై ఆ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అనుబంధ సంఘమైన టీబీజీకేఎస్ గుర్తింపు సంఘమైన టీబీజీకేఎస్ తిరిగి తమ ఉనికిని కాపాడుకునేలా ఆ సంఘాల నాయకులు కృషి చేస్తున్నారు. మరో వైపు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు సింగరేణిలో తమ పట్టును నిలుపుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. కార్మికులు ఎవరివైపు నిలుస్తారో 27న తేలనుంది.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు (ఫైల్)

పోటీ చేసే సంఘాలు ఇవే

గుర్తింపు సంఘం ఎన్నికల ప్రారంభానికి ముందు సింగరేణిలో పనిచేసే కార్మికులు వారి విభాగాలుగా యూనియన్లను ఏర్పాటు చేసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారు ఎన్నికల ప్రారంభం తర్వాత రిజిస్టర్ సంఘాల పేరుతో కార్మికులకు ప్రాతినిధ్యం వహించేలా నిబంధనలు విధించారు. ఈ మేరకు ప్రస్తుతం 13 సంఘాలు కార్మికుల తరపున తమ పోరాటం కొనసాగిస్తున్నాయి.

పోటీ చేసే సంఘాలు -	గుర్తులు
1) గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం-	చక్రంలో సుత్తి
2) ప్రజా తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం-	రెండు ఆకులు
3) సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ -	కాగడ
4) సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ -	టేబుల్ గడియారం
5) సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్-	ఉదయిస్తున్న సూర్యుడు
6) సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ -	మోటారు సైకిల్
7) సింగరేణి గని కార్మిక సంఘం -	పిక్ యాక్స్
8) సింగరేణి మైనర్స్ అండ్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ -	తరాజు
9) శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం-	సింహం
10) తెంగాణ బొగ్గుగని కార్మిక సంఘం -	బాణం
11) తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం-	పిడికిలిలో పాన
12) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ -	చుక్క
13) తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం -	ల్యాంప్ హెల్మెట్

లెక్కకు లెక్క..దెబ్బకు దెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

పన్నులు, ఇతర మార్గాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా వినియోగించిందనే విషయమై అవగాహన చేసుకునే పనిలో ఉన్నారు. విద్యుత్ కొనుగోలు విషయమై మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల్లోని పరిస్థితిపై అధ్యయనం చేస్తున్నారు. ఉచిత విద్యుత్ విషయంలోనూ వివరాలు కావాలనీ, నివేదిక ఇవ్వాలని ఇప్పటికే విద్యుత్ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి సునీల్‌శర్మను ఆదేశించారు. అయితే అప్పట్లో ఏం జరిగిందో పూర్తిస్థాయి పరిశీలన అనంతరమే చర్యలకు దిగాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది. ఆషామాషీగా ముందుకెళ్లి ఆభాసుపాలయ్యే కంటే, ఆచితూచి అడుగులేస్తూ అవినీతిపరుల పీచమణిచే దిశగా సమాచారాన్ని సమకూర్చుకోవాలనే భావనలో సీఎం ఉన్నట్టు సమాచారం. ఆయా అంశాలపై న్యాయనిపుణులతో కూడా చర్చించే అవకాశాలు ఉన్నాయి. ప్రతిపక్షనాయకుడిగా ప్రజావ్యతిరేక విధానాలపై ఎలాంటి పోరాటం చేశారో, కేసులు వేశారో అదే స్ఫూర్తితో అధికారంలోకి వచ్చాక ప్రజాకోణం నుంచే పనిచేసేందుకు సంసిద్ధులైనట్టుగా సీఎం కనిపిస్తున్నారు. విద్యుత్ వ్యవహారంలో సమీక్ష సమావేశానికి ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు పిలిచినా రాలేదు. దీనిపై సమగ్ర వివరాలు తెలియాలంటే అవసరమైతే ఆయనపై కేసుపెట్టి, అరెస్ట్ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు సచివాలయ వర్గాల్లో చర్చ చోటుచేసుకుంటున్నది. మాజీ సీఎం కేసీఆర్‌ను ఆసరాగా చూసుకుని, ప్రభాకర్‌రావు గతంలో ఆర్థిక శాఖకు చెందిన ఒక ఉన్నతాధికారితో విభేదించి, ఆయన్ను టార్గెట్ చేశారనే ప్రచారమూ ఉంది. విద్యుత్ కొనుగోలు వ్యవహారం సాంతం అడ్డగోలుగా ఉందని అధికారులే అంటుండటం రేవంత్ సర్కారుకు ఊతమిచ్చినట్టవుతున్నది.

బీఆర్ఎస్ పతనానికి కాళేశ్వరం ప్రాజెక్టు కూడా ఒక కారణమని అందరికీ తెలిసిందే. ఎన్నికల ఫలితాల అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు సైతం అంగీకరిస్తున్నాయి. దీనిపై కేసీఆర్ కుటుంబంలోనూ అంతర్గతంగా వాగ్వివాదం జరిగినట్టు సమాచారం. అయతే దీనిపై కూడా రేవంత్ ప్రభుత్వం ఆరా తీసున్నది. కేంద్ర ప్రభుత్వ ఆడిట్ సంస్థ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 1.26 లక్షల కోట్లు ఖర్చుపెట్టారు. అయినా పనులు నాణ్యంగా జరగలేదు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల కుంగుబాటే ఇందుకు నిదర్శనం. దీంతో ఈ ప్రాజెక్టుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఏ) సైతం ప్రమాణాల ప్రకారం నిర్మాణం జరగలేదని తేల్చింది. దీనిపై ఆయా రాజకీయపార్టీలన్నీ బీఆర్ఎస్ సర్కారుపై విమర్శల దాడికి దిగాయి. దీనికోసం ఖర్చుపెట్టిన వ్యయంలో కనీసం 30 నుంచి 40 శాతం నిధులు అవినీతిబొక్కసాల్లోకి వెళ్లాయనే ఆరోపణలు విపరీతంగా వచ్చిన విషయం విదితమే. దీనిపై సీఎం గట్టిగానే ఆరా తీస్తున్నట్టు తెలిసింది. మాజీ ముఖ్యమంత్రిపై ప్రతీకారంతో కాకుండా విలువైన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారనే కోణంలో పరిశీలిస్తున్నట్టు సమాచారం.ఇందుకు అధికారులను సైతం బాధ్యులను చేయాలని అనుకుంటున్నారు. అలాగే అవుటర్ రింగ్‌రోడ్డు(ఓఆర్ఆర్) వెంట ఉన్న అసైన్డ్ భూముల కేటాయింపులపై కూడా వివరాలు సేకరించే పనిలో రేవంత్ సర్కారు ఉందనే ప్రచారం ఇప్పటికే ఉంది.

ప్రభుత్వ సలహాదారుల నియామకాలు రద్దు

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో నియమితులైన ప్రభుత్వ సలహాదారుల నియామకాలను కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సలహాదారులుగా నియమితులైన రాజీవ్ శర్మ, అనురాగ్ శర్మ, ఏకే ఖాన్, సోమేశ్‌కుమార్, జీఆర్ రెడ్డి, ఆర్.శోభ, చెన్నమనేని రమేష్ నియామకాలను ప్రభుత్వం రద్దు చేసింది.

నేడు హైదరాబాద్‌లో ఐఎల్‌పీఏ జాతీయ సమావేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఐఎల్‌పీఏ) జాతీయ మూడో సమావేశాలు హైదరాబాద్‌లో జరగనున్నాయి. శనివారం మీడియాతో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొన్నం దేవరాజ్‌గౌడ్, జాతీయ కార్యదర్శి విజయ్ డానియల్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం పది నుంచి సాయంత్రం వరకు హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో ఉన్న ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో ఈ సమావేశాలు జరుగుతాయని వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డి హాజరవుతారని అన్నారు. గ్రామీణ న్యాయవాదులు చట్టాలపై ఆంగ్లంలో పట్టు సాధించడం ఎలా అనే అంశంపై శిక్షణా కార్యక్రమాలుంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మల్లెల భాస్కర్, పి మల్లేష్, మోషే మార్ప్, గంగెయుడు, డేవిడ్, లక్ష్మిదేవి, బిక్షపతి, కేరిత్‌కుమారి, యాదయ్య హేమలత, లావణ్య, తులసి, రమణ తదితరులు పాల్గొన్నారు.

జీ20 ప్రెసిడెన్సీ, సమ్మిట్ కోసం రూ.1310 కోట్లు కేటాయింపు

- కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ : భారతదేశం జీ20 ప్రెసిడెన్సీ, లీడర్స్ సమ్మిట్ కోసం రూ.1,310 కోట్ల రూపాయలు కేటాయించినట్టు కేంద్రం తెలిపింది. "2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశపు జీ20 ప్రెసిడెన్సీ, సమ్మిట్ కోసం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) కు ఆర్థిక మంత్రిత్వ శాఖ కేటాయించిన బడ్జెట్ రూ. 320 కోట్లు. 2023-24 ఆర్థిక సంవత్సరం లో ఇది రూ. 990 కోట్లు" అని విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు.

జీ20 సమ్మిట్‌కు ఆర్థిక మంత్రిత్వ శాఖ కేటా యించిన మొత్తం బడ్జెట్‌పై టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా సమాధానమి చ్చారు. డిసెంబర్ 1, 2022 నుంచి ఈ సంవత్సరం నవంబర్ 30 వరకు భారత్‌లోని 60 నగరాల్లో 250 కంటే ఎక్కువ అధికారిక ట్రాక్ సమావేశాలు, వందలాది సంబంధిత ఈవెంట్‌లు నిర్వహించబడ్డాయి. అలాగే, ఈ ఏడాది సెప్టెంబర్ 9-10 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జీ20 లీడర్స్ సమ్మిట్ జరిగింది. ఈ సమావేశానికి జీ20 సభ్యదేశాల అధ్యక్షులు (కొన్ని దేశాలు మినహా) హాజరైన విషయం తెలిసిందే.

నిత్యం ప్రజల కోసం పని చేస్తాం

- డాక్టర్ జి.రంజిత్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

అధికారం ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజల కోసం పని చేయడమే తమ గురుతర బాధ్యత అని చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి.రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష పార్టీది బాధ్యతాయుతమైన పాత్ర అని తెలిపారు.

ఎక్కడ ఉన్నా ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ బాధ్యతాయుత మైన ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ పోషిస్తుందని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూనే ప్రభుత్వానికి నిర్మాణాత్మక సలహాలు, సూచనలు అందిస్తామని తెలిపారు.

కీచక ప్రిన్సిపాల్

నిన్న జింద్.. నేడు కైతాల్

- లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రధానోపాధ్యాయుడు
- పాఠశాల విద్యార్థినుల ఆరోపణలు
- హర్యానాలో మరో ఘటన

చండీగఢ్ : బీజేపీ పాలిత హర్యానాలో పాఠశాలల్లో విద్యార్థినుల కు భద్రత కరువైంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల్లో వరుసగా నమోదవుతున్న లైంగిక వేధింపుల ఘటనలే ఇందుకు నిదర్శనం. కైతాల్ జిల్లాలో ఇలాంటి ఘటనే ఒకటి వెలుగు చూసింది. జిల్లాలో గల ఒక గ్రామంలోని ప్రభుత్వ సీనియర్ సెకండరీ పాఠశాలలో ఇద్దరు 12వ తరగతి విద్యార్థులు డిసెంబర్ 4న లైంగిక వేధింపుల కేసును నివేదించారు. బాలికలు తమ మౌనాన్ని వీడి పాఠశాల ప్రధానోపాధ్యాయుడి రవి కుమార్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వేధింపులు చాలా రోజులుగా కొనసాగాయనీ, దాని గురించి మాట్లాడితే ప్రిన్సిపాల్ తమను బెదిరించేవాడని బాలికలు తమ ఫిర్యాదులో ఆరోపించారు. కాగా, పాఠశాల ప్రిన్సిపాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

పాఠశాల అధికారులు కొన్ని పనుల కోసం నియమించిన నిర్మాణ కాంట్రాక్టర్‌పై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు కాంట్రాక్టర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. "కాంట్రాక్టర్, ప్రిన్సిపాల్ కలిసి మధ్యాహ్న భోజనం చేస్తే వారికి మధ్యాహ్న భోజనం, నీళ్ల అందించాలని ఒత్తిడి చేశారు. కాంట్రాక్టర్ ఎటువంటి కారణం లేకుండా తరచుగా మా తరగతి గదులకు వచ్చేవాడు. వేధింపులు చాలా రోజులుగా కొనసాగాయి" అని బాలికలు తమ ఫిర్యాదులో ఆరోపించారు. మేజిస్ట్రేటు ముందు ఇద్దరు విద్యార్థుల వాంగ్మూలాల తర్వాత, ఈ కేసులో కాంట్రాక్టర్‌పై పోక్సో చట్టంలోని సెక్షన్ 10 కింద, ఐపీసీలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని పోలీసు అధికారి వెల్లడించారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామనీ, దోషులకు శిక్ష పడేలా చేస్తామని చెప్పారు.

హర్యానాలోని జింద్ జిల్లాలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో ప్రిన్సిపాల్‌పై గత నెలలో 142 మంది విద్యార్థినులు శారీరక, మానసిక హింసకు సంబంధించిన సాక్ష్యాలను అందించిన విషయం తెలిసిందే. అయితే, కొన్ని రోజుల వ్యవధిలోనే తాజా ఘటన చోటు చేసుకోవటంపై సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చిన్నారులు, బాలికలు, విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించాలనీ, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేను ఎలాంటి సమాధానాన్నీ ఆమోదించలేదు

పార్లమెంట్‌లో 'హమాస్ సంస్థ'పై కేంద్ర మంత్రి మీనాక్షి

న్యూఢిల్లీ : పాలస్తీనాకు చెందిన హమాస్ సంస్థపై పార్లమెంటులో ఒక ప్రశ్నకు సంబంధించి వివాదం చెలరేగుతున్నది. హమాస్‌ను భారత్‌లో ఉగ్రవాద సంస్థగా ప్రకటించడంపై పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు తాను ఎలాంటి జవాబునూ ఆమోదించలేదని కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి స్పష్టం చేశారు.

జర్నలిస్ట్ సిధాంత్ సిబల్ శుక్రవారం లేఖి పేరును సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో ప్రస్తావిస్తూ పార్లమెంట్ వెబ్‌సైట్ నుంచి అధికారిక ప్రతిస్పందనను పోస్ట్ చేసిన తర్వాత ఇది జరిగింది. లేఖి శనివారం సిబల్ చేసిన ట్వీట్‌పై స్పందించారు. "నేను ఈ ప్రశ్నతో ఏ పేపర్‌పై సంతకం చేయలేదు. మీకు తప్పుడు సమాచారం అందింది" అని కేంద్ర మంత్రి అన్నారు. పార్లమెంటు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ప్రశ్నను కాంగ్రెస్ లోక్‌సభ ఎంపీ కె సుధాకరన్ సంధించారు. భారతదేశంలో హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించే ప్రతిపాదన ఏమైనా ఉందా అని సదరు ఎంపీ కేంద్రాన్ని ప్రశ్నించారు. హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని ఇజ్రాయెల్ ప్రభుత్వం భారత అధికారులకు ఏమైనా డిమాండ్ చేసిందా అని కూడా అడిగారు.

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు

- మద్యం కంపెనీ పెర్నోడ్ రికార్డ్ ప్రాంతీయ అధిపతికి ఊరట
- బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఢిల్లీ ప్రభుత్వం ప్రస్తుతం రద్దు చేసిన ఎక్సైజ్ పాలసీలో అవకతవకలు జరిగాయని ఆరోపించిన కేసులో అరెస్టయిన మద్యం కంపెనీ పెర్నోడ్ రికార్డ్ ప్రాంతీయ అధిపతి బెనోయ్ బాబుకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

ఈ కేసులో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ).. కంపెనీ రీజినల్ హెడ్ బెనోయ్ బాబును గతేడాది నవంబర్‌లో అరెస్టు చేసిన విషయం విదితమే. బాబు తరపు సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వాదించారు. బెనోయ్ బాబు కంపెనీలో జూనియర్ హోదాలో ఉన్నారనీ, కంపెనీ పాలసీ మేకింగ్‌లో ఎలాంటి పాత్ర లేదని కోర్టుకు నివేదించారు. పాలసీ ఆమోదం పొందిన తర్వాతే కేసులోని ఇతర నిందితులను మాత్రమే బాబు కలిశారని సాల్వే కోర్టుకు తెలిపారు.

ఎలాంటి అభియోగాలు నమోదు చేయకుండా ఈడీ ఒకరిని 13 నెలల పాటు జైలులో ఉంచడానికి వీల్లేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. సీబీఐ, ఈడీ ఆరోపణల మధ్య వైరుధ్యాలు కనిపిస్తున్నాయని అత్యున్నత న్యాయస్థానం తెలిపినట్టు సమాచారం. ఈ మేరకు బెనోయ్ బాబుకు బెయిల్‌ను మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

అప్పు తీర్చలేదని దంపతుల దారుణ హత్య

ముందు భర్తను హతమార్చి పాతిపెట్టిన వైనం

- విషయం బయటికి రాకుండా భార్యను సైతం హత్య



(ఫైల్)

నవతెలంగాణ-బంజారా హిల్స్

అప్పు తీర్చడం లేదని కక్షతో దంపతులను గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేసిన ఘటన హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిలింనగర్‌లోని సత్యకాలనీ పయోనీర్ ఎన్‌క్లేవ్‌లో సయ్యద్ అహ్మద్ ఖాద్రీ(42), సయిదా మిరాజ్ ఫాతిమా(40) నివాసం ఉంటున్నారు. వీరికి 2014లో వివాహం అయింది. సయ్యద్ అహ్మద్ ఖాద్రీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మేకల వ్యాపారం కోసం ముంబయికి చెందిన వ్యాపారుల నుంచి రూ. 20 లక్షలు అప్పుగా తీసుకున్నారు. అయితే మూడేండ్లుగా వారికి అప్పు తిరిగి చెల్లించలేదు. దాంతో ఈ నెల 2న ముంబయి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి టోలిచౌకీలో ఆశ్రయం పొందారు. 3వ తేదీన ఖాద్రిని కిడ్నాప్ చేసి ఓ చెరువు వద్ద హత్య చేసి అక్కడే పాతిపెట్టారు. ఫాతిమా ద్వారా ఈ విషయం బయటపడుతుందని భావించిన ముగ్గురు వ్యాపారులు మరుసటి రోజు ఆమె ఇంటికి వెళ్లి ఫాతిమాకి ఉరివేసి చంపారు. ఎవరికి అనుమానం రాకుండా గ్యాస్ లీక్ చేసి బయటి నుంచి తాళం వేసి వెళ్లిపోయారు.

నాలుగు రోజుల క్రితం ఫాతిమాకు తన సోదరి సైయెదా మెహర్ ఫాతిమా ఎన్ని సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. దాంతో ఆమె నేరుగా ఇంటికి వచ్చి చూడగా ఇంటి నుంచి గ్యాస్ వాసన వచ్చింది. దాంతో ఆమె తలుపులు బద్దలు కొట్టి చూడగా ఫాతిమా ఉరివేసుకుని కనిపించింది. పిల్లలు పుట్టకపోవడంతో ఫాతిమాను ఆమె భర్త ఖాద్రి చంపి పారిపోయాడని అనుమానించి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దంపతుల ఇంటి పరిసర ప్రాంతాల్లో, సీసీ ఫుటేజీని పరిశీలించారు. ఇంటి లోపల నుంచి ముగ్గురు వ్యక్తులు బయటికి వస్తున్నట్టుగా కనిపించిన దృశ్యాలను పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత వారిని గుర్తించి శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఏ1 అజ్గర్ షేక్ అలియాస్ అన్వర్ అన్ను, ఏ2 మహమ్మద్ హుస్సేన్ అలియాస్ సమీర్, ఏ3 మోహిత్ సల్మాన్ అలియాస్ అద్దులపై సెక్షన్ 302, 120 బి,379, అలాగే 498ఏ,201 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

సామాజిక కార్యకర్తగా మహమ్మద్ ఆయూబ్ అహ్మద్



నవతెలంగాణ- సంతోషనగర్

అంతర్జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయం సంస్థ హైదరాబాద్ జిల్లా సామాజిక కార్యకర్తగా మహమ్మద్ ఆయూబ్ అహ్మద్ ఎన్నికయ్యారు. యాకుత్‌పురా నియోజకవర్గం మొగల్‌పురా డివిజన్ పరిధిలోని అంతర్జాతీయ ఫౌండర్ అధ్యక్షులు నిరాజ్ సింగ్ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ బషారత్ అల్లాహ్ ఐడి కార్డ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఆయూబ్ అహ్మద్ మాట్లాడుతూ సమాజ సేవలో ముందుంటానని అన్నారు. అనంతరం అధ్యక్షులు, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

ఫోన్ సెట్టింగ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ -నాగోల్

నాగోల్ ప్రధాన కూడలి గాంధీ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన సత్తిరెడ్డి ఫోన్ సెట్టింగ్ మరియు పాలిసింగ్ సెంటర్‌ను శనివారం నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ, మంచి పేరు తెచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, యాదయ్య, ఈ.లక్ష్మణ్, జె .వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లల్లో దొంగతనాలు..

- ఘరానా నేరస్తున్ని అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్సు పోలీసులు
- రూ.3,15,000 విలువగల బంగారు ఆభరణాలు, తదితర వస్తువుల స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇండ్లల్లో దొంగతనాలు చేస్తున్న ఘరానా నేరస్తున్నిజ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని నుంచి ఐదు తులాల బంగారు ఆభరణాలతోపాటు ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.3,15,000 ఉంటుందని పోలీసులు తెలిపారు. శనివారం అదనపు డీసీపీ ఏ.నర్సింహా రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఫలక్‌నుమాకు చెందిన ఎండీ ఆరీఫ్ సులువుగా డబ్బులు సంపాదించాలని ఇండ్లల్లో దోపిడీలు చేస్తున్నాడు. ఈ క్రమంలో సంతోష్‌నగర్‌కు చెందిన ఫిర్దోజ్ బేగం ఇంటిని టార్గెట్ చేశాడు. ఈ నెల 5న బేగం ఆసీఫ్‌నగర్‌లోని తన సోదరి ఇంటికి వెళ్లడాన్ని నిందితుడు గమనించాడు. ఇదే అదునుగా భావించి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోని ఐదు తులాల బంగారు ఆభరణాలను (బంగారం నెక్లెస్, బంగారు చైన్లు, రింగులను) ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన సంతోష్‌నగర్ పోలీసులు, టాస్క్‌ఫోర్సు పోలీసులతో కలిసి నిందితుడిని అరెస్టు చేశారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదా బాబు, ఎస్ఐలు పీ.సాయిరామ్, రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభం



నవతెలంగాణ - సిటీ బ్యూరో

రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కొండాపూర్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హెూలికేరి ఐఏఎస్, రంగారెడ్డి జిల్లా డీఎం ఉ హెచ్‌ఓ వేకటేశ్వర్లు శనివారం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించినట్లు ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, మేడ్చల్, మల్కాజిగిరి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్ ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 85 లక్షల కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. 1672 ప్యాకేజీలు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కవర్ చేయబడతాయని పేర్కొన్నారు. ఈ పథకం కింద డయాలసిస్ రోగులకు ఉచితంగా చికిత్స అందించబడతాయని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం చాలా ఖర్చుతో కూడుకున్నదని, ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. సమాజ ఆరోగ్య బీమా పథకం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం దారిద్రరేఖకు దిగువనున్న కుటుంబాలకు చికిత్స కోసం సంవత్సరానికి 5 లక్షల నుండి పది లక్షల రూపాయలు పెంచి, ఆర్థిక రక్షణను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ఓ. డాక్టర్ సృజన, హాస్పిటల్ సూపరిటెండెంట్ అనురాగిణీ, హాస్పిటల్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

పార్క్ అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కేడి నగర్‌లో జరుగుతున్న పార్క్ అభివృద్ధి పనులను కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శనివారం కాలనీ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు కాలనీలోని కొన్ని రోడ్లలో డ్రైనేజీ సమస్య ఉందని, వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని ప్రతీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పరిశీలనలో పార్టీ నాయకులు బొమ్మ రాఘు రామ్ నేత, శ్రీధర్ రావు, రాజేందర్ రావు, కాంత్ రావు, శ్రావణ్ రెడ్డి, కాలనీ సభ్యులు సుధాకర్ రెడ్డి , అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ రక్షించాలి

- లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప



నవతెలంగాణ - మీర్ పేట్

పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ రక్షించాలని లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప విద్యార్థులకు సూచించారు. శనివారం జిల్లెలగూడ పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమాన్ని డీన్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లార్డ్స్ విద్యా సంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ సమాజ మనుగడకు, అభివృద్ధికి మొక్కలు ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ - హయత్ నగర్

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 4న తన ఇంటి నుంచి చంద్ర రాము వెళ్లిపోయాడు. ఇప్పటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పుట్టుకతోనే వికలాంగుడు, మతి స్థిమితం లేని వ్యక్తి కావడం గమనార్హం. ఎవరికైనా కనిపిస్తే 8712662317, 9700452205 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

'తెలంగాణ సాంప్రదాయాలు మరువొద్దు'

నవతెలంగాణ - హయత్‌నగర్

తెలంగాణలో తెలుగు సాంప్రదాయాలు మరవకుండా కార్తీక మాస వన భోజనాల మహెూత్సవం జరగడం శుభ పరిణామం అని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. శనివారం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం హైదరాబాద్ తూర్పు విభాగం ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ ఎం ఈ రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన కార్తీక మాస వనభోజనాల మహెూత్సవంలో కార్పొరేటర్ పాల్గొని శాలివాహన కులవృత్తుల గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా మన కులస్తులను వివిధ రంగాలలో మనం, మన పిల్లలు నిలదొక్కుకోవడానికి సహాయ సహకారాలు అందిపుచ్చుకోవచ్చునని, స్నేహ భావాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు తీగుల్లా యాదగిరి, నాంపల్లి రామేశ్వర్, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మహాలక్ష్మి పథకం మహిళలకు వరం





నవతెలంగాణ - చైతన్యపురి

మహాలక్ష్మి పథకం మహిళలకు ఓ వరం లాంటిదని ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రారంభించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. తెలంగాణ చిరునామాతో ఉండే ఓటర్ ఐడి కార్డ్, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లాంటి గుర్తింపు కార్డులను చూపిస్తే రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకురాళ్లతో కలిసి ఆర్కేపురం నుండి ఎల్బీనగర్ వరకు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో రేణుక, కోటేశ్వరి, సంతోషిని, రమా, అరుణ, మాధవి, లక్ష్మీబాయి, శ్వేత, మమత, లావణ్య, కవిత, సల్మా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోల్

నాగోలు డివిజన్‌లోని బండ్లగూడ టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ ఎన్ .రమేష్ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో శనివారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. జ్యోతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుపర్చిన ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తూ..సురక్షితంగా తమ తమ గమ్యాలకు చేరుకోవాలన్నారు. బాలికలు, మహిళలు, టాన్స్‌జెండర్స్ ఉచితంగా సిటీ పరిధిలోని ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, జిల్లా పరిధిలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ప్రయాణించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ టీఎస్ఆర్టీసీ డిపో సిఐ శాలిని, ఏ ఎం బాల యోగేశ్వరి, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మిధాని డిపో వద్ద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారి జాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- హయత్‌నగర్

హయత్ నగర్ -1 డిపో మేనేజర్ విజయ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ బస్టాండ్ యందు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (మహాలక్ష్మి) పథకాన్ని శనివారం ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ -1 డిపో అసిస్టెంట్ మేనేజర్ విజయ కుమారి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, చందర్, మైస.నరేష్, జంగయ్య, సాయిద్ డిపో సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ- వనస్థలిపురం

హయత్ నగర్ -2 డిపో మేనేజర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని ఎన్జీవోస్ కాలనీ యందు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (మహాలక్ష్మి) పథకాన్ని శనివారం సీనియర్ మెడికల్ ఆఫీసర్ సిఆర్పిఎఫ్ డాక్టర్ కే. షర్మిలా రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రమాదేవి, సుభాషిని, డిపో సిబ్బంది పాల్గొన్నారు.





దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శనివారం అసెంబ్లీలో ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి..బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి 22వేల మెజార్టీతో విజయం సాధించారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎమ్మెల్యే మల్‌రెడ్డిని కలసిన అరవింద్ కుమార్



నవతెలంగాణ -ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకుల అరవింద్ కుమార్ శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మల్ రెడ్డి రంగా రెడ్డి ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా తిరుమల హిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ అరవింద్ కుమార్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

బిగ్‌బుల్ టెంపుల్‌లో ఉప్పల దంపతులు



నవతెలంగాణ - నాగోల్

కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఉన్న శ్రీ దొడ్డ గణపతి దేవాలయం, దొడ్డ బసవన్న దేవాలయం బిగ్ బుల్ టెంపుల్‌ను శని వారం తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త-స్వప్న దంపతులు దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అతి పురాతన గణేశ దేవాలయాలలో ఒకటి - ఏనుగు తల ఉన్న దేవుడు 18 అడుగుల ఎత్తు ,16 అడుగుల వెడల్పు గల వినాయకుని విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



శాసన సభలో సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటివరకు రెండు సార్లు చేవెళ్ల నుండి, మూడు సార్లు మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్

కేసీఆర్ కోలుకోవాలని పూజలు



నవతెలంగాణ - మీర్‌పేట్

తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు గౌరీ శంకర్, బైగళ్ళ బాలమణి, నాయకులు దీప్ లాల్ చౌహాన్, కంటెస్టెంట్ కార్పొరేటర్లు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దయానంద్ ముదిరాజ్, బాల్రాజ్, గోపి యాదవ్ హాతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కిషన్ రెడ్డిని కలసిన అందెల శ్రీరాములు



నవతెలంగాణ - బడంగ్‌పేట్

రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని శనివారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డితో కలిసి మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట జిల్లా నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్, మహిళా మోర్చా నాయకురాలు స్మితారెడ్డి తదితరులు ఉన్నారు.

అనంతరం ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ఓడించిన బీజేపీ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఘనంగా బచ్పన్ ఇంట్రెస్ట్ స్కూల్ కాంపిటీషన్స్

నవతెలంగాణ- వనస్థలిపురం

వనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్పన్ స్కూల్‌లో బచ్పన్ ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్ శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బచ్పన్స్ అకాడమీ హైట్ స్కూల్ రీజినల్ డైరెక్టర్స్ కే శ్రీకాంత్ రెడ్డి, కె.రూప రెడ్డి, వనస్థలిపురం అకాడమిక్ హై స్కూల్ ప్రిన్సిపాల్ కల్పవల్లి, బచ్పన్ స్కూల్ డైరెక్టర్ సునీత హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు వివిధ రకాల క్రీడలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి.. గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పోటీలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెరిగి వారిలో పోటీ తత్వం ఏర్పడుతుందని, తద్వారా వారు చదువులో కూడా పోటీ తత్వం ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ పోటీలో వనస్థలిపురం, కొత్తపేట, సరూర్‌నగర్, మన్సూరాబాద్ బచ్పన్ స్కూల్ విద్యార్థులు, స్కూల్ అడ్మిన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్ పేట్ నియోజకవర్గంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మలక్‌పేట్ నియోజకవర్గం పరిధిలోని ఆసుపత్రిలో మలక్ పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబు శ్రీనివాస్, కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, అశ్వక్, గంట కృష్ణ, నగేష్, కిషన్ సింగ్, సంగిరెడ్డి, మహేష్, రాహుల్ సింగ్, విజయ్, అరవింద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్ పేట్



కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం మందమల్లమ్మ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి, నాయకులు చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, కార్పొరేటర్లు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రామకృష్ణాపురం చౌరస్తాలో శనివారం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ చిలుక ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, గట్ల రవీంద్ర, బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేష్ యాదవ్, రాజు, శివ, పెద్దవూర సైదులు, శ్రీకాంత్ మణికంఠ, జాంగిర్, శ్రీనివాస్, విష్ణవరెడ్డి, జగదీశ్, నగేష్, సంతోష్, జావేద్, నిర్మలా రెడ్డి, లక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తర్వాత మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆమె వెంట శోభ, విజయ ఉన్నారు.

నవతెలంగాణ - నాగోల్



ఎల్బీనగర్‌లో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు మధుయాష్కీ గౌడ్ నేతృత్వంలో నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోల్ ఆశ్రయ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బద్రి, ఇంద్రాల రమేష్, డా.శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, బింగి రాంబాబు, మెట్టు సత్యనారాయణ భవానీ శంకర్, సర్వీ రాములు, సహదేవ్, పంగా గౌతం, కోత నవీన్, కె.రాఘవేందర్, ఎస్.రాఘవేందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాళ్ళగుడెం సంతోష శ్రీనివాస రెడ్డి, బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనవత్ బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్‌పేట్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, గట్టు బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆర్టీసీ మేడ్చల్ డిపోలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం



నవతెలంగాణ-మేడ్చల్

ఆర్టీసీ మేడ్చల్ డిపోలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అధికారులు శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లెక్చరర్ జె.సుమంగళి, బ్యాంక్ మేనేజర్ ఎస్ సువర్ణరాణి కేక్‌కట్ చేసి జెండా ఊపి ప్రారభించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎ.సుధాకర్, ఆర్ ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ బి.స్వాతి, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహలత, కౌన్సిలర్ చాప రాజు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకకు హాజరైన చామకూర గోపాల్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ నూతన గృహ ప్రవేశ వేడుకకు సీఎంఆర్ కళాశాల అధినేత చామకూర గోపాల్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. పాల్గొన్న వారిలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, ఎంపీపీ రజిత రాజమల్లా రెడ్డి, వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యనారాయణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, కౌన్సిలర్లు సాటే నరేందర్, జాకట దేవా, తుడుం గణేష్, సర్పంచ్ బాబు యాదవ్, ఉప సర్పంచ్ దేశం నారాయణ గౌడ్, వార్డు సభ్యులు వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక దినోత్సవం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్‌లోని ఆఫీసులో శనివారం అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు జయప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. దేశంలో అవినీతి విశృంకలమై, సమాజానికి రాచపుండుగా మారిందన్నారు. ఏ చిన్న పని కూడా అవినీతి లేకుండా జరగడం లేదన్నారు. పాలకులు అవినీతికి వ్యతిరేకంగా ఎన్ని మాట్లాడినా వారే దానిలో కూరుకుపోతున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలు అవినీతిని పెంచి పోషిస్తూ తమ లాభాలను పోగు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. సామాన్యులు చేసే తప్పునే బాగా ఎత్తి చూపించి వారని శిక్షించడం పరిపాటిగా మారిందని అన్నారు. అసలైన దోపిడీదారులైన కార్పొరేట్ శక్తులను రాజకీయ నాయకులు పెంచి పోషిస్తున్నారని తెలిపారు. ఈ చర్చలో రాజమల్లు, సిహెచ్ నాగేశ్వరరావు, సోమయ్య, నారాయణ శర్మ, ఆచార్యులు, శివన్నారాయణ, శ్రీమన్నారాయణ, కోమటి రవి, అబ్దుల్ రహీం, శివరామకృష్ణ, శారద తమ తమ అభిప్రాయాలను చెప్పారు. అనంతరం అవినీతి రహితంగా సమాజాన్ని నిర్మించడం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంతన్న



- కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్న మాటను సీఎం రేవంతన్న నిలబెట్టుకున్నారని, పదవి చేపట్టిన రెండ్రోజుల్లోనే హామీని అమలు చేయడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు మహిళలతో కలిసి సంబురాలు నిర్వహించారు. సోనియమ్మ జన్మదినం సందర్భంగా రేవంతన్న తీసుకున్న నిర్ణయానికి మహిళల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులతో..జవహర్‌నగర్‌లో ప్రగతి



- డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

నవతెలంగాణ-జవహర్‌నగర్

అభివృద్ధి పనులతో జవహర్ నగర్‌లో ప్రగతి కనిపిస్తోందని, అనతికాలంలోనే కార్పొరేషన్ రూపు రేఖలు పూర్తిగా మారిపోయాయని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం కార్పొరేషన్‌లోని 8వ డివిజన్ సంతోష్ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జవహర్ నగర్‌లో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు శరవేగంగా జరిగాయన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో కార్పొరేషన్‌కు మరిన్ని నిధులు తీసుకువచ్చి ఆదర్శవంతమైన నగరంలా తీర్చిదిద్దుతా మన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, వెంకటేష్ గౌడ్, చంద్రరావు, స్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈసీ నగర్ కాలనీలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు ఈ శిబిరంలో ఈఎస్ఆర్ హెల్త్ కేర్ వారి సహకారంతో 17 రకాల పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ చైర్మెన్ శరత్ సుదర్శి మాట్లాడుతూ.. సామాన్య ప్రజలు ఆర్థిక పరిస్థితులతో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. అనారోగ్యం బారిన పడ్డాక ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. అలా కాకుండా ముందే కొన్ని పరీక్షలు చేయించుకుంటే రాబోయే సమస్యలను ముందుగానే తెలుసుకోవచ్చని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రేరణ ఫౌండేషన్ ఇలాంటి హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తుందన్నారు. ప్రజలందరూ ఇలాంటి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 150 మంది రక్త పరీక్షలు చేయించుకున్నారు. భవిష్యత్‌లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు మరెన్నో పెట్టబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అరుణ, లలిత, శ్రీకాంత్, హుస్సేన్, శరత్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే మహిళలకు సముచిత న్యాయం

- కౌన్సిలర్ పంబల్ల సరితా రమేష్



నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు సముచిత న్యాయం జరిగిందని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ సరితారమేష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహాలక్ష్మీ పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం చాలా సంతోషం అన్నారు. నాగారం మున్సిపాలిటీ నుంచి రాంపల్లి మీదుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సులోని మహిళలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లతాకుమార్, పొట్ట విగ్నేషు, పంబల్ల బలరాం, సోమిరెడ్డి, షమీ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గౌతమ్
- ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్, అధికారుల ప్రయాణం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం జిల్లాలోని శామీర్‌పేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పథకంలో భాగంగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రస్తుతం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షలకు పెంచినట్టు తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వాస్పత్రులతో పాటు కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్‌లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించనుననట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి అదే బస్సులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి ప్రయాణించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు వయస్సుతో సంబంధం లేకుండా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్‌లలో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్ అందిస్తారని చెప్పారు. ఇది మహిళా సాధికారతకు దోహదపడడంతో పాటు ఆర్టీసీ బస్సులో ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రతి మహిళా ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

- ప్రజా సంక్షేమ పాలన మొదలైంది
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్
- ఉప్పల్ డిపోలో మహిళలకు ఉచిత బస్సు సర్వీసు ప్రారంభం



నవతెలంగాణ-బోడుప్పల్

ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని అమలు చేస్తామని, రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన మొదలైందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం ఉప్పల్ ఆర్టీసీ డిపో వద్ద ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సర్వీసుతో పాటు ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రెండు హామీలను అమలును ప్రారంభించారని పేర్కొన్నారు.

నియంత పాలనకు స్వస్తి..ప్రజా పాలన ప్రారంభం..

తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి రాష్ట్రంలో తొమ్మిదేండ్లు నియంత పాలన సాగిందని, ఇక నుంచి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్, పీర్జాదీగూడ కాంగ్రెస్ అధ్యక్షులు పోగుల నరసింహరెడ్డి, తుంగతుర్తి రవి, నాయకులు రాపోలు రాములు, కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ, పొద్దుటూరి శోభారాణి, గుర్రాల రమా, పులకండ్ల హేమలత, జంట కార్పొరేషన్ల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు జి.సమతాయాదవ్, శ్రీతల బద్రూనాయక్, శేరి సవితారెడ్డి, నాయకులు దానగళ్ల యాదగిరి, పులకండ్ల జంగారెడ్డి, తోటకూర రవీందర్ యాదవ్,దర్గా సుధాకర్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, చింతల నరసింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుంది



చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే మహిళలు రోజు వారి ప్రయాణానికి నెలకు సుమారు రూ.2వేలు ఖర్చు అవుతుంది. సీఎం రేవంత రెడ్డి మహిళల కోసం తీసుకున్న ఉచిత బస్సు ప్రయాణం నిర్ణయంతో మహిళలకు చాలా ఉపయోగప డుతుంది. మహిళ సంక్షేమం కోసం ఇంకా అమ లు చేస్తామని ఇచ్చిన హామీలు కూడా అమలు చేయాలి.

-అరుణ, ప్రయాణికురాలు, పీర్జాదీగూడ

మంత్రి పదవులన్నీ అగ్రవర్ణాలకే

- ఉదయపూర్ డిక్లరేషన్ ఉత్తదే
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఎం పదవితో పాటు కీలకమైన మంత్రి పదవులన్నీ అగ్రవర్ణాలకు కేటాయించారని, బీసీలకు నామమాత్రపు పదవులు అప్పగించి కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి మరోసారి బీసీలను మోసం చేశాదాన్ని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ఉదయపూర్ డిక్లరేషన్ ఉత్తదే అని మరోసారి నిరూపితమైందన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు అసెంబ్లీ స్థానాలను కేటాయింపుల్లో బీసీలకు ఇవ్వకుండా ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం ఉన్న బీసీలకు రెండు నామమాత్రపు మంత్రి పదవులు కట్టబెట్టి చేతుల దులుపుకుందన్నారు. రాష్ట్రంలో కులగణన, గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామన్నారు.

కైలాసగిరిలో డ్రయినేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని కైలాసగిరి కాలనీలో డ్రయినేజీ పైప్‌లైన్ ఓవర్ ఫ్లో వల్ల డ్రయినేజీ వాటర్ పైకి పొంగుతూ కాలనీలోకి రోడ్లపైకి వస్తుండడంతో కాలనీ వాసులు కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులతో కలిసి నూతన పైప్‌లైన్ పనులకు కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ చర్యలు చేపట్టారు. డ్రయినేజీలో నిల్వ ఉన్న నీటిని క్లీనింగ్ వాహనం (ఎయిర్ టెక్), సేవరేజ్ సిబ్బంది సహాయంతో తొలగించి పాత పైపుల స్థానంలో నూతన పైపులను ఏర్పాటు కోసం చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ వేణు గోపాల్, కాలనీ వాసులతో పాటు స్థానిక నాయకులు కత్తుల రాజ్ కుమార్, సెవరేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

- కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన మొదలైందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలోని ఉచిత బస్సు సౌకర్యాన్ని మేడ్చల్ ఆర్టీసీ డిపో వద్ద ప్రారంచిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సర్వీసుతో పాటు ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10లక్షలకు పెంచిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,కౌన్సిలర్లు చాప రాజు,మల్లేష్ గౌడ్, భవాని రాఘవేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు మహేష్, నాగరాజ్, గర్ధస్ నరేందర్, శంకర్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మేడ్చల్

బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు త్వరగా కోలుకోవాలని కోరుతూ మేడ్చల్ పట్టణంలోని శ్రీ సంతోషి మాతా,శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో కౌన్సిలర్ కాడే మహేష్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కాడే మహేష్ కురుమ మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌కు ఎర్రవల్లిలోని తన నివాసంలో ప్రమాదం జరిగి నగరంలోని యశోద ఆసుపత్రిలో తుంటి ఎముకకు విజయవంతంగా శస్త్ర చికిత్స చేసిన అనంతరం కోలుకుంటున్నారని తెలిపారు. అనునిత్యం పేద, బడుగు బలహీన వర్గాల కోసం తపించేవారని తెలంగాణ రాష్ట్రం సాధన కోసం తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టారని గుర్తుచేశారు. ప్రజలందరి ఆశీస్సులతో త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు కొడే నాగేందర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్, నాయకులు నాచారం మహేష్,కాడే వెంకటేష్, కాడే శ్రీశైలం, ఉద్దేమర్రి రాజు, విజయ్ కుమార్ చారి, సుప్రీత్ పాల్గొన్నారు.

కేసీఆర్ కోలుకోవాలని ఉప్పల్‌లో బీఆర్ఎస్ నేతల పూజలు

ఉప్పల్‌లో..

కేసీఆర్ త్వరగా కోలుకోవాలని శనివారం ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయంలో, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కేసీఆర్ పేరు మీద అర్చన చేసి వారు త్వరగా కోలుకోవాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గజ్జెల సత్యరాజ్ గౌడ్, యాదయ్య రవి, నాగు సత్యనారాయణ, బంటి, సతిష్, మధుచారి, శేఖర్ రెడ్డి, వెంకటేష్, కరుణాకర్ రెడ్డి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- పలు చోట్ల కాంగ్రెస్ నాయకులు కేక్ కటింగ్, స్వీట్ల పంపిణీ
- రక్తదాన శిబిరాలు ఏర్పాటు


మేడ్చల్‌లో..

నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ గాంధీ జన్మదిన వేడుకలు కీసర మండలంలో కాంగ్రెస్ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాగారం ,దమ్మాయిగూడ మున్సిపాలిటీలల్లో పెద్ద ఎత్తున్న సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, కాంగ్రెస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్, మాజీ జెడ్పీటీసీ ముప్పు రాంరెడ్డి, కౌన్సిలర్ లు హరిబాబు, ప్రియాంక అనిల్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఉప్పల్‌లో..

6 గ్యారంటీల అమలుపై సోనియా, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

ఉప్పల్‌లో..

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు, 6 గ్యారంటీల అమలుపై సోనియాగాంధీ, సీఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే నమ్మకం, నమ్మకం అంటేనే కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యమంలో బోరంపేట కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, ఈగ అంజన్న, తదితరులున్నారు.

సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మేడ్చల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు

మేడ్చల్‌లో..

రక్తదానం ప్రాణదానంతో సమానమని మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మున్సిపల్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పీ.ఆర్. లక్ష్మణ్, కే. అనీల్ కుమార్, పెగుడ శ్యాంకుమార్‌ల ఆధ్వర్యంలో మేడ్చల్ ఆర్టీసీ బస్ డిపోలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతరులు కలిసి 100 మంది రక్తదానం చేసినట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడం శుభపరిణామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు చాపరాజు, ఆర్.మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్యనారాయణ, నాయకులు బీపీటీ రాజు, నాగభూషణం, బండి శ్రీనివాస్ గౌడ్, పాషా, గర్ధస్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


కీసరలో కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మూడవసారి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడవసారి అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం కల్పించిన బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి, రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రమాణ స్వీకారం చేసిన మాధవరం



నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి కొలువుతీరుతున్న నూతన రాష్ట్ర ప్రభుత్వంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలందరితో కలిసి బీఆర్ఎస్ భవన్‌లో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి శాసనసభకు ర్యాలీగా అసెంబ్లీకి చేరుకొని మూడవసారి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలలో దేశంలో అగ్రగామిగా, తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో నూతన ప్రభుత్వం మరిన్ని పథకాలతో అభివృద్ధిలో ముందుకెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కోరారు.

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి చౌరస్తాలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు విచ్చేసి కేక్ కట్టింగ్ చేసి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జీడీ సత్యనారాయణ గౌడ్, జీవన్ రెడ్డి, బి కే శ్రీనివాస్, సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: తెలంగాణ రాష్ట్రంలోని మహిళలోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగద్గిరిగుట్ట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వన్నీర్ గణేష్ అన్నారు. ఎఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా శనివారం నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణం పథకం ప్రవేశ పెట్టడం ఎంతో శుభ పరిణామం అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్, జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల తోపాటు అన్ని వర్గాల ప్రజలను పథకాల పేరుతో మోసం చేసిందని విమర్శించారు. అనంతరం స్వీట్లు,పండ్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.నరేందర్ రెడ్డి, రవీందర్, పిల్లి అంజనేయులు, బుచ్చిరెడ్డి, మహిళ నాయకురాళ్లు హైమావతి, స్వాతి, నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో, మహిళలకు చీరల పంపిణీ చేశారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్,పాపిరెడ్డి నగర్ కాలనీ,ఆస్బెస్టాస్ కాలనీ,అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగరలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాల లో డివిజన్ నాయకులు,కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, డివిజన్ అధ్యక్షులు యాదగిరి, కాంటెస్టెడ కార్పొరేటర్ కల్పన ఏకాంత్ గౌడ్, శిరీష సత్తూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను కుత్బుల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కే.పి.విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు, శ్రీ.కె.యం. ప్రతాప్ విచ్చేసి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ...సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఈ దేశానికి మరింత సేవ చేయడానికి, శ్రీమతి సోనియా గాంధీకి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాబక్ష, బిజిలి కృష్ణ, గరిగే రమేష్, మహమ్మద్ పాషా, బాబుమియా, మహమ్మద్ ఖాన్, గౌస్, పాల్గొన్నారు.



కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77 వ జన్మదిన వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి నిండు నూరేండ్లు జీవించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. ఈ రోజు ప్రజలకు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. సోనియాగాంధీకీ కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో, వివిధ డివిజన్‌లో జన్మదిన వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్‌లో బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌తో కలిసి కేక్ కట్ చేసి ఉచితంగా నేత్ర వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ కార్యకరములో నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, గొట్టేముక్కల వెంకటేశ్వరావు, లక్ష్మణ్, టీపీసీసీ కార్యదర్శి నేతి శ్యామ్ సుంధర్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, పుష్పరెడ్డి, శేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.



నేరేడ్ మెట్ : ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. రుక్మిణి ఎంక్లేవ్ రైల్వే గేటు సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సతీమణి మైనంపల్లి వాణి హాజరయ్యారు. నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ కేకు కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎందరో విద్యార్థుల ఆత్మబలిదానాలు చూసి చలించిన సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. తెలంగాణ తల్లి సోనియాగాంధీ కి రాష్ట్ర ప్రజలు,ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు, తెలంగాణ ఉద్యమకారుడు పుట్నాల కృష్ణ, కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, నరసింహన్, ముత్యాలు, అంజి, తదితరులు పాల్గొన్నారు.



మచ్చ బొల్లారం డివిజన్‌లో...

తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం మచ్చ బొల్లారం డివిజన్‌లో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, సీనియర్ నాయకుడు ఎస్.కె అప్సర్ బొబ్బిలి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య కార్పొరేటర్ కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా రెండు గ్యారెంటీలను అమలు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వేష్ యాదవ్, కొమ్ము రాజయ్య, షేక్ గౌస్, నవీన్, దేవేందర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్ మెట్: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం వినాయక నగర్ డివిజన్ పరిధిలోని జే కే కాలనీలో ఆ పార్టీ నాయకుడు ధర్మేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, అద్దంకి దయాకర్ హాజరై కేక్ కటింగ్ చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్, సతీష్ కుమార్, గుండా నిరంజన్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, బాలరాజు యా దవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, లత తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్ : తెలంగాణ కల సాకారం చేసిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి, కెక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు , కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వాలు అవినీతిని నిర్మూలించే దిశగా పని చేయాలి

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో 2కే వాక్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వాలు అవినీతిని నిర్మూలించే దిశగా పని చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. డిసెంబర్ 9 ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కేబీఆర్ పార్కులో అవినీతి నిర్మూలిద్దామని, అవినీతికి వ్యతిరేకంగా నడక అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ అడిషనల్ చీఫ్ సెక్రెటరీ అండ్ తెలంగాణ రెడ్ క్రాస్ చైర్మెన్ అజయ్ మిశ్రా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రం, దేశాన్నే కాదు, ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్య అవినీతి అన్నారు. ఈ అవినీతిని నిర్మూలించాలనే అంశంతో ఐక్యరాజ్య సమితిలో 2003లో ప్రపంచంలోని అన్ని దేశాలు చర్చించి పలు తీర్మానాలు చేసినట్టు గుర్తు చేశారు. ఆ చర్చల్లో భాగంగానే డిసెంబర్ 9న ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో టీఎస్పీఎస్సీలో జరిగిన కొన్ని తప్పిదాలు ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని మార్చాయన్నారు. యువత భాగస్వామ్యం కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థలు మరింతగా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో నూతన బాధ్యతలు చేపట్టిన కొత్త ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అవినీతి రహిత సమాజాన్ని అందించే దిశగా కృషి చేయాలన్నారు. సమాచారహక్కు చట్టంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ ఈ రోజు విచ్చలవిడిగా పెరిగిపోతున్న అవినీతికి ప్రధానకారణం రాజకీయ వ్యవస్థనే అన్నారు. రాజకీయ నాయకులు తన పదవీ ప్రమాణస్వీకారంలో ధర్మం, న్యాయం గురించి మాట్లాడుతారు కానీ ఆచరణలో లోపాలు ఎక్కువగా ఉంటాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏండ్లు అయినా దేశం, రాష్ట్రంలో ఇంకా ఒకరికొకరు తిట్టుకుంటూనే ఉన్నారన్నారు. దేశంలో ఉన్న అధికారపక్షం, ప్రతి పక్షం ఒకరికొకరు కలుపుకు పోయి, ప్రజల అభివదిద్దకి అవసరమయ్యే శాసనాలు చేయాలన్నారు. ప్రజలను నిత్యం కలుస్తూ వారి సమస్యలను పరిష్కరించినప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు 'బీ హానెస్ట్ ఫైట్ కరెప్షన్.. పొలిటీషియన్స్ థింక్ నెక్ట్స్ ఎలక్షన్స్ స్టేట్‌మెన్ థింక్ నెక్స్ట్ జెనరేషన్.. ఫైట్ కరెప్షన్ అండ్ ఎర్స్ కరెప్షన్.. కరెప్షన్ ఈజ్ లైక్ ఏ క్యాన్సర్' అంటూ స్లోగన్స్ స్లోగన్స్ ఇస్తూ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, మీడియా కార్యదర్శి జి.జయరాం, కార్యవర్గ బందం మారియా అంతోని, డాక్టర్ ప్రతిభాలక్ష్మి, డాక్టర్ నూరిపరి, సంతోషిణి, కొన్నె దేవేందర్, బత్తిని రాజేశ్, వరికుప్పల గంగాధర్, కొమటి రమేశ్‌బాబు, మూడావత్ రమేష్ నాయక్, శ్రీలేఖ, ఈశ్వర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేసిన అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత బాధ్యతతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. తెలంగాణ శాసనసభలో శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడిగా మూడో సారి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఏంతగానో రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గ ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నా దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.

'బెదిరింపులకు గురి చేశారనే ఆరోపణలు అవాస్తవం'



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మైనంపల్లి అనుచరులు తమను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇటీవల బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం నేరేడ్ మేట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ మల్లన్న స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, వాటిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. మల్కాజిగిరి నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక వారు చేస్తున్న ఆరోపణలే అన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఫ్రీ బస్సులను నడుపుతుండటంతో నేరేడ్‌మెట్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ బస్సులకు స్వాగతం పలికి, డ్రైవర్, కండక్టర్, ప్రయాణీకులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్ఆర్ ప్రసాద్, బిబ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నాయకులు చెన్నారెడ్డి, మోతే సాయికుమార్, ఇందిరా చంద్ర శేఖర్, బి కే శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కోలుకోవాలని ప్రత్యేక పూజలు



- మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బాగుండాలని, కూకట్‌పల్లి రామాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన కేసీఆర్, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడంలో చాలా కృషి చేశారని తెలిపారు. అలాంటి నాయకుడు కేసీఆర్ అనుకోకుండా కాలు విరగడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కూకట్‌పల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్య నారాయణ, తులసి రావు డివిజన్ అధ్యక్షులు సంతోష్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భట్రాజు సంఘం వనభోజన మహోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భట్రాజు సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కార్తీక మాస చివరి ఆదివారం సందర్భంగా "20 వ వార్షిక వనభోజనంహెూత్సవ వేడుకలు" కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల టోపాజ్ పరిశ్రమ సమీపంలో గల శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా, కుత్బుల్లాపూర్ శాఖల అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, తంగేళ్ల రాధాకృష్ణ భట్,లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తోపాటు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. వివాహ పరిచయ వేదిక, తో పాటు పలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల భట్రాజు కుల బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఉత్తమ పీడీ మాస్టర్‌గా పరంపోగు కిరణ్ కుమార్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ ప్రాంతానికి చెందిన పరంపోగు కిరణ్ కుమార్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి ఉత్తమ (పీడీ) ఫిజికల్ డైరెక్టర్ మాస్టర్‌గా అవార్డు కైవసం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం ఏపీ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధులు కిరణ్ కుమార్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రతిభ, కృషికి తగ్గ ఫలితం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని కష్టపడితే ఏ రంగంలోనైనా కలలు సాకారం అవుతాయన్నారు. గతంలో నగరంలోని నలంద జూనియర్ కళాశాలలో గత 8 సంవత్సరాలుగా పీడీ మాస్టర్‌గా విధులు నిర్వర్తించానని తెలిపారు. విద్యార్థులకు పలు క్రీడల్లో శిక్షణ ఇచ్చి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడ పోటీల్లో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఎంతోమంది నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఐడిపీఎల్ సమీపంలోని నవజ్యోతి పాఠశాలలో పీడీ మాస్టర్‌గా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నానన్నారు. భవిష్యత్తులో కూడా ఎంతో మంది విద్యార్థులను అద్భుత క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. జనవరి 4 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా, కర్నూల్ స్టేడియంలో జరిగే ఫంక్షన్‌లో తనకు అవార్డు ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు.

యోగాసనలో శ్రీకృష్ణకు బంగారు పతకం

- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

జాతీయ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో సౌత్ 1 జోన్‌తో పోటీపడి బంగారు పతకాన్ని గెలుచుకున్న శ్రీకృష్ణకు శనివారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అభినందించారు. హెచ్ఏఎల్ సెకండరీ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న బాలానగర్ డివిజన్‌లోని నవజీవన్ నగర్ నివాసి శ్రీకృష్ణ తమిళనాడులోని విల్వకులం అక్షర విద్యా మందిర్‌లో జోన్‌ల వారీగా సీబీఎస్ఈ స్కూల్ గేమ్స్‌లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి 1వ స్థానంలో నిలిచాడు. అతను ఘజియాబాద్‌లో జరిగిన సీబీఎస్ఈ జాతీయ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో సౌత్ 1 జోన్‌కు ప్రాతినిధ్యం వహించడానికి అర్హత పొందాడని, భారతదేశం అంతటా 9 జోన్‌లతో పోటీపడి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. శ్రీ కృష్ణ తన యోగా మాస్టర్ నుంచి నిరంతర అంకిత భావం, అభ్యాసం, మార్గదర్శకత్వం, శిక్షణతో దీనిని సాధించాడు. సాధించిన పతాకాలతో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కలిశారు. దీనికి కార్పొరేటర్ శ్రీకృష్ణ ను శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. మాస్టర్ పి.సూర్య ప్రకాష్, తండ్రి కె.రజని కుమార్, తల్లి సాయి భారతి బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు సులోచన రెడ్డి, కె.కవిత, నవజీవన్ నగర్ అధ్యక్షులు, అరుణ్ కుమార్ ఉన్నారు.

కాంగ్రెస్ చెప్పిందే చేస్తుంది

- ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారంటీలను అమలుపరిచాం
- కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం



నవతెలంగాణ-బాలానగర్

ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి నియోజక వర్గంలో బాలానగర్, ఓల్డ్ బోయిన్ పల్లి, ఫతేనగర్ డివిజన్ లలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, పీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సోనియా గాంధీ 60 ఏండ్ల తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి ఆమె పుట్టిన రోజున రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన సోనియా గాంధీ తెలంగాణ దేవత అన్నారు. మహాలక్ష్మి పథకం మహిళా సాధికారత దిశగా తొలి అడుగు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని తెలిపారు. చేయూత పథకం ద్వారా ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ. 10 లక్షల వైద్య సాయం,పేద ప్రజలకు చేయూతగా ఉచిత కార్పొరేట్ వైద్యం అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పి.నాగి రెడ్డి, తుము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మేకల రమేష్, సత్యనారాయణగౌడ్, మధుగౌడ్, మల్లికార్జున్ యాదవ్, కుక్కల రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ స్కూల్ స్కేటింగ్ కాంపిటేషన్

- సత్ గ్యాన్ హై స్కూల్ విద్యార్థుల జయకేతనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఫస్ట్ మెగా స్కేటింగ్ అకాడమీ అయ్యప్ప సొసైటీ, మాదాపూర్ వారు నిర్వహించిన ఇంటర్ స్కూల్ స్కేటింగ్ కాంపిటీషన్లో సత్ గ్యాన్ హై స్కూల్ వెంకటేశ్వర్ నగర్ విద్యార్థులు అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. 8-10వయస్సు 300మీటర్స్ విభాగంలో (1) మాస్టర్ వి.సాయి పవన్ మొదటి స్థానం మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్(2)మాస్టర్ ఎస్.వెంకట సాయి అప్రిషియేషన్ సర్టిఫికెట్ అందుకున్నారు. 10-12వయస్సు 500 మీటర్స్ విభాగంలో (1)మాస్టర్ జి.దినేష్,(2)మాస్టర్ ఆర్యన్ రాహుల్ బుతాలే ఇద్దరు మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్,(1)మాస్టర్ కే సౌమిత్ రెండో స్థానం నుంచి సిల్వర్ మెడల్ (1)షేక్ ముస్తఫా(2) ఎస్ మోహిత్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. 12-14వయస్సు 500 మీటర్స్ విభాగంలో (1)మాస్టర్ ఎస్ మోహన్, (2)మాస్టర్ షేక్ ముబారక్,(3)మాస్టర్ జి.హితేష్ కుమార్ రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్స్,(1) మాస్టర్ బి జయంత్(2) మాస్టర్ ఏ.చరణ్ కుమార్(3) మాస్టర్ జి మనోజ్ కుమార్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటినుండి అన్ని రకాల పోటీలలో పాల్గొని తమకు తామే సాటి అని నిరూపించుకుని ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని సూచించారు.



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ గ్రీన్ గోల్డ్ అపార్ట్మెంట్లో రాజు గురు స్వామి లక్ష్మిల ఆధ్వర్యంలో అయ్యప్ప పూజ కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్ సంతోష్ రాందాస్, సిరిగిరి రాజు, రామచందర్ పాల్గొన్నారు.
నవతెలంగాణ-మల్కాజిగిరి

సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాధ్యమైంది

- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌గౌడ్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఆర్ట్స్ కాలేజ్ వద్ద టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌గౌడ్ ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ గ్యారంటీ స్కీమ్ లు తెలంగాణ దశ దిశ మారుతుందని రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో నిరుద్యోగుల, రైతుల జీవితాలలో వెలుగులు చూడాలనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన అన్నారు. ఈకార్యక్రమంలో ఓయూ ప్రెసిడెంట్ మెడ శ్రీను, తెలంగాణ ఉద్యమ కారిణి, డా. రేష్మ, టీపీసీసీ అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్ రెడ్డి సోనియా గాంధీ బర్త్ డే వేడుకల్లో పాల్గొన్నారు.

మంత్రుల నియామకం హర్షణీయం



నవతెలంగాణ-ఓయు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగా ఖమ్మం జిల్లాకు పెద్దపీట వేసి ముగ్గురు మంత్రులను కేటాయించిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ప్రియాంక గాంధీకి ఓయూ జేఏసీ నేత కె.వెం కట్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం జిల్లాను, యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపి ంచాలని కోరుతు న్నట్లు ఆయన వెల్లడిం చారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా వాసిగా భట్టి విక్రమార్క (ఆర్థిక,ఇంధనశాఖ)కి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి(వ్యవసాయం, చేనేతశాఖ) కి,తుమ్మల నాగేశ్వరావు(రెవిన్యూ,గృహనిర్మాణం, సమాచారశాఖ)కి ఓయూ జాక్ కాంపాటి వెంకట్ కృతజ్ఞతలు తెలియజేశారు.

గిరిజన ఆశ్రమం పాఠశాలలో ప్రారంభమైన జోనల్ క్రీడలు

- క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు : బోర్డ్ సీఈవో మధుకర్‌నాయక్



నవతెలంగాణ కంటోన్మెంట్

క్రీడాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ తెలియజేశారు. శని వారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బోయినపల్లి కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్‌లో తెలం గాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు సంబంధించిన 9 జిల్లా జోనల్ లెవల్ కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, చెస్, క్యారంబోర్డు, టెన్నికాయిట్‌లను బాల బాలికల ఆటల పోటీలు అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మెన్, తెలంగాణ ఫిస్ట్ బాల్ అసోసి యేషన్ ఛైర్మెన్ జంపన్న ప్రతాప్‌లు ముఖ్య అథిలుగా హాజరై ఈ క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాకు చెందిన క్రీడాకారులు నిర్వ హించిన మార్చ్‌ఫస్ట్ ద్వారా ముఖ్య అతిధులు క్రీడా గౌరవ వందనాన్ని స్వీకరించారు. బాలికలకు చేసిన లంబాడీనృత్యాలు అందరిని విశేషంగా ఆకర్షించి మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మధుకర్ నాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని, యువతలో స్నేహ భావాన్ని పెం చుతాయన్నారు. యువత మత్తుపదా ర్థా లకు దూరంగా ఉంటూ క్రీడల్లో పాలుపంచుకోవాలని సూచించారు. రాబోయే రోజులలో కంటోన్మెంట్ ప్రాంతంలోని క్రిడా ప్రాంగణాలు పైన ప్రత్యేక సారించి జా తీయ స్థాయిస్థే గ్రౌండ్‌లుగా తీర్చిదిద్దుతామని, అందుకోసం తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ క్రీడలు సోమవారం ఉదయం ముగియనునట్లు క్రీడాకారులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు ఏర్పాట్లు చేసినట్లు తెలంగాణ గిరి జన శాఖ డిప్యూటీ డైరెక్టర్ సంధ్యారాణి తెలిపారు. కార్య క్రమంలో గిరిజన శాఖ క్రిడా స్పోర్ట్స్ అధికారిని జ్యోతి, పాలూరు క్రీడాప్రతినిధులు, పలువురు కోచ్‌లు పాల్గొన్నారు.

బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ ప్రారంభం

"బ్లడ్ క్యాన్సర్ల"ను జయించడానికి ఈ సెంటర్‌ను ప్రారంభించాం : యశోద ఆస్పత్రి నిర్వాహకులు



నవతెలంగాణ-బేగంపేట

క్యాన్సర్ చికిత్స చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందు బాటులోకి తెచ్చిన హైదరాబాద్ హైటెక్‌సిటీలోని యశోద ఆస్పత్రిలో ఇప్పుడు భారతదేశంలో ఒక అతి పెద్ద, అత్యంత అధునాతన ప్రపంచస్థాయి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ (ఎముక మజ్జ మార్పిడి) సెంటర్‌ను ప్రారంభించింది. రక్త క్యా న్సర్, హెమటోలాజిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు.. ఇది రక్తం, ఎముక మజ్జ లేదా శోషరస వ్యవస్థను ప్రభా వితం చేసే ఒక రకమైన క్యాన్సర్. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల రక్త క్యాన్సర్లను మాత్రమే కాకుండా, అప్లాస్టిక్ అనీమియా, ఇమ్యునో డెఫిషియెన్సీ డిజార్డర్స్, జెనెటిక్, మెటబాలిక్ డిజార్డర్స్, ఆటో ఇమ్యూన్ డయోడర్స్ వంటి క్యాన్సర్ కాని రక్త రుగ్మతలకు కూడా ఒకే దగ్గర చికిత్స అందించగల ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలతో అత్యాధునిక బోన్ మ్యారో అండ్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంట్ సెంటర్‌ను పద్మశ్రీ, ప్రొఫెసర్ డాక్టర్. మమెన్ చాందీ, కలకత్తా టాటా మెడికల్ సెంటర్ డైరెక్టర్,, ప్రొఫెసర్ డాక్టర్. నవీన్ ఖత్రీ, నవీ ముంబై అట్రెక్ట్ హాస్పిటల్ డిప్యూటీ డైరెక్టర్ శనివారం ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి పద్మశ్రీ, ప్రొఫెసర్ డాక్టర్. మమెన్ చాందీ మాట్లాడుతూ మానవాళిని పట్టి పీడిస్తున్న అనారోగ్య సమస్యలలో రక్త సంబంధిత క్యాన్సర్లు ప్రధానమైనవి... నానాటికి పెరిగిపోతున్న రక్త సంబంధిత క్యాన్సర్లు, రక్త రుగ్మతలు భారతదేశంలో సంవత్సరానికి 80,000 కొత్త రక్త క్యాన్సర్లు నిర్ధారణ అవుతున్నాయని గణాంకాలు చెప్తున్నాయి. క్యాన్సర్ చికిత్సలో భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ ప్రపంచ స్థాయి బోన్ మ్యారో అండ్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంట్ సెంటర్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో గర్వకారణం అని యశోద హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.యశోద హాస్పిటల్స్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి మాట్లాడుతూ.. బ్లడ్ క్యాన్సర్‌పై పూర్తి అవగాహన అవసరం, బ్లడ్ క్యాన్సర్‌లు పూర్తిగా నయం కావడమే కాకుండా బ్లడ్ క్యాన్సర్ రోగులు కూడా విజయవంతమైన చికిత్స తర్వాత పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు అనే వాస్తవాన్ని నొక్కిచెప్పేందుకు ఈ సెంటర్ ఒక నిజమైన ఉదాహరణ అని తెలిపారు. డాక్టర్. గణేష్ జైషెట్వార్ మాట్లాడుతూ ప్రతీ 7 సెకన్లకు ఒక కొత్త రక్త క్యాన్సర్ నిర్ధారణ అవుతుందని, ప్రతీ 20 సెకన్లకు, భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్‌తో ఎవరో ఒకరు మరణిస్తు న్నారన్నారు. ఇప్పుడు వచ్చే మెజారిటీ బ్లడ్ క్యాన్సర్‌లు ఆధునిక కీమోథెరపీ, ఇమ్యు నోథెరపీ, బోన్ మ్యారో అండ్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంట్ వంటి అత్యంత అధునాతన చికిత్సా ఎంపికలతో నయం చేయవచ్చు అని చెప్పారు. వాస్తవానికి, ఈ చికిత్సలు గత కొన్ని దశాబ్దాలుగా అందుబాటులో ఉన్నాయని, కానీ ఇప్పుడు మరింత ప్రభావవంతంగా మారాయని చెప్పారు. దీనికి సీఏఆర్-టీ కణాలు వంటి తాజా ఇమ్యునోథెరపీలు తోడ వడమే ఇందుకు కారణమన్నారు. ఈ అత్యాధునిక టార్గెటెడ్ థెరపీలు, ఇమ్యునోథెరపీల ద్వారా పక్కనున్న ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయకుండా కేవలం రక్త క్యాన్సర్ కణాలను ఎంపిక చేసి చంపుతాయని, తద్వారా కొన్ని రకాల రక్త క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా మరింత విజయం సాధించడంలో సహాయపడుతున్నాయని తెలిపారు. ఎముక మజ్జ మార్పిడి అద్భుతమైన మెరుగుదలలను చూసింది మరియు ఇప్పుడు కేవలం పాటినెట్స్‌లో కూడా రక్త క్యాన్సర్‌లను సురక్షితంగా నయం చేయడానికి వీలవుతుందని తెలియజేశారు.

జేబీఎస్‌లో మహిళలకు బస్సు సౌకర్యం ప్రారంభం

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న నార్త్ జోన్ డీసీపీ చందనాదీప్తి



నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ రాష్ట్రంలో ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం హర్షించదగినదని నార్త్ జోన్ డీసీపీ చందన దీప్తి అన్నారు. శనివారం ఆమె జూబ్లీ బస్టాండ్‌లోని మూడో నెంబర్ ప్లాట్‌ఫాం నుంచి యాదగిరిగుట్టకి వెళ్లే బస్సును ప్రారంభిం చారు. ప్రారంభానికి ముందే మహిళలు బస్సు లోపలికి కూర్చుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మర్రి అమ రేందర్‌రెడ్డి, ఆర్టీసీ అధికారులు రవీందర్ నాయక్ యశస్విని డిపో మేనేజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్త్ జోన్ డీసీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం వల్ల మహిళలకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని, మహిళలు అందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

ఉచిత ప్రయాణం చాలా సంతోషంగా ఉంది





- కాలేజీ విద్యార్థులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఒకటి రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం హర్షణీయం అని పలువురు స్థానిక ప్రజలు తెలిపారు. దీనిలో భాగంగా శనివారం మైత్రివనం నుంచి రహమత్ నగర్ వరకు సికింద్రాబాద్ నుండి బోరబండ వెళ్లే బస్సులో, ఇంటర్మీడియట్ చదు వుతున్న జ్యోతి,రజిత అనే ఇద్దరు విద్యార్థినులు ప్రయాణిం చారు. అనంతరం ఉచిత ప్రయాణం గురించి వారిని అడ గగా ఉచిత ప్రయాణం చాలా సంతోషంగా ఉందని, రహ మత్ నగర్ బస్టాండ్‌లో మీడియాకు తెలిపారు. స్టూడెంట్ పాసులు కూడా విపరీ తంగా పెం చారన్నారు. అనుకున్న ట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 9 డిసెంబర్ సోని యాగాంధీ పుట్టినరోజు సందర్భంగా, శనివారం మధ్యా హ్నం రెండు గంటల నుంచి ఉచితంగా ప్ర యాణిం చామని, కాలేజ్ నుండి ఉచితంగా ఇంటికి చేరామన్నారు. బస్సులలో ఎలాంటి ఐడీకార్డులుగా గాని గుర్తింపు కార్డు గాని కండక్టర్లు అడగలేదని, వారం పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఐడీ కార్డులు చూయించకుండా టీఎస్‌ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయవచ్చని తెలిపార న్నారు.బస్సులలో ఉచిత ప్రయాణం మహిళలకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

- టికెట్ లేకుండా ఒకే ఇంట్లో ముగ్గురి ప్రయాణం

ఉచిత బస్సు ప్రయాణం చాలా సంతోషంగా ఉందని జూబ్లీహిల్స్ పరిధిలో ఓ మహిళ తన ఆనందాన్ని వ్యక్తి చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖైరతాబాద్ నుంచి రహమత్ నగర్ వచ్చామని తల్లి ఇద్దరు కుమార్తెలు ముగ్గురికి వచ్చి వెళ్లేందుకు సుమారుగా 180 అవు తాయని, శనివారం రెండు గంటల తర్వాత బస్సులో ఫ్రీగా నే వెళ్లి వచ్చామని, మాకు 180 రూపాయలు మిగిలాయని చాలా సంతోషంగా ఉందని, తల్లి అనసూయ,రాణి , దేవి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, గత సంవత్సరం నుండి తెలంగాణ ఆర్టీసీ బస్సులలో మి నిమం టికెట్ 5 రూపాయల నుండి, 6 నెలల్లో మినిమం టికెట్ 15 రూపాయలు చేశారని, అది రెండు స్టేజీలకు మాత్రమే ఉపయోగపడుతుందని, మూడో స్టేజ్ లో దిగితే 25 రూపాయలు చెల్లించాలని, ఈ విధంగా బస్సు చార్జీలు పెంచుతుంటే కెసిఆర్, కేటీఆర్, మంత్రులు ఎవరు కూడా పట్టించుకోలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వా నికి తగిన శాస్తి జరిగిందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఏఐటీయూసీ కాప్రా సమితి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి శుభాకాంక్షలు



నవతెలంగాణ-కాప్రా

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిచిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును ఏఐటీయూసీ కాప్రా సమితి సభ్యులు కోరారు. శనివారం కూనంనేనికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల సాయిలు మాట్లాడుతూ..సీపీఐ, ఏఐటీయూసీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వ గెలుపులో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రచారంలో పాల్గొని విస్తృతంగా పని చేశారని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, కార్మికులకు ఇండ్ల కేటాయింపులలో న్యాయం చేయాలనే తదితర అంశాలపై సీపీఐ శాసనసభ సభ్యులు కూనంనేని కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరి ష్కరించాలని కోరినట్లు తెలిపారు.

నాణ్యమైన వస్త్రాలకు భారతీయ సిల్క్ గ్యాలరీ నిలయం

-శైలజా రామయ్యార్ (ఐఏఎస్)



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇండియన్ సిల్క్ గ్యాలరీ నాణ్యమైన వస్త్రాలను వేదికని, ఇక్కడి సిల్క్, కాటన్ చీరలు చాలా ప్రత్యేకమైనవని తెలంగాణ పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ అన్నారు. శనివారం శ్రీనగరాకాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటు చేసిన ఇండియన్ సిల్క్ గ్యాలరీ చేనేత ఎగ్జిబిషన్‌కు ఆమె అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలకు చీరలంటే అమితమైన ప్రేమ అని, కానీ నాణ్యమైనవి నేటి కాలంలో అరుదన్నారు. కానీ ఇక్కడ చాలా ప్రత్యేక మైన చీరలు లభిస్తాయన్నారు. నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80స్టాల్స్‌లో ఏర్పాటుచేశామని తెలిపారు. చెందేరి, ఇక్కత్, బెనారస్, కొలకతాకు చెందిన విభిన్నమైన అరుదైన చీరలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 14వరకూ ఈ ఎగ్జిబిషన్ ఉదయం 10 నుంచి రాత్రి 9 వరకూ వినియోగదారులకు అందు బాటులో ఉంటుందని చెప్పారు.

ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ బోయినపల్లి చౌరస్తాలో కాం గ్రెస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాజేందర్ యూత్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ కిషోర్‌లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.కుకట్పల్లిఅసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరూ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఆయన మా ట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిం చిందని, ఆ విధంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దం డుగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బాపూజీ నగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుడు మారుతి బల్వంత్‌రెడ్డి శ్రీనివాస్, సదానంద్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ మదన్ పిల్లి



నవతెలంగాణ-బేగంపేట

జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ మదన్ పిల్లి నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంపత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు ఐలినేని శ్రీని వాసరావులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాంగో పాల్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ప్రకాష్ మదన్‌పిల్లి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రజలకు చేకూరిన హక్కు లను పరిరక్షించే విధంగా నిబద్ధతతో ముందుకు సాగుతానన్నారు. రాష్ట్రంలో పౌరుల హక్కులకు భంగం కలిగితే చూస్తూ ఊరుకోబోమని ఉల్లంగులనుపై చట్టపరమైన చర్యలకు సిఫారసు చేస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాతీయ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు, రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను ఆదివాసీ ఉద్యోగుల సంఘం సభ్యులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని సీఏం అండ్ హెచ్‌వో డాక్టర్ పద్మజ ఘనంగా సన్మానించారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుక



నవతెలంగాణ-ఓయూ

సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఓయూ శనివారం ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో పలువురు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేగురి ఉదయ్ మాలిక లింగస్వామి మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉద్యమాల పురిగడ్డ ఆర్ట్స్ కాలేజ్ ఆవ రణ లో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ బూర శ్రీనివాస్ గౌడ్ నరేందర్ నాయక్ చింపాల రాజేష్ పాల్గొన్నారు.

అదం సంతోష్ ఆధ్వర్యంలో



సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా శనివారం సీతాఫల్మండి చౌరస్తాలో ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండల్, సందీప్ రాజ్, చక్రం, బబ్లు, అనిల్ కుమార్, షకీల్ ఖాన్, వాయిదుద్దీన్, తుమ్మరాజు, కార్తీక్, ప్రతాప్, జలాల్, చారి, కృష్ణ, పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆరు గ్యారంటీలలో మొదటిది మహి ళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం వంటి మొదటి గ్యారంటీని శనివారం ప్రారంభించి నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండవ గ్యారంటీ రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా కింద పది లక్షల వరకు ఉచిత వైద్యం, రాష్ట్ర ప్రజల ందరికీ సోనియా పుట్టినరోజు కానుకగా ఈ రెండు గ్యారంటీలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రియోపాయిం ట్(అడ్డగుట్ట డివిజన్‌లో) కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆడం సృజన్ కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ గణేష్, రాజు, సంతోష్, హరి, మూర్తి, దర్శన్, అమీర్ పాల్గొన్నారు.

ఉద్యమకారునికి సమన్యాయం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

డాక్టర్ పిడమర్తి రవి

ప్రజల తెలంగాణలో ప్రతి ఉద్యమకారునికి సమన్యాయం చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, అందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి డాక్టర్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. సోనియాగాంధీ 77వ జయంతి ఉత్సవాలను శనివారం ఓయూలో టీఎస్ ఓయు జేఏసీ నాయకులు రహీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక ఛైర్మెన్, తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి పాల్గొని మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించి ప్రతి ఉద్య మకారానికి 250 గజాల ఇంటి స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించడానికి స్వాగతి స్తున్నామని, అందుకు సంబంధించిన గైడ్‌లైన్లు విడుదల కావడం ఆనందదాయకమని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు తీవ్రంగా అన్యాయం జరిగిం దని, అది దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సముచితస్థానం కల్పించే విధంగా తొలి అడుగు పడిందన్నారు. ఓయూ నూతన వసతి గృహాల నిర్మాణం కోసం యూనివర్సిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొమ్మెర స్టాలిన్, గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు చందర్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు కాంపాటి వెంకట్, కవిత, మాదిగ జేఏసీ నాయకులు జోగు గణేష్ ,నక్క మహేష్, పాల్గొన్నారు



తార్నాకలో అన్నదానం



కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా తార్నాక డివిజన్లో కాంగ్రెస్ నాయకుడు అమర్నాథ్ గౌడ్, ఆదం సంతోష్ ఆధ్వర్యంలోజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. కేకులు కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదం సంతోష్ మాట్లాడుతూ సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాం గ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.

నరసింహ ఆధ్వర్యంలోచీరెలా పంపిణీ



సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా ఓయూ వలిగొండ నరసింహ, నల్లా లతావిశ్వజన్,ఎన్ పద్మ యాదవ కొండారెడ్డిపల్లిశేఖర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని మహిళా వర్కర్స్‌కి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ నాయకులు తేజావత్ వెంకట్ నాయక్, ఈరెంటి విజయ్ మాదిగ రవితేజ ,ఈశ్వర్ లాల్, విజయ్ నాయక్ ,కరణ్ , నగేష్, మోహన్ నాయక్. భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

హాలవత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో



కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు హలావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఓయూలో ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యలు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చుకుంటూ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యాన్ని అందించడానికి కాంగ్రెస్ పార్టీ, నాయకులుగా మేమందరం కష్టపడి పనిచేసి ప్రజల సమస్యలు డిమాండ్లు తీర్చడంలో ప్రజాక్షేత్రంలో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హలవత్ మోహన్ నాయక్ మాట్లాడారు. మోహన్ నాయక్, కొర్ర ఈశ్వర్ లాల్, ఎన్ ఎస్‌ఈఐ రాష్ట్ర కార్యదర్శి తేజావత్ వెంకట్ ,డా.బాలు నాయక్, ఇంజనీరింగ్ స్కాలర్ రవీందర్ నాయక్, చంద్రశేఖర్ , బాబు నాయక్, బాలాజీ, విజయ్, పాల్గొన్నారు.

నేడు ఉచిత ఆక్యుపెంచర్ ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం(నేడు) ఉచిత ఆక్యుపంక్చర్ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నారు. ఆక్యుపెంచరిస్ట్ హెచ్‌ఆర్. జనార్ధన్ కాపర్తి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరగనుంది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి ప్రమాణం





ఉప్పల్ నియోజకవర్గం ఎ మ్మెల్యే గా శనివారం బండారి లక్ష్మారెడ్డి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చిలకనగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు లిగుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-ఉప్పల్

పశుసంవర్ధక శాఖలో ఫైల్స్ మాయంపై కేసు







నవతెలంగాణ-సిటీబ్యూరో

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ ఆఫీస్‌లో ఫైల్స్ మాయమయ్యాయి. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ పశుసంవర్ధక శాఖలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఎం.లక్ష్మయ్య ఫిర్యాదుతో ఓఎస్‌డీ కళ్యాణ్, కంప్యూటర్ ఆపరేటర్లు ఎలిజా, మోహన్, ఏ.వెంకటేష్ ప్రసాద్‌పై నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. నాంపల్లి ఇన్‌స్పెక్టర్ జానయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ట్రేష్‌పాస్ భవనంలో శనివారం వాచ్‌మెన్ ఎం.లక్ష్మయ్య అన్ని ఫ్లోర్లలోని, బ్లాక్‌లను తనిఖీ చేశారు. అయితే పశు సంవర్ధక కార్యాలయంలోని కిటికిలోంచి చూడడంతో కంప్యూటర్, ఫర్నీచర్ ధ్వంసం కావడం తోపాటు ఫైల్స్ చిందరవందరంగా పడేసి ఉన్నాయి. గమనించిన వాచ్‌మెన్ వెంటనే నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కార్యాలయంలో తనిఖీ చేసిన పోలీసులు ఫైల్స్ మిస్సింగ్‌పై ఓఎస్డీ కల్యాణ్, ఆపరేటర్ మోహన్ ఎలిజ, వెంకటేశ్, ప్రశాంత్‌లపై అనుమానం రావడంతో ఆరా తీశారు. ఫైల్స్ శుక్రవారం మాయం అయినట్టు అధికారులు గుర్తించారు. ఈ మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఫైల్స్ అదృశ్యంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

కులగణనపై క్యాబినెట్ తీర్మానం చేయాలి

- ప్రగతి భవన్‌ను జ్యోతిబా పూలే ప్రజా భవన్ గా మార్చడాన్ని స్వాగతిస్తున్నాం
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఏర్పడిన నూతన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి లోని కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ గా మార్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. బీసీలకు గత ప్రభుత్వంలో ఎటువంటి ఆర్థిక సహకారం అందకపోవడంతో బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు.. బీసీల కష్టాలను దూరం చేయడానికి బీసీలకు ప్రత్యేకమైన బడ్జెట్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా బీసీ రాజ్యాధికార సమితి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు.

తెలంగాణలో కులగణనను నిర్వహించడానికి క్యాబినెట్ తీర్మానం చేసి బీహార్ వలే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు తద్వారా రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల అవకాశాలను 42 శాతానికి పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ హామీని అమలు పరచడానికి అనుకూలత ఏర్పడుతుందన్నారు.. బీసీ ఫెడరేషన్లు కార్పొరేషన్లకు పాలకమండలిలను ఏర్పాటు చేసి బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు.. 9 ఏండ్లుగా నిర్వహణకు నోచుకోని చేతివృత్తుల సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలను నిర్వహించాలని కోరారు.. అసెంబ్లీలో బీసీల ప్రాతినిధ్యం అరకొరగా ఉన్న నేపథ్యంలో బీసీలకు నామినేటెడ్ పదవులు కేటాయించి బీసీల రాజకీయ అవకాశాలను పెంపొందించాలని దాసు సురేష్ కోరారు..

అసెంబ్లీ ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేక శక్తులను ఏకీకరణ చేసే విషయంలో కాంగ్రెస్ విజయం సాధించిందనీ , గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తిచూపడంలో బీసీ రాజ్యాధికార సమితి ముందున్నదని తెలిపారు. గతంలో తాము చేసిన ప్రజా పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉన్నదని, కాంగ్రెస్ హయాంలో కొనసాగే ప్రభుత్వంలో బీసీల ఆకాంక్షలు నెరవేరేలా పాలసీల రూపకల్పనకు సంపూర్ణంగా సహకరిస్తామని దాసు సురేష్ తెలిపారు.. చేతివృత్తి ,కులవృత్తి దారులకు,శ్రామిక జీవులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని కోరారు.ప్రతి కొత్త జిల్లాలో బీసీ సాధికారత భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికా సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న,బీసీ సీనియర్ నాయకురాలు మట్ట జయంతి ,వర్కింగ్ ప్రెసిడెంట్ పారసాని దుర్గేష్, మహిళా సెక్రటరీ శ్రీలత, కేంద్ర కమిటీ సభ్యులు బండారు బైద్యనాథ్, సీనియర్ మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ పంగ నర్సింహులు యాదవ్,కోషిగ అనికేత్ ,కామిశెట్టి కృష్ణ , దాసు బలరాం, ఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

ఉదయం ఉచితం కాదు.. సాయంత్రం టికెట్టు లేదు

- ఉదయం నుంచే ఉచితమని బస్సు ఎక్కిన పలువురు
- సాయంత్రం టికెట్ లేదు ఉచితమని చెప్పి రైట్ రైట్
- కిక్కిరిసిన బస్సులు







నవతెలంగాణ - బంజారాహిల్స్


కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అని ప్రకటించినట్టుగానే శనివారం నుంచి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశారు. అయితే ఉదయం ఉచితం అనుకోని బస్సు ఎక్కిన వారికి కొంత చేదు అనుభవమే ఎదురైంది. డిసెంబర్ 9 నుంచి ఇక ఉచితమే అని అనుకున్నారేమొ పలువురు మహిళలు ఆశగా ఉదయమే బస్సు ఎక్కారు. అయితే టికెట్ తీసుకోవాలమ్మా అని కండెక్టర్లు చెప్పడంతో పలువరు నిరాశ చెందారు. సాయంత్రం మాత్రం టికెట్ అవసరం లేదు మీరు ఎక్కడికి వెళ్తారో చెప్పండి చాలు అంటూ తీపికబురు చెప్పడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే బస్సులు సమయానికి రావడం లేదని, గంటల తరబడి ఎదురు చూసే పరిస్థితి దాపురించిందని పలువరు అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్సుల సంఖ్య పెంచాలని, బస్సులు సమయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మహిళా ప్రయాణికులు కోరుతున్నారు.



మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభం కావడంతో బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఎక్కువగా మహిళలు ఎక్స్‌ప్రెస్ బస్సులు వైపే చూస్తుండడం.. అవి ఎక్కువగా పెట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఎక్కువగా మహిళలే కనబడుతున్నారు. అయితే పల్లె వెలుగు ఎవరు ఎక్కకపోవడం బస్సులు ఖాళీగా వెళ్లిపోవడం జరుగుతోంది. జూబ్లీ బస్ స్టేషన్‌లో మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఫ్రీ అని అనౌన్స్మెంట్ చేస్తున్నారు.

నవతెలంగాణ-బేగంపేట

ఎక్స్‌ప్రెస్‌లు ఎక్కువగా పెంచాలి



కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన పథకం ఎంతో అద్భుతంగా ఉంది. మహిళలకు ఎక్స్ ప్రెస్ లు ఎక్కువగా పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను కామారెడ్డికి వెళ్తున్నాను. ఇక్కడ నుంచి 150 రూపాయలు టికెట్ అవుతుంది. ఇప్పుడు ఉచితం.

-సుచిత్ర
నవతెలంగాణ-బేగంపేట

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA

I.A. No. 234 OF 2023
& I.A. No. 235 OF 2023
In O.S.No. 455 OF 2023

Between:-
Perla Cheralu ...Petitioner/Plaintiff
AND
Dubasi Sarojana and others ...Respondents/Defendants

NOTICE

To,
Nimma Shailaja, W/o. Sameer, D/o. Bairam Komuraiah, Age about 52 Yrs, Occp: Housewife, R/o. H.No.C-114, HAL Colony, Balanagar, Kukatpally, Hyderabad. (Respondent No.3)

Whereas the above named petitioner/plaintiff has filed the I.A No. 234 of 2023 and I.A. No. 235 of 2023 seeking temporary injunction against you.

Hence, You are hereby required to appear before the afore mentioned Hon'ble Court on 22-12-2023 at 10-30 AM in the forenoon, to answer the claim and further you are hereby directed to file on that day counter of your defense and to produce all documents in your possession or power upon which you base your defense, you shall enter such documents in a list to be annexed to the counter. Take Notice that, in default of your appearance on the day aforementioned, the above said IAs will be heard and determined in your absence.

// By order of the Court //
Dt.09-12-2023
Sd/- **GANDHAM SURESH** ADVOCATE,
O/a. H.No. 1-7-632, Subedari,
Hanumakonda.Cell: 9059523595

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA

O.S.No. 455 OF 2023

Between:-
Perla Cheralu ...Plaintiff
AND
Dubasi Sarojana and others ...Defendants

SUMMONS

To,
Nimma Shailaja, W/o. Sameer, D/o. Bairam Komuraiah, Age about 52 Yrs, Occp: Housewife, R/o. H.No. C-114, HAL Colony, Balanagar, Kukatpally, Hyderabad. (Defendant No.3)

Whereas the above named plaintiff has filed the above suit for permanent injunction against you.

Hence, You are hereby required to appear before the aforesaid mentioned Hon'ble Court on **22-12-2023 at 10-30 AM** in the forenoon, to answer the claim and further you are hereby directed to file on that day written statement of your defense and to produce all documents in your possession or power upon which you base your defense, you shall enter such documents in a list to be annexed to the Written Statement. Take summon that, in default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

// By order of the Court //
Dt.09-12-2023
Sd/- **GANDHAM SURESH** ADVOCATE,
O/a. H.No. 1-7-632, Subedari,
Hanumakonda.Cell: 9059523595

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT KHAMMAM
O.S. NO. 06/2023

Between :
New Vision Educational Society, Khammam. rep by its Secretary and correspondent Ch. G.K. Prasad ......Plainfiff
AND
K. Krishna Mohan ......Defendant

Defendant :
K. Krishna Mohan, S/o. K.R.K. Prasada Rao, age : 42 yrs, Occ : Lecturer, R/o. D-205, Sri Hema Durga laxmi Pride, Pragati Enclave, Miyaput, Hyderabad.

మిమ్ములను ప్రతివాదిగా చూపుతూ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఖమ్మం నందు suit for recovery of Amounts దావా వేసి అన్నారు. కావున మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గాని ది. 06-02-2024న ఉ.గం. 10.30 ని॥లకు కోర్టు వారి సమక్షంలో హాజరు కాగలరు. లేని యెడల మీపై చట్టప్రకారం తదుపరి ఆదేశాలు జారీ చేయబడును.

//కోర్టు వారి అనుమతితో//
ఎం.కె. జలీల్
ఎస్‌కె. అక్బర్ పాషా
ఎం.కె. హుస్సేన్
న్యాయవాదులు, ఖమ్మం.
సెల్ : 9951736731

అనుబంధం-1

ఫెడరల్ బ్యాంక్, కర్మన్‌ఘాట్ బ్రాంచ్ గోల్డ్ అప్రైజర్‌గా నియమానికి సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతోంది. ఆసక్తిగల అభ్యర్థులు క్రింద పేర్కొన్న నిబంధనలు & షరతులకు లోబడి శాఖను సందర్శించడం ద్వారా నిర్దిష్ట ఫార్మాట్‌లో తమ దరఖాస్తును సమర్పించవచ్చు:

1. అభ్యర్థులు హైదరాబాద్ సిటీ వారై ఉండాలి.
2. అభ్యర్థులు సాంప్రదాయ బంగారు కమ్మరి మరియు బంగారు ఆభరణాల తయారీలో / మదింపు చేయడంలో మంచి అనుభవం కలిగి ఉండాలి.
3. అభ్యర్థులు కనీస విద్యార్హత 10వ తరగతి/ ఎస్‌ఎస్‌ఎల్‌సి ఉత్తీర్ణత కలిగి ఉండాలి మరియు 08.12.2023 నాటికి 60 ఏళ్ళ మించకూడదు.
4. అభ్యర్థులు ఆభరణాల తయారీ/అప్రైజల్ రంగంలో కనీసం 2 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.
5. అభ్యర్థులు భారతదేశ పౌరులై ఉండాలి.తదుపరి నిబంధనలు &షరతుల కోసం, దయచేసి ఫెడరల్ బ్యాంక్ కర్మన్‌ఘాట్ బ్రాంచ్‌లో సంప్రదించండి.

HYDERABAD / KARMANGHAT
at D.No. 10-4-67/5, Vishal Balaji Nest, Dharmapuri Colony, Bairamulguda Road, Karmanghat, Hyderabad, Telangana - 500035

శ్రీయుత జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో, నకిరేకల్
ఒ.యస్. నెం. 45/2023

బిట్వీన్ :
కాటా ఇన్నయ్య మరియు ఇతరులు ....వాదులు
మరియు
పసల సురేష్ ....ప్రతివాది

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కాటా ఇన్నయ్య, తండ్రి : లేటు కాటా దామసయ్య, వయస్సు : 53 సం.లు, వృత్తి : బిజినెస్, నివాసం : ఇ.నెం. 8-51/4, టీసీ కాలనీ, కేతేపల్లి గ్రామం & మండలం నల్లగొండ జిల్లా మరియు (7) గురు తమ సోదరి గారైన కాటా విర్జినమ్మ తేది : 26-4-2021న ఇంటెస్టేట్‌గా మరణించినందున తాము అందరిని లీగల్ హెయిర్స్‌గా ప్రకటించవలసిందిగా కోరుతూ పై దావా ది. 03-01-2024న ఉ.గం. 10.30 ని॥లకు విచారణ నిమిత్తం వాయిదా వేయబడినది. ఎవరికైనా అభ్యంతరములు వున్నవారు పై తేదీన హాజరై తమ అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేని యెడల కోర్టు వారు లభ్యమైన అధారము ప్రకారము తీర్పు చేయుదురు.

//కోర్టు వారి అనుమతితో//
సానాది సురేష్ కుమార్
వాదితరపు అడ్వకేట్,
సెల్ : 9000066511

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Smt. Katpally Shruthi D/o. Srinivas Reddy Sada & W/o Katpally Sankeerthy Reddy R/o H.No.5-45/G/2, Gangasthan, Dulapalle, Medchal-Malkajgiri District, Telangana State-500014 has lost original Gift Deed dated 03.08.2022 bearing doc.No.13224 of 2022 in respect of residential Flat No.909 in 9th Floor in residential apartments known as "KSR Togetherments" located in Sy.Nos.61 to 64 & 66 to 68 of Miyapur Village, Serilingampally Mandal, R.R. District. If anybody found the said sale deed, they can handover the same either to my above named client or at the under mentioned address. If anybody handed over the said document to us, they shall be given reward @ Rs.10,000/-. In case anybody mis-use the said Gift Deed, the same will not be binding on my client and such person shall be penalized for such acts. Also, my client shall be constrained to initiate appropriate legal action against them.

K. RAVI MAHENDER
Advocate
Flat No.202, Sreedevi Residency,
Plot No.304, Road No.78, Jubilee Hills,
Hyderabad-500033 | Cell: 8686799744

"In the matter of:
BEFORE THE HON'BLE TELANGANA WAKF TRIBUNAL AT: HYDERABAD
O.S.NO. 38 OF 2023

BETWEEN:
Md.Habeeb Ahmed .....Plaintiff
AND
Jetender S Patel and others .....Defendants

To,
D1.Jetender S.Patel, S/o. Shambhu, Aged: Major, Occ: Not Known, R/o.H.No.1-17/8/17, Flat No.8, Sai Galaxy Apartments, Sai Nagar Colony,Alwal,Secunderabad

Notice/Summon

Please take notice that my client/plaintiff above has filed the above suit for Suit filed for Permanent Injunction against you and others. That by the order of Hon'ble Tribunal dated:- 28.11.2023, it is informed to the defendant herein that the above case stands posted to **22-12-2023** and you are required to appear either in person or through Counsel **at 10:30 a.m., on 22-12-2023.**

Please learn that if you may not appear, the Hon'ble court may decide the matter in your absence.

//Hence, this notice as per direction of Hon'ble Court//
Himangini Sanghi, Advocate
#111, Renuka Shakti Apartment, Opp.Bharatiya Vidya Bhavan, King Koti Road, Hyderabad-500029
Cell:8977860248

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client **Mr. ZAHEER US SALEEM** S/o. Late Abdul Saleem, R/o H.No. 6-2-213/14, A.C Guard, Khairtabad, Hyderabad, Telangana-500004.

My Client have entered into an Agreement of Sale in respect of Purchase of Farm Land Plot bearing number 83 (Northen Part Phase I), admeasuring 250Sq. Yrds or 209.20 Sq. Mts, in Survey No.129 situated at Narkhoda Village & Gram Panchayat Shamshabad Mandal R.R.Dist T.S. From Mr. SIMON. ANTHONY SAILESH S/o Late K Aseervadham age about 53 Years Occ : Private Service R/o Flat No. 3 Raos Apartment Plot No.81/B, Geeta Nagar, R.K.Puram A.S. Rao Nagar Secundrabad-500056 in Venture "SWAGRUHA AIRPORT COUNTY", Project of M/s SWAGHRUHA ESTATES & CONSTRUCTIONS PVT LTD, Schedule Property **North**: - Farm Land Plot No.84, **South**: - Farm Land part of Plot No.83 (southern Part), **East**: - 33'.0" wide road, **West**: Farm Land Plot No.92. and my client have paid valuable sale consideration towards advance and earnest money. The said seller has assured my clients that there is no legal impediment for its sale, and as such the General Public is hereby informed that if any person or persons have any right, share, claim or interest over the said property should meet the undersigned with all original document on which they are taking their claim within (7) Seven Days from the date of this Publication, failing which the Sale Deed will be registered in favour of my client, and thereafter no claim would be entertained.

MOHAMMED SHAKEEL
ADVOCATE
PHONE No. 8106171696

IN THE COURT OF HON'BLE VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE, R.R. DISTRICT :: AT HAYATHNAGAR
O.S.No. 910 OF 2023

Between:-
Mrs. M. Sai Lakshmi W/o Late M.Jagannadham & another .....Plaintiffs
AND
1. The Mandal Revenue Officer, Hyathnagar Mandal, Ranga Reddy District
2. All concerned .....Defendants

The above suit has been filed by the Plaintiffs seeking to declare them as legal heirs of Late Mr. M. Jagannadham and the case is posted to **27-12-2023** for receiving objections if any.

Anybody having any objections for granting declaration may approach the Hon'ble Court either in person or through advocate duly instructed on the said date with proofs for the same.

(By Order of the Court)
M/s. P.L.N.SIMHAM & ASSOCIATES
Lakshmi Narasimham Polavarapu Advocate
Plot No. 79, Yadi Reddy Thota, Kamalanagar, Vanasthalipuram, Ranga Reddy District
Cell: 7396134491

IN THE COURT OF THE I-ADDL DISTRICT JUDGE AT: BHONGIR
O.S.NO. 14 OF 2019

BETWEEN:
M/S Rangalaxmi Estates Private limited .....PLAINTIFF
AND
Kandadi Narsi Reddy (died) per LRs & others .....DEFENDANTS

DEFENDANT NO 6
6.Smt S Mounika, w/o Raji Reddy, Aged about 50 years, Occ:House wife, R/o Medipally, Peerzadiguda, Uppal

The above named Plaintiff has filed the above suit for Declaration of Title and Perpetual Injunction. You are Defendant No 6 in the suit and you are hereby directed to appear before the Hon'ble I Addl District Judge at Bhongir on **11-12-2023 at 10:30 am** either in person or through an Advocate failing which the matter will be decided in accordance with Law.

(BY ORDER OF THE COURT)
V.V.L.Sujatha
Advocate
Ph: 9440412044

IN THE COURT OF THE HON'BLE JUDGE; FAMILY COURT AT: SECUNDERABAD
F.C.O.P.No: 595 of 2019

Between:
J.Harilal .....Petitioner
AND
Mrs.J.Latha .....Respondent

To.
Mrs.J.Latha W/oJ.Harilal Aged 45 Years: Occupation : Private service R/o.D.No:Qu' No.TRT 176, Jawaharnagar Colony, RTC X Roads, Musheerabad, Hyderabad .....Respondent

Sir/s,
Please take notice that the Petitioner has filed Divorce O.P. and the Honourable Court has posted the above case to **28-12-23** for your apperance. You may appear either in person or by pleader on the said date before the said court at 10.30 A.M. and if you fail to appear, the matter will be decided in your absence as per law,

// BY ORDER OF THE COURT//
KATAKAM SRINIVAS
ADVOCATE
Flat No.102,
SRIKAR APARTMENTS
TARNAKA, SECUNDERABAD.

IN THE COURT OF HON'BLE VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE, R.R. DISTRICT :: AT HAYATHNAGAR
O.S.No. 900 OF 2023

Between:
Mr. Maram Vittal S/o Late M. Chandraiah & another .....Plaintiffs
AND
1. Smt. Maram Jamuna W/o Maram Vittal
2. Miss. Maram Niharika D/o M. Vittal
3. The Mandal Revenue Officer, Hyathnagar Mandal, Ranga Reddy District
4. All concerned .....Defendants

The above suit has been filed by the Plaintiffs seeking to declare them as legal heirs of Late Mrs. Maram Sobha and the case is posted to **28-12-2023** for receiving objections if any.

Anybody having any objections for granting declaration may approach the Hon'ble Court either in person or through advocate duly instructed on the said date with proofs for the same.

(By Order of the Court)
M/s. P.L.N.SIMHAM & ASSOCIATES
Lakshmi Narasimham Polavarapu Advocate
Plot No. 79, Yadi Reddy Thota, Kamalanagar, Vanasthalipuram, Ranga Reddy District
Cell: 7396134491

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S. No. 5095 of 2023

BETWEEN:-
Gonuguntla Harinath Reddy & others .....PLAINTIFFS
AND
The Tahsildar, Nampally Mdl. & All concerned .....DEFENDANTS

NOTICE

To:
ALL CONCERNED .....DEFENDANT No.2

Please take notice that the above named plaintiffs filed the above said case for declaration of declaring the plaintiffs are the legal heirs of Smt. Rupavani Boyapati, which is posted on 19/12/2023 for your appearance, therefore you are hereby advised to appear before the above said Hon'ble court on **19/12/2023** at 10.30AM either in person or through counsel, failing which the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
Sd/
G. Bhaskar
Advocate
Mahara Block, Garden Towers, Masab Tank, Hyderabad

IN THE COURT OF HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
I.A.No. 5521 OF 2023
IN
CMA SR No. 23645 OF 2023

Between:-
The State of Telangana, Rep by its Prl. Secretary and another .....Appellants
And
Veera Machaneni Ranga Rao & Others .....Respondents

To,
1.Dr.C.Ram Mohan, S/o.Ramchander, Aged about 71 years, Occ: Retd.Govt.Serice, R/o 249, Marred pally, Secunderabad.
2.Smt.B.Satya Lakshmi, W/o R.Anjaneyulu, Aged about 67years Occ: Housewife, R/o.Vidyanagar, Hyderabad.
3.Smt.A.Sudha Rani, W/o.A.V.K. Prasad, Aged about 68 years, Occ: Housewife, R/o.Journalist Colony, Jubilee Hills, Hyderabad.
4.Chalsani Ravindra Babu, S/o Venkatanaryana, Aged about 58 years, Occ: Business, R/o.Jubilee Hills, Hyderabad.
5.Chalsani Venu Durga Prasad, S/o.Venkata Narayana, Aged about 56 years, Occ: Service, R/o Begumpet, Hyderabad.
...Respondents 6, 7 and 9 to 11

Please take notice that the above matter is posted to **29-12-2023** for your appearance either in person or through an advocate before the above Court on the above date by **10.30 AM,** failing which you will be set ex parte and the Court will decide the matter in your absence.

(BY ORDER OF THE COURT)
D.JAGADISHWAR RAO
Government Pleader
City Civil Court, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: CHEVELLARANGA REDDY DISTRICT AT: CHEVELLA
I.A.NO. 434 OF 2023
IN
O.S.NO. 307 OF 2007

BETWEEN:-
Smt Nazeema Sulthana .....Petitioner/Plaintiff
And
M/s Samee Housing Estate Developers & Promoters, & others .....Respondents/Defendants

NOTICE

To,
Syed Sayeed Khadri S/o Syed Afdar Khadri, aged about 38 years, Occ: Business, Resident of H.No.9-4-97, Meraj Colony, Tolichowki, Hyderabad .....Respondent/ Proposed Defendant No.3

Please take notice that the petitioner/plaintiff filed the above against the Respondents/defendants No.1 to 2 for specific performance of Agreement of Sale in respect of the suit schedule property, wherein during pendency of the above suit, the Respondents/defendantsNo.1 and 2 sold the suit schedule property land to you and the petitioner/plaintiff filed a petition under order 1 rule 10 of C.P.C to implead you as defendant No.3 and the said petition stands posted to 11-12-2023 for your appearance before the above Hon'ble Court .

Hence please make it convenient to appear before the above Hon'ble Court on **11-12-2023 at 10-30 A.M,** failing which the matter will be decided in your absence as per law.

/By order of the Hon'ble court/
C.RAVISHANKER GOUD
C.NARENDER GOUD
B.BHOOPAL YADAV
Advocates
#Office At Main Road, Moinabad Village and Mandal, Ranga Reddy District

---

"In the matter of:
BEFORE THE HON'BLE TELANGANA WAKF TRIBUNAL AT: HYDERABAD
I.A.No. 655 of 2023
IN
O.S.NO. 38 OF 2023

BETWEEN:
Md.Habeeb Ahmed .....Petitioner/Plaintiff
AND
Jetender S Patel and others ...Respondents/Defendants

To,
R1.Jetender S.Patel,S/o.Shambhu, Aged: Major, Occ: Not Known, R/o.H.No.1-17/8/17, Flat No.8, Sai Galaxy Apartments, Sai Nagar Colony, Alwal, Secunderabad

Notice/Summon

Please take notice that my client/Petitioner/plaintiff above has filed the above petition for Injunction against you and others. That by the order of Hon'ble Tribunal dated:-28.11.2023, it is informed to the Respondent/defendant herein that the above case stands posted to **22-12-2023** and you are required to appear either in person or through Counsel at **10:30 a.m., on 22-12-2023.**

Please learn that if you may not appear, the Hon'ble court may decide the matter in your absence.

//Hence, this notice as per direction of Hon'ble Court//
Himangini Sanghi, Advocate
#111, Renuka Shakti Apartment, Opp.Bharatiya Vidya Bhavan, King Koti Road, Hyderabad - 500029
Cell : 8977860248

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO.387 OF 2020

BETWEEN:
Smt.P Anasuya .....Plaintiff
AND
M/S.Srinivas Enterprises .....Defendant

To,
1.M/S.Enterprises Rep by its Managing Partner K.Srinivas, S/O K.Manaiah, aged 52 years, Occ: Business, R/o.H.No.74, LIGH, New Santhosh Nagar Colony, Near Saidabad, Hyderabad. (Defendant)

Notice

Please take the notice, that the above named Plaintiff has filed the above suit against you for Cancellation of the Registered Agreement of Sale GPA No. 2380 OF 2009 Dated 24-08-2009 in plot No. 1-36 to an extent of 200 Sq. Yards or 167.23 Sq mtrs in Sy. No. 131 situated at Injapur Village, Hayathnagar Mandal (old) in Abdullapur Mandal, R.R.District, and the said is posted to 12-12-2023 for your appearance. There fore you may appear in person or through an advocate by **10:30 A.M.** On. **12-12-2023,** in case of your absence on the said date and time before the said court, the matter will be decided

(BY THE ORDER OF THE HON'BLE COURT)
B.Srinivasulu
Jamuna Tiwari
Advocates
Flat no 211, Sanotsh Plaza Apartments, Nagarjuna Sagar Road. Vijayanagar Colony Saidabad, Hyderabad-500059

IN THE COURT OF HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII M.M AT: HAYATHNAGARR
O.S.NO. 607 OF 2023

BETWEEN:
1.Mannem Venkatanarayana, S/o Venkataiah,Aged about 26 years, Occ: Pvt. Employee
2.Borra Subba Rao, S/o Lakshmaiah,Aged about 32 years, Occ: Agriculture Both R/o 6-148/171, Plot No.171, Kuntloor Village, Abdullapurmet Mandal, R.R. District. .....PLAINTIFFS
AND
Addepally Venkata Ramaraju and others .....DEFENDANTS

To,
D1.Addepally Venkata Ramaraju, S/o Surayanarana Raju Aged about 56 years, Occ: Service, R/o H. No.78, Devarayamjala Village, Kothapeta, R.R. District.
D2.A.Yagneswara Krishna Sastry, S/o.Somayajulu Aged 71 years, Occ: Retired Employee, R/o.1-9-2 86/2/61, Vidyanagar, Hyderabad .....DEFENDANTS

Please take notice that the above suit is filed by the above named Plaintiffs against you and another for cancelation of document and declaring the same as null and void and not bonding on the plaintiffs, above suit is Posted to dt.**18-12-2023 at 10.30 A.M** ,for the same you may appear either in person or through Advocate in the above suit on the above Court and above said date and time, failing which, the Hon'ble Court will decide the matter on exparte .

//BY ORDER OF THE COURT//
M.YADAGIRI YADAV
Advocate ,
H.No.3-7-200/81,82
Mansurabad,L.B.Nagar,
Hyderabad -500068
(P) 9666866842

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | డిసెంబర్ 10, 2023 | www.navatelangana.com



మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న సందర్భంగా ప్రయాణికులకు స్వీట్లు పంచుతున్న కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ తదితర నాయకులు. నవతెలంగాణ-అంబర్‌పేట

గాయని సురేఖకు గాయనీ గాయకుల అభినందనలు



నవతెలంగాణ-కల్చరల్

మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా రెండు రోజులు పాటు గోవింద మల్టీ టాలెంట్ ఆర్ట్స్ రాజరాజేశ్వరీ మ్యూజికల్ ఈవెంట్స్ సంయుక్త నిర్వహణలో ఘంటసాల గానామృతం పేరిట శ్రీ త్యాగరాయ గాన ప్రధాన వేదిక పై పలువురు గాయనీ గాయకులు పాలు పంచుకొని ఘంటసాల సుశీల లీల జానకి జిక్కి తదితరులు పాడిన పాటలను మధురంగా గానం చేశారు.చంద్ర తేజ, సురేఖ,సుందర రావు లు పాడిన యుగళ గీతాలు ఆకట్టుకున్నాయి శైలజా శ్రీనివాస్ ల నిర్వహణ లో గోవింద రావు సంగీత వాయిద్య సహకారం తో కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా గాయని సురేఖను సత్కరించారు. పలువురు గాయనీగాయకులు సురేఖ ఐదు దశాబ్దాలు తన గానంతో అలరిస్తున్నారని అభినందించారు

రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు

- వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భరత్ సత్యనారాయణ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భరత్ సత్యనారాయణ తెలిపారు. కోఠి డీఎంహెచ్ఎస్ క్యాంపస్‌లోని కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెలా ఒకటో తేదీన వేత నాలు అందించాలన్నారు. మూడు డీఏలు ప్రకటించడం మెరుగైన నూతన పీఆర్సీ ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్స్ పాస్ చేయాలని కోరారు. 142 జీవోలు రద్దు చేయలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 317 జీవోను పరిశీలించి అన్యాయం జరిగిన ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని కోరారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, అవినీతి రహిత పాలన, లంచగొండితనం లేని సుపరిపాలన అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.



కృష్ణవేణి స్కూల్‌లో మానవ హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (రహీంపుర) పాఠశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కల్పించామని స్కూల్ హెచ్ఎం బెన్ని తెలిపారు. ఆయన మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసిందన్నారు. డిసెంబర్ 10వ తేదీ నుంచి అంతర్జాతీయ మానవ హక్కుల దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారని చెప్పారు. తమ స్కూల్లోని విద్యార్థులకు మానవ హక్కుల పై అవగాహన కల్పించిమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు

- బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నిరడి భూపేష్ సాగర్



నవతెలంగాణ - ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ములుగు ఎమ్మెల్యే సీతక్కకు బీసీ సంక్షేమ సంఘం గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు నిరడి భూపేష్ సాగర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిరడి భూపేష్ సాగర్ మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వారి సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తూ సమస్యల పరిష్కారానికి పోరాటం చేసిన సీతక్క పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఎన్నికవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు.



ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, 6 గ్యారంటీలలో మొదటి గ్యారంటీ మహాలక్ష్మి పథకం ఈరోజు నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు, ఆశా వర్కర్లకు బహువతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు, అంబర్‌పేట నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ రోహన్ రెడ్డి , అంబర్‌పేట ఇన్‌చార్జ్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవి, రమేష్, పులి జగన్, దిండి రాంబాబు గార్లు, గడ్డం లక్ష్మణ్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోతా రోహిత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణస్వామి, సత్తిబాబు, నగేష్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బ్లాక్ ప్రెసిడెంట్ కుంకుమ రాజేశ్వర్, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకులు దేవి, ప్రసన్న లక్ష్మి,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అద్రాస్‌పల్లి భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- భూముల బాధ్యతను కీసర ఆర్డీవోకు అప్పగింత



నవతెలంగాణ-సిటీబ్యూరో

కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న అద్రాస్‌పల్లి భూముల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని, ఈ విషయంలో సంబంధిత ఆర్డీవో రాజేష్‌కుమార్ నేతృత్వంలో బాధితులందరికీ న్యాయం జరిగేలా అవసర మైన చర్యలు తీసుకుంటామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం ఆద్రాస్‌పల్లి భూములపై ప్రత్యేక అధికారిగా కీసర ఆర్డీవో రాజేష్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించి పూర్తి వివరాలతో కూడిన సమా చారాన్ని తనకు అందజేయాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల పట్ల స్థానికులెవరూ ఆందోళన చెందరాదని తెలిపారు. ఆద్రాస్‌పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 235లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎవరూ ఆక్రమించకుండా అవసరమైన చర్యలు చేపట్టామని, అందు కు ప్రత్యేకంగా కీసర ఆర్డీవోకు బాధ్యతలు అప్పగించినట్టు వివరించారు. ఈ భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. కబ్జాకు పాల్పడినట్టు రుజువైతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

ఫ్రీ జర్నీ..సూపర్!

- మహిళల నుంచి మంచి రెస్పాన్స్
- సర్కారు నిర్ణయంపై హర్షం
- పేద, మధ్యతరగతి వారికి ఆర్థిక ప్రయోజనం
- కుటుంబానికి నెలకు రూ.2వేలకు మేలు
- నిరాశలో బస్‌పాస్ తీసుకున్నవారు..!





నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఈ పథకం ద్వారా ఆర్టీసీలో ఉచితంగా మహిళలు ప్రయాణించే కార్యక్రమానికి సర్కారు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో రాష్ట్రంలోని బాలికలు, యువతులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు జీరో టికెట్‌తో పైసా ఖర్చు లేకుండా ఎక్కడినుంచి ఎక్కడికైనా వెళ్లే సదుపాయం లభించింది. ఫలితంగా తొలిరోజు మహిళల నుంచి మంచి ఆదరణ లభించిందని టీఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు. దాదాపు నగరంలోని 25 ఆర్టీసీ డిపోల నుంచి 2800 బస్సుల్లో ఏసీ బస్సులు మినహాయించి మిగతా అన్ని బస్సులు నడిపినట్టు సంబంధిత అధికారులు తెలిపారు.

నగరంలోని జేబీఎస్, ఎంజీబీఎస్‌తో పాటు ఆర్టీసీకి చెందిన ప్రధాన బస్‌స్టేషన్‌లో బాలికలు, యువతులు, మహిళలు.. టీఎస్ ఆర్టీసీ ఆర్డీనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి ఆసక్తి చూపారు. అలాగే తెలంగాణలోని వివిధ జిల్లాలకు వెళ్లేవారు ఎంజీబీఎస్, జేబీఎస్ బస్‌స్టేషన్‌లో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి మొగ్గుచూపడంతో దాదాపు అన్ని బస్ స్టేషన్‌లలో మహిళలతో కిటకిటలాడాయి. హాలిడే కూడా తోడవడంతో బస్ స్టాండ్స్ రద్దీగా కనిపించాయి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహాలక్ష్మి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఉచిత బస్ సర్వీసులు ప్రారంభం తమకు ఒక వరమని, ఇది తమకు చెప్పలేని ఆనందం అని పలువురు మహిళలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పర్చుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు నూతన ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. మరికొందరు మహిళలు.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా తమకు ఎంతో మేలు జరుగుతుందని, ముఖ్యంగా ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని చెప్పాడం విశేషం. కాగా.. ఆర్డీనరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఫ్రీ జర్నీతో మహిళల రద్దీ పెరుగుతుందని, అందుకునుగుణంగా బస్సులు పెంచి ఇబ్బందులు లేకుండా చూడాలని.. అప్పుడే బాగుంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. లేకుంటే బస్సుల్లో ప్రయాణించడం కష్టమేనని వారన్నారు. ఇదిలావుంటే ఇప్పటికే బస్‌పాసులు రెన్యువల్ చేసుకున్న మహిళలు, విద్యార్థినులకు రీయింబర్స్‌మెంట్ ఉండదని స్పష్టం చేయడంతో వారు నిరాశకు లోనవుతున్న పరిస్థితి కనిపించింది.

సామాన్య కుటుంబాలకు కొండంత అండ

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడంతో సామాన్య కుటుంబాలకు కొండంత అండగా ఉండనుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ఉద్యోగ రీత్యా, వివిధ పనులకు వెళ్లేందుకు ఇది ఎంతో ఉపయోగకరం. ముఖ్యంగా నగరంలో ఉద్యోగం చేసే మహిళలు, కళాశాలకు వెళ్లే విద్యార్థినీలు ఈ సదుపాయంతో కుటుంబంలో కనీసం నెలకు రూ.1500-2వేలపైనే సేవ్ చేసుకునే అవకాశముంది. ఒకవేళ కుటుంబంలో ఇద్దరూ ముగ్గురు మహిళలు ఉంటే మరింత పొదుపునకు అవకాశం ఉంటుంది. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలు యాదగిరిగుట్ట, కొమురవెల్లి, వేములవాడ, ధర్మపురి, జోగులంబ, భద్రాచలం తదితర పుణ్యక్షేత్రాలకు వెళ్లే మహిళా భక్తులకు ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మరింత లబ్ధి చేకూరే అవకాశం ఉంటుంది. ఇతర రాష్ట్రాలకూ వెళ్లే మహిళలకు మన సరిహద్దు వరకు ఉచితంగా ప్రయాణం మూలంగా ఆర్థిక భారం తగ్గే అవకాశముంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడం ద్వారా వారు చేసే కొనుగోలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా జీఎస్టీ వంటి పన్నులు వచ్చే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే బస్‌పాసులు రెన్యువల్ చేసుకున్న మహిళలు, విద్యార్థినులకు మాత్రం రీయింబర్స్‌మెంట్ ఉండదని స్పష్టం చేశారు.

సొంత వాహనంలా అనిపిస్తుంది..



సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంసౌకర్యం చాలా బాగుందని, సొంత వాహనంలో ప్రయాణిస్తున్నట్లు అనిపించిందని కార్వాన్ టు ఆస్పత్రి ఏఎన్ఎంలు రూప, శోభ లు ఆనంద వ్యక్తం చేశారు. పురనాపూర్ నుంచి బాపు ఘట్ వరకు ప్రయాణించినట్టు తెలిపారు

మంచి పథకమే..బస్సులు పెంచాలి



కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం బాగుంది. అదే సమయంలో బస్సులు పెంచాలి. నేను వేములవాడకు వెళ్లేందుకు మధ్యాహ్నం వచ్చా..బస్సులు కొంత ఆలస్యంగా వచ్చాయి.

రాజమణి, ప్రయాణికురాలు

మినిమం ఛార్జ్ పెడితే బాగుంటుంది

ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణంపై కోఠి నుంచి అల్మాస్‌గూడ వెళ్లే ప్రయాణికురాలు విజయమ్మ అభిప్రాయం తెలుపుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం తీసుకురావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో మినిమం చార్జి పెడితే బాగుంటుంది అని అన్నారు.

అందరూ ఎక్స్‌ప్రెస్ కోసం చూస్తున్నారు..



ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ బస్సు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అందరూ ఎక్స్‌ప్రెస్ చూస్తున్నారు. ఈరోజు మహిళలు పెద్ద సంఖ్యలో బస్సు ఎక్కారు.

- నిర్మల్ డిపో కంట్రోలర్ పోశెట్టి

విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్‌లు ఇవ్వాలి

- పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం శ్యామ్, కంచనపల్లి శ్రీను



నవతెలంగాణ-ముషీరాబాద్

లింగబేధం లేకుండా విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ ఇవ్వాలని కోరుతూ పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో విద్య నగర్ మార్క్స్ భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం శ్యామ్, కంచనపల్లి శ్రీను మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అహంకారం, నియంతత్వం తారస్థాయి చేరడం, విద్యార్థి, నిరుద్యోగుల ప్రజల సమస్యలను గాలికి వదల డంతో అధికారం కోల్పోయిందన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు తాము అధికారంలోకి వస్తే పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువుకు ఏటువంటి ఆటంకాలు లేకుండా తగిన రకాల వసతులు సౌకర్యాలు కల్పిస్తామని విసతంగా వారివారి వేదికల్లో, మ్యానిఫెస్టోలో ప్రచారం చేశారని గుర్తు చేశారు. అది నమ్మిన ప్రజలు, విద్యార్థులు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులకు బస్ పాస్ ఛార్జీలు విపరీతంగా ఉండడంతో అవి తగ్గించాలని వివిధ సందర్భాల్లో విద్యార్థులు ఉద్యమాలు నిర్వహించారని చెప్పారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన విద్యార్థులందరికి ఉచితంగా బస్ పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గౌతమ్,జిల్లా నేతలు ఆసిఫ్,గణేష్,వినయ్,శివ తదితరుల పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హర్షణీయం

- ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం హర్షణీయం అని ఆప్ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్‌లు అన్నారు.శనివారం హిమాయత్ నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్‌తో కలిసి హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాపీ కొట్టిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ అఖండ విజయానికి ఆప్ మేనిఫెస్టో కారణమని వారు పేర్కొన్నారు. ఢిల్లీ, పంజాబ్‌లలో ఉచిత విద్య వైద్యం, నీరు, విద్యుత్తు, మహిళలకు ఉచిత రవాణా, నెలవారీ భత్యం గురించి ఆప్ చేసిన వాగ్దానాలు సక్రమంగా అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా ప్రజాదరణ పొందుతుందని తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హామీలను తెలంగాణ కాంగ్రెస్ కాపీ కొట్టినా వాటిని సక్రమంగా అమలు చేయాలని కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాన్ని చెత్త బుట్టలో వేసినట్టు కనిపిస్తుందని, పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించినా మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం అభినందనీయం అని అన్నారు.ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఢిల్లీ, పంజాబ్ ఆప్ ప్రభుత్వాలు దేశంలోనే ముందు వరుసలో ఉన్నాయని, అరవింద్ కేజ్రీవాల్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను ఆరు నెలలలోపు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆప్ అధికార ప్రతినిధి అఫ్సహా, నేతలు మౌనిక, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 250 గజాల స్థలం, పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కోరారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకుని ఫోరం ఆధ్వర్యంలో శనివారం ఫోరం నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీకి జన్మదిన కానుకగా కాంగ్రెస్ పార్టీని ఉద్యమకారులు గెలిపించి కానుకగా ఇచ్చారని చెప్పారు. ఈ గెలుపులో తమ ఫోరం ముఖ్య భూమిక పోషించిందన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపునకు నిరంతర కృషి చేసిన నూతన సీఎం ఎ.రేవంత్ రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.తెలంగాణ జేఏసీ మాజీ చైర్మెన్, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ కు కాంగ్రెస్ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని, ఉద్యమకారులకు నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని, ప్రొఫెసర్ జయశంకర్‌ను 'తెలంగాణ జాతిపితగా' ప్రకటించాలని, సీమాంధ్ర కార్పొరేట్ వర్గాల ఆధిపత్యాన్ని అన్ని రంగాల్లో తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రజా సంఘంగా ఉద్యమకారుల గొంతుకగా ఎల్లవేళలా పని చేస్తుందని పేర్కొన్నారు. ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, నాయకులు జంగా సుదర్శన్, పి.శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నరేందర్ గౌడ్, యాదిరెడ్డి, ఇంద్ర కుమార్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన 26 బీసీ కులాలను బీసీ జాబితాలో కలపాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నూతన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి 13 బీసీ సంఘాల మద్దతు తెలుపుతున్నాయని, ఈ సందర్భంగా ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఎ.రేవంత్ రెడ్డికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య అభినందనలు తెలిపారు. బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని 26 బీసీ కులాలను అన్యాయంగా బీసీ జాబితా నుంచి తొలగించిందని, తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేరుస్తామని కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందని, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వెంటనే ఈ విషయంలో స్పందించి ఇచ్చిన హామీ ప్రకారం తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆయన హుందాతనం ప్రవర్తిస్తున్న తీరు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ వంటి పనులు ప్రజా ప్రభుత్వం గొప్పదనం కనిపిస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం నిరంకుశంగా, ప్రజా వ్యతిరేకంగా ప్రవర్తించడంతో పాటు బీసీలను పూర్తిగా అణగదొక్కిందని, బీసీ సంఘాలు, నిరుద్యోగులు పోరాటాలు చేసి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పారన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను తొందరగా ముఖ్యంగా పంచాయతీరాజ్ రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతానికి పెంచాలని, విద్య, ఉద్యోగాల రిజర్వేషన్లు 25 నుంచి 52 శాతం వరకు పెంచాలని, జనాభా గణాంకల్లో కులగణన చేపట్టాలని, ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అలాగే ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతించాలని ఆర్.కృష్ణయ్య కోరారు. అనంతరం ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ బీసీ జాబితా నుంచి 26 బీసీ కులాలను తొలగించి కేసీఆర్ దగా చేశారని ఆయన మండిపడ్డారు.గత పది సంవత్సరాల నుంచి తొలగించిన 26 బీసీ కులాల విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు దొరకక తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు.ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర నేతలు కోట్ల శ్రీనివాస్, నీల వెంకటేష్, భూపేష్ సాగర్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ జిల్లాలో ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలు అమలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పథకానికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ తీసుకొచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను జిల్లాలో నేటి నుంచి అమలు అవుతాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో రెండు పథకాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం కింద రూ.10లక్షలను రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. జిల్లాలోని 27 ప్రభుత్వాస్పత్రులతోపాటు 56 ప్రయివేటు హాస్పిటల్స్, 85 పీహెచ్‌సీలలో ఈ పథకం ద్వారా 1,672 రకాల వైద్య సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ పథకం ద్వారా పేదలకు నగదు రహిత చికిత్స అందిస్తారని తెలిపారు. నగరంలోని పెద్ద హాస్పిటల్స్ అయిన ఉస్మానియా, గాంధీల్లో పేదవారికి అన్ని రకాల వైద్య సేవలు అందుతాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం ఇచ్చే నిధుల ద్వారా హాస్పిటల్స్‌ను అభివద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఈ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, దీనికి పత్రికా ప్రతినిధులు కూడా సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, బాలికలు, వద్ధ మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులో ఐదు లక్షల మంది రోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఇకనుంచి ఈ సంఖ్య పెరుగుతుందని, దీనికి తగినట్టుగానే ఆర్టీసీ వారు అదనపు బస్సులను కేటాయిస్తారని తెలిపారు. గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జె.వెంకటి, ఆర్డీఓ రవికుమార్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వరప్రసాద్, జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ మహబూబ్ పాషా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును ఆయన నివాసంలో బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు ఆర్‌వీ మహేందర్ కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నవతెలంగాణ-సుల్తాన్ బజార్



మల్కాజిగిరి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి. నవతెలంగాణ-సిటీబ్యూరో



ఎదురులేని ప్రయాణం

ప్రఖ్యాత న్యాయ సలహాదారు, మీడియా వ్యాఖ్యాకర్త, వ్యవస్థాపకురాలు ప్రియాంక ఖిమానీ. ఆమె స్థాపించిన ఖిమాని & అసోసియేట్స్ అనే సంస్థ ద్వారా భారతీయ సంగీతంలో పాశ్చాత్య దేశాల ప్రభావం తగ్గించేందుకు ప్రయత్నం చేస్తుంది. అలాగే ప్రపంచ ప్రేక్షకుల ముందు మన దేశ కళాకారులను నిలబెడుతుంది. మన దేశ సంగీతాన్ని విశ్వవ్యాప్తం చేస్తుంది. ఇలా లా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో ఎదురులేని ప్రయాణం చేస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

సంగీతం ఆమె జీవితంలో ఓ అందమైన భాగం. థియేటర్‌కి పరిచయం, పాఠశాల స్థాయి నుండే థియేటర్‌కి పరిచయమయింది. సృజనాత్మక ప్రాజెక్ట్‌లలో పాల్గొనడం మొదలుపెట్టింది. రేడియో ఆర్టిస్టుగా ఎన్నో స్క్రిప్ట్‌లు రచించింది. మోడలింగ్ కూడా చేసింది. ఇంట్లో ఆర్థిక సమస్యల నుండి బయటపడేందుకు ప్రతి రోజు ఎన్నో గంటలు విశ్రాంతి లేకుండా శ్రమించేది. ఓ న్యాయవాదిగా కళాకారుల హక్కుల కోసం ఎంతో కృషి చేస్తున్నది. వినోద రంగంలో న్యాయ సలహాల అవసరాలను తగ్గించాలనే ఉద్దేశంతో నమ్ముతూ లా చేసింది.

స్కూల్ వయసులోనే...

ముంబయిలోని ఓ సాధారణ గుజరాతీ కుటుంబంలో పుట్టి పెరిగింది ప్రియాంక. 'నేను పెరిగిన స్థలం, పరిస్థితులు నా వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాయి. నా తల్లిదండ్రులు చాల్‌లో ఇల్లు కొనుగోలు చేయకముందే మాహిమ్ స్టేషన్ వెలుపల వారు నడుపుతున్న ఫోటోకాపీయింగ్ ('జిరాక్స్' అని వారు పిలుస్తారు) దుకాణం నడుపుతూ నన్ను పెంచారు' అని ఆమె చెబుతుంది. ప్రియాంక ఇప్పుడు అనేక స్థానిక భాషలను అనర్గళంగా మాట్లాడగలదు. చిన్నతనం నుండి విభిన్న నేపథ్యాలు, వర్గాల వ్యక్తులతో కలిసిపోయి వారితో సంభాషించడం వల్లనే ఇది సాధ్యమయింది. 15 ఏండ్ల వయసులో ఆమె తన మొదటి టీవీ షో తమన్నా హౌస్‌కు 60-ఎపిసోడ్ల వరకు థ్రిల్లర్‌ను రాసింది.

సాఫీగా సాగలేదు

కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రియాంక తాను తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని ఆదాయ వనరులకు ఆధారంగా మలుచుకుంది. ముంబైలోని జై హింద్ కాలేజీలో టీవీ షోలకు రాస్తూనే బయోటెక్నాలజీ చదివింది. తర్వాత గవర్నమెంట్ లా కాలేజీలో లా చదువుతున్నప్పుడు ప్లేస్‌మెంట్ వచ్చినపుడు కెరీర్‌తో పాటు జీతం చాలా అవసరం కావడం వల్ల చేరిపోయింది. కానీ ఈ పని ఆమె అనుకున్నట్టుగా లేదు. అయితే ఆమె న్యాయవాద వృత్తి అంతా సాఫీగా సాగలేదు. యువతిగా, మహిళగా ఈ రంగంలో ఎన్నో అడ్డంకులను ఎదుర్కొంది. 'చాలా మందికి న్యాయవాది అంటే ఒక నిర్దిష్ట మూస పద్ధతి ఉంది. నెరిసిన జుట్టు, దూకుడు, వాదన, నక్కజిత్తులు వంటివి ఉండాలని భావిస్తారు. అలాగే మహిళలు ఏదో ఒకవిధంగా పురుషుల నియంత్రణలో ఉండాలని అందరూ ఆశిస్తారు. అలాంటి వారి చేతుల్లో ఉండాలని నేను కోరుకోలేదు' ఆమె అంటుంది.

సమస్యలు పరిష్కరించింది

ఏమైనప్పటికీ ఈ సవాళ్లు ఏవీ ప్రియాంకను ఆపలేకపోయాయి. ఆత్మవిశ్వాసంతో ఆమె ముందుకే వెళ్ళింది. సోను నిగమ్ నుండి లతా మంగేష్కర్ వరకు వినోద పరిశ్రమలోని పెద్ద పెద్ద వారికి చట్టపరమైన సంక్షోభం ఏర్పడినపుడు ఓ న్యాయవాదిగా పరిష్కరించింది. ఓ లాయర్‌గా ప్రియాంక ప్రయాణం చాలా సంతృప్తికరంగా ఉంది. ఆమె ఏండ్లుగా అధ్యయనం చేసి పరిపూర్ణ జ్ఞానంతో ఎదిగింది. క్లయింట్‌కు వివాదాస్పద విషయాల్లో అవసరమైన సలహా ఇవ్వడం ఆమె ప్రవృత్తిని, వ్యూహరచన చేసే సామర్థ్యాన్ని పదును పెట్టాయి.

భవిష్యత్తు విషయానికొస్తే...

'ఎవరికైనా సలహాదారుగా ఉండాలంటే మనమై వారికి నమ్మకం చాలా ముఖ్యం. క్లయింట్లు మన అనుభవం, జ్ఞానం కోసం మాత్రమే మన వద్దకు వస్తారు. అయితే వారు తమ జీవితంలోని అత్యంత క్లిష్టమైన నిర్ణయాల కోసం మనల్ని కలుస్తారు. మనల్ని వారు విశ్వసిస్తారు. కాబట్టి ఇచ్చే సలహా వారికి ఎంతో అమూల్యమైనది. పరిశ్రమ పరిజ్ఞానం, న్యాయ పరిజ్ఞానంతో క్లయింట్లతో శాశ్వత సంబంధాన్ని పెంపొందించుకోవాలి. మన కోసం ఒక బలమైన పునాదిని నిర్మించుకోవడంలో కష్టపడి పనిచేయడం నేర్చుకోవాలి. కొంత కాలంగా ఆమె సంస్థ మెర్లిన్, సిడి బేబీ, డౌన్‌టౌన్ మ్యూజిక్, బెర్కీ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ వంటి ప్రముఖ అంతర్జాతీయ సంస్థలకు మార్గదర్శకత్వాన్ని అందించింది. ఈ విధంగా భారతీయ వినోద పరిశ్రమకు బహుళజాతి ప్రేక్షకుల ప్రాప్యతను పెంచడానికి ఖిమాని చేసిన ప్రయత్నాలు అసమానమైనవి.

అధికంగా అంచనా వేయను

వృత్తితోనే ఆమె ఓపికగా ఉండటం నేర్చుకుంది. ఇంకా దృఢంగా, వ్యూహాత్మకంగా, వాణిజ్యపరంగా ప్రవీణ్యతను సంపాదించింది. 'ఒకరి కీర్తి, జీవితం నా చేతుల్లో ఉన్నాయని నేను ఎప్పుడూ గర్వంగా భావించను. నా నైపుణ్యాన్ని నేను అధికంగా అంచనా వేయను. నన్ను నేను మెరుగులు దిద్దుకునేందుకు నిత్యం కృషి చేస్తూనే ఉంటాను' అంటూ ఆమె వివరించింది. లాభాపేక్షలేని ఉమెన్ ఇన్ మ్యూజిక్ ఇండియా చాప్టర్ చైర్‌పర్సన్‌గా కూడా ఉన్న ప్రియాంక చాలా మంది నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెబుతుంది. అలాగే రోజువారీ అనుభవాలు, వ్యక్తుల నుండి అపారమైన ప్రేరణను పొందుతుంది.







ఆకంటే అలుసా..?

ఎవరినైనా కూరలో కరివేపాకు లెక్క అని తీసేసి మాట్లాడతారు. కానీ కరివేపాకు మాత్రం తీసేసేది కాదండి... ఇది వంటలకు రుచి, సువాసన ఇవ్వడమే కాదు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను సైతం అందిస్తుంది. అవేంటో తెలుసుకుందాం.

- శరీరంలోని విష వ్యర్థాల్ని కరివేపాకు తరిమేస్తుంది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. మలబద్ధకం సమస్యకు చెక్ పెడతాయి.
- డయేరియా సమస్యకు సరైన పరిష్కారం కరివేపాకు. దీనిలో కారిబాజోల ఉంటుంది. అది విరేచనాలకు బ్రేక్ వేస్తుంది. అందుకే ప్రతీ కూరలో కరివేపాకు కచ్చితంగా ఉండేలా చూసుకోవాలి.
- దగ్గు, జలుబులకు చెక్ పెడుతుంది. అందుకే ఈ కాలంలో తప్పక వాడాలి.
- కరివేపాకులో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది రక్త హీనతను తగ్గిస్తుంది.
- కరివేపాకుల్లో యాంటీఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి. అవి బాడీలో షుగర్ లెవెల్స్‌ని కంట్రోల్ చేస్తాయి. డయాబెటిస్ సమస్య ఉన్నవారు కరివేపాకు తింటే ఎంతో మంచిది.
- కిడ్నీ సమస్యలతో బాధపడేవారు కరివేపాకుల్ని ఉడకబెట్టి తాగితే మంచిదే. యూరినరీ సమస్యలకు కూడా కరివేపాకు బాగా పనిచేస్తుంది.
- సరైన పోషకాలు లేని వారికి జుట్టు తెల్లబడుతుంది. అలా జరగకుండా ఉండేందుకు కరివేపాకులు సాయపడతాయి. జుట్టు బాగా పెరిగేందుకు కూడా సహకరిస్తాయి.
- శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించేందుకు కరివేపాకు బాగా పనిచేస్తుంది. చర్మాన్ని కూడా కాపాడతాయి.

ఇట్ల చేద్దాం

చేపలు కడిగేటప్పుడు శెనగపిండి పట్టించి ఐదు నిమిషాలు ఆగాలి. తర్వాత శుభ్రం చేస్తే నీసు వాసన పోతుంది.



ఎమ్మెల్యేల ప్రమాణం...

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులు ఎనిమిది మంది సభకు హాజరు కాలేదు. అక్బరుద్దీన్ ఒవైసీ ప్రొటెం స్పీకర్‌గా ఉండడంతో ప్రమాణం చేయబోమని రాజాసింగ్ ప్రకటించిన విషయం తెలిసిందే. స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రమాణస్వీకారం చేస్తామని ఆయన ప్రకటించారు.

ప్రమాణం చేయని 18 మంది ఎమ్మెల్యేలు

మొదటి రోజు అసెంబ్లీ సమావేశాల్లో 18 మంది ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదు. 119 మంది ఎమ్మెల్యేలకు గానూ వంద మంది ఎమ్మెల్యేలు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌తో కలిపి ఈ సంఖ్య 101. మరో 18 మంది ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదు. వారిలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ఎల్పీ నేత కె చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రులు కెటి రామారావు, కడియం శ్రీహరి, టి పద్మారావు, తోపాటు మహేశ్వర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, వెంకట రమణారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, పైడి రాకేశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు, పాయల్ శంకర్, రామారావు పవార్, రాజాసింగ్ ఉన్నారు.

ఆంగ్లంలో ప్రమాణం చేసింది వీరే

మొదటి అసెంబ్లీ సమావేశాల్లో 17 మంది ఎమ్మెల్యేలు ఆంగ్లంలో ప్రమాణస్వీకారం చేశారు. ఆంగ్లభాషలో ప్రమాణం చేసిన వారిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు లాస్య నందిత, ఎన్ పద్మావతి రెడ్డి, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, బండారి లక్ష్మారెడ్డి, గడ్డం వినోద్, మధుసూదన్ రెడ్డి, కేపీ వివేకానంద, కాలేరు వెంకటేశ్, ప్రేమ్‌సాగర్ రావు, లక్ష్మీకాంతరావు, మదన్‌మోహన్ రావు, ముఠా గోపాల్, మైనంపల్లి రోహిత్, తెల్లం వెంకట్రావ్, గడ్డం వివేక్ ఇంగ్లీష్‌లో ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. ఎంఐఎం నుంచి గెలుపొందిన జాఫర్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, జుల్ఫీకర్ అలీ, మహమ్మద్ మాజీద్ హుస్సేన్, మహమ్మద్ మోబిన్ ఉర్దూలో ప్రమాణం స్వీకారం చేశారు. మిగిలిన 80 మంది సభ్యులు తెలుగులోనే ప్రమాణం చేశారు. పవిత్ర హృదయంతో ప్రమాణం చేసిన వారు సీతక్క, ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అరెకపూడి గాంధీ, చిక్కుడు వంశీకృష్ణ, దొంతి మాధవరెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, కె శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కూనంనేని సాంబశివరావు, మాగంటి గోపీనాథ్, వేముల వీరేశం పవిత్ర హృదయంతో ప్రమాణం చేశారు. మిగిలిన సభ్యులంతా దైవసాక్షిగా ప్రమాణస్వీకారం చేశారు.

విపక్ష సభ్యులను పలకరించిన రేవంత్

అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విపక్ష సభ్యుల వద్దకు వెళ్లి పలకరించారు. మాజీ మంత్రులు టి హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, పి సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి,తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తోపాటు ఎంఐఎం సభ్యులను మర్యాదపూర్వ కంగా కలిసి కరచాలనం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, ఇతర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి వెళ్లారు.

14కు అసెంబ్లీ వాయిదా

అసెంబ్లీ సమావేశాలు ఈనెల 14వ తేదీకి వాయిదా పడ్డాయి. మొదటి రోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం సభను వచ్చే గురువారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటించారు.

ప్రమాణస్వీకారాన్ని బహిష్కరించిన బీజేపీ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీలో శనివారం నిర్వహించిన శాసనసభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా బహిష్కరించారు. నూతనంగా ఎన్నికైన ఆ పార్టీ ఎమ్మెల్యేలు తొలుత బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

ఆయనతో కలిసి చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఎమ్మెల్యేలంతా కలిసి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అక్కడ నుంచి గన్‌పార్కుకు చేరుకున్నారు. అమరవీరుల స్థూపానికి ఏడుగురు ఎమ్మెల్యేలు (రాజాసింగ్ రాలేదు) నివాళులు అర్పించారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్‌ను నియమించడాన్ని నిరసిస్తూ అసెంబ్లీ గేట్-2 వద్ద వారు నిరసనకు దిగారు. ఐదుగురు సీనియర్ ఎమ్మెల్యేలుండగా అక్బరుద్దీన్‌కు ఎలా అవకాశమిస్తారంటూ నినదించారు. పోలీసులు వారికి నచ్చజెప్పి అక్కడ నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఆ తర్వాత ఇదే విషయంపై ఫిర్యాదు చేసేందుకు బీజేపీ ఎమ్మెల్యేలంతా రాజ్‌భవన్‌కు వెళ్లారు. అక్కడ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అందుబాటులో లేరు. దీంతో ఆమె కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. సభలో చాలామంది సీనియర్లు ఉన్నప్పటికీ అక్బరుద్దీన్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించడాన్ని కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు.

కిషన్‌రెడ్డితో భేటీ

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నాడు నూతనంగా ఎన్నికైన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు రాజాసింగ్, పి.హరీశ్‌బాబు, పాయల్ శంకర్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రామారావు పవార్, పాడి రాకేశ్‌రెడ్డి, కె.వెంకటరమణారెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాలతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

అసెంబ్లీ సమావేశాలు, ప్రమాణ స్వీకారం, ప్రొటెం స్పీకర్‌గా ఓవైసీ ఎంపిక అంశంపై వారు చర్చించారు. ప్రొటెం స్పీకర్ ఎవరున్నా సభకు హాజరుకావడమే సరైనదని కొందరు ఎమ్మెల్యేలు వాదించినట్టు తెలిసింది. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ నియమితులైన దృష్ట్యా తమ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీలో శాసనసభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరుకాబోరని రాజాసింగ్ ప్రకటన చేసిన తర్వాత హాజరైతే బాగుండబోదని కిషన్‌రెడ్డి వారించినట్టు సమాచారం. దీంతో ఎమ్మెల్యేలంతా ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. బీజేపీ శాసన సభాపక్ష నేతను ఎన్నుకోవడంపైనా చర్చ జరిగినట్టు తెలిసింది.

బీజేపీ ఫ్లోర్ లీడర్ రేసులో రాజాసింగ్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణరెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. పోటీ తీవ్రంగా ఉండటంతో బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎవర్ని నియమించాలనేది ఇప్పుడు ఆ పార్టీ నాయకత్వానికి సవాల్‌గా మారింది. గత శాసనసభలోనూ రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, రాజాసింగ్‌లలో ఎవర్ని నియమించాలనే విషయం ఎటూ తేల్చకపోవడంతో శాసనసభాపక్ష నేత లేకుండానే కాలం వెళ్లబుచ్చిన విషయమూ తెలిసిందే.

మంత్రులకు శాఖలు కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వనున్నారు. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని మంత్రిపదవులు దక్కని ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం సందర్భంగా అసెంబ్లీ లాబీల్లో అనుకోవడం వినిపించింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ సైతం ఇచ్చింది. ప్రకటించిన శాఖల వివరాలిలా ఉన్నాయి.

'చేయూత'తో 90.10 లక్షల కుటుంబాలకు లబ్ది

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ 'చేయూత' పథకం క్రింద రూ. 10 లక్షల వరకు ఉచితంగా వైద్య సాయం అందించడం వల్ల 90.10 లక్షల కుటుంబాలకు లబ్ది చూకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం గుర్తించిన ఆస్పత్రుల్లో లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శనివారం శాసన సభ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ స్కీం ద్వారా 1,672 వైద్యపరమైన విభిన్న ప్యాకేజీలు అందుబాటులోకి రావడంతో పాటు 21 స్పెషాలిటీ సేవలు కూడా అనారోగ్య బాధితులకు సమకూరుతాయని వివరించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను అందించి, తద్వారా వారికి ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా చూడాలనేది ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

ఛాలెంజ్‌గానే ఆర్థికశాఖ తీసుకున్నా

- ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్రం రూ.ఐదున్నర లక్షల కోట్ల అప్పుల్లో ఉందనీ, ఈ విషయం తెలిసే ఛాలెంజ్‌గా ఆర్థికశాఖను ఎంచుకున్నానని ఆ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారనీ, దాన్ని సరిదిద్దాల్సిన గురుతర బాధ్యత తనతో పాటు ఆ శాఖ అధికారులందరిపై ఉన్నదని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఆర్థిక శాఖ కార్యాలయంలో శనివారంనాడాయన ఆ శాఖఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఆదాయ వ్యయాలు, అప్పుల గురించి ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కే రామకష్ణారావు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంపద సృష్టించి, దాన్ని ప్రజలకు పంచడం కోసం ఆదాయ వనరుల అన్వేషణ కోసం అధికారులు తమ మేధస్సును ఉపయోగించాలని చెప్పారు. ఉద్యోగులుగా కాకుండా రాష్ట్రాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో తాను పాదయాత్ర చేసినప్పుడు అన్ని వర్గాల ప్రజలు చెప్పుకున్న బాధలు విన్న తర్వాత, తెచ్చుకున్న తెలంగాణకు అర్థం లేదని భావించానన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకే కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీల అభయహస్తాన్ని మ్యానిఫెస్టోలో ప్రకటించామన్నారు. ఇండ్లు లేక కొందరు, కొలువులు లేక నిరుద్యోగులు, ఉన్నత చదువులు చదివించలేక విద్యార్థుల తల్లిదండ్రులు, ఉన్నత చదువులు చదివిన కొలువులు రాకపోవడంతో పెళ్లిళ్లలో క్యాటరింగ్ సప్లయర్స్‌గా వెళ్లి పనిచేస్తున్న యువత దుస్థితిని పాదయాత్రలో చూశానని చెప్పుకున్నారు. ఉచితాలను ప్రజలకు ప్రభుత్వాలు ఫ్రీగా ఇవ్వడం లేదనీ, మానవ వనరులపై పెట్టుబడి పెడుతున్నామనే భావించాలని అన్నారు. దానివల్ల జీడీపీ పెరుగుతుందని వివరించారు. సమావేశంలో ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కే రామకృష్ణారావు, సెక్రటరీ టీకే శ్రీదేవి, జాయింట్ సెక్రటరీలు కష్ణ భాస్కర్, కే హరిత, అడిషనల్ సెక్రటరీ ఆర్ రవి తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి , ఆరోగ్యశ్రీ పథకాలకు శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)

ఆనందంగా ఉందని చెప్పారు. తెలంగాణను సంక్షేమ , అభివృద్ధి రాజ్యంగా మారుస్తామని రేవంత్ అన్నారు.

జీరో ఛార్జీ టికెట్, ఆరోగ్యశ్రీ లోగో ఆవిష్కరణ

ఈ సందర్భంగా మహాలక్ష్మి ఉచిత ప్రయాణం కోసం జీరోఛార్జీ టికెట్‌ను, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం లోగో, పోస్టర్‌ను సీఎం ఆవిష్కరించారు. పథకాల ప్రారంభం అనంతరం సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా , ఆర్టీసీ ఎండీ సజ్జనార్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇతర అధికారులు కలిసి అసెంబ్లీ ఆవరణ నుంచి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు బస్సులో ప్రయాణం చేశారు. సీఎం రూ. 10 చెల్లించి కండక్టర్ నుంచి టికెట్ తీసుకున్నారు.

పాల్గొన్న మంత్రులు, ప్రముఖులు

మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాల ప్రారంభోత్సవంలో మంత్రులంతా పాల్గొన్నారు. సీఎం రేవంత్‌తోపాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎన్.ఉత్తమ్‌కుకమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, దామోదర రాజనరసింహ, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు వచ్చారు. అలాగే సీఎస్, డీజీపీ, వైద్యఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీ, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, డైరెక్టర్ రాజమౌళి తదితరులు హాజరయ్యారు.

వాకర్ సాయంతో నడిచిన కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

ఆయన హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. గాయం నుంచి క్రమంగా కోలుకుంటున్నారు. శస్త్రచికిత్స తర్వాత కేసీఆర్‌ను వైద్యులు శనివారం నడిపించారు. వారి సూచనల మేరకు వాకర్ సాయంతో బీఆర్ఎస్ అధినేత మెల్లగా అడుగులు వేశారు. ఇందుకు సంబంధించిన వీడియోని ఆ పార్టీ ఎక్స్ వేదికగా షేర్ చేసింది. ఇది చూసిన నెటిజన్లు, పలువురు రాజకీయ ప్రముఖులు కేసీఆర్ త్వరగా కోలుకుని ప్రజా సేవలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారు.

శస్త్రచికిత్స తర్వాత కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడిందని యశోద కన్సల్టెంట్ డాక్టర్ ప్రవీణ్ రావు తెలిపారు. త్వరితగతిన కోలుకునేందుకు అనుకూలంగా ఆయన శరీరం సహకరిస్తోందని చెప్పారు. మానసికంగా కూడా కేసీఆర్ దృఢంగా ఉన్నారని వెల్లడించారు. మరో రెండు,మూడు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆరు నుంచి ఎనిమిది వారాల విశ్రాంతి అవసరమన్నారు. తుంటి మార్పిడి శస్త్ర చికిత్స చేసిన పేషెంట్ల ను వారి వారి శారీరక, మానసిక సామర్థ్యాన్ని పరిశీలించి వారిని "మొబిలైజేషన్ స్టార్ట్" చేస్తారని చెప్పారు. ఇందులో భాగంగా కేసీఆర్ బెడ్ బయటకు తీసుకొచ్చి కూర్చొబెట్టి వాకర్ సాయంతో నడిపించే ప్రయత్నం చేసినట్టు తెలిపారు. " కేసీఆర్ గారి ఆరోగ్య పరిస్థితిలో ప్రోగ్రెస్ బాగుంది. చాలా వేగంగానే రికవరీ అవుతున్నారు. వాకర్‌తో బెడ్ బయటకు వచ్చి కూర్చున్నారు. వాకర్ సాయంతో మేము రూమ్‌లో నడిపించే ప్రయత్నం చేసినప్పుడు కేసీఆర్ శరీరం బాగా స్పందించింది. అక్కడ రూమ్ లో వాకర్ సాయం తో నడిచారు. దీన్ని మెడికల్ పరిభాషలో " మొబిలైజేషన్ స్టార్ట్" అంటారు. హిప్ రీప్లేసెమెంట్ జరగ్గానే పేషెంట్ ను నడిపించే ప్రయత్నం చేస్తాం. వారు ఆపరేషన్ నొప్పి తగ్గి "మినిమం పెయిన్" తో కోలుకుంటున్నారు. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు కూడా చేయిస్తున్నాం. మెడికల్‌గా స్టేబుల్ గా ఉన్నారు. కేసీఆర్ బాడీ బాగా సహకరిస్తున్నది. సాధారణ ఆహారం తీసుకుంటున్నారు. మరికొద్ది రోజుల పాటు ఫిజియో థెరఫీ కొనసాగించాల్సి వుంటుంది. ఇలానే శరీరం సహకరిస్తే మరో రెండు మూడు రోజుల్లో కేసీఆర్ డిశ్చార్జ్ చేస్తాము" అని డాక్టర్ ప్రవీణ్ రావు వెల్లడించారు.

పారిశ్రామిక, ఐటీ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతాం.. : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పారిశ్రామిక, ఐటీ రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని పరిశ్రమలు, ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం అసెంబ్లీ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ప్రకటించిన ఐటీఐఆర్ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తారని వెల్లడించారు.ఫార్మాసిటీ విషయంలో ప్రజలు ఆలోచనలు కూడా పరిగణనలోకి తీసుకుని ఓ నిర్ణయానికి వస్తామన్నారు.శాసన సభలో మంచి ఫలవంతమైన చర్చలు జరిగేలా చూస్తామని తెలిపారు.

కాసుల వర్షం

- కాశ్వీ, అనాబెల్‌కు రూ. 2 కోట్లు
- వృందాకు రూ. 1.3 కోట్లు
- డబ్ల్యూపీఎల్ ప్లేయర్స్ వేలం



నవతెలంగాణ-ముంబయి

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) వేలంలో భారత యువ క్రికెటర్ల కాసుల పంట పండింది. డబ్ల్యూపీఎల్ తొలి వేలంలో నిరాశ ఎదురైనా.. ఏడాది కాలంగా కఠోర సాధన చేసిన కాశ్వీ గౌతమ్, వృందా దినేశ్‌లు కండ్లు చెదిరే బిడ్లు దక్కించుకున్నారు. పేస్ ఆల్‌రౌండర్ కాశ్వీ గౌతమ్ రూ. 2 కోట్లకు గుజరాత్ జెయింట్స్ సొంతమవగా, డ్యాషింగ్ బ్యాటర్ వృందా దినేశ్ రూ. 1.3 కోట్లకు యూపీ వారియర్స్ శిబిరంలో చేరింది. అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లుగా వేలంలోకి వచ్చిన ఈ ఇద్దరు అత్యధిక ధరతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ అనాబెల్ సుదర్‌లాండ్ సైతం రూ.2 కోట్లు దక్కించుకుంది. అత్యధిక మొత్తం సొంతం చేసుకున్న విదేశీ ప్లేయర్‌గా నిలిచింది. డబ్ల్యూపీఎల్ మినీ వేలం శనివారం ముంబయిలో జరిగింది.



ఢిల్లీ క్యాపిటల్స్ సొమ్మంతా సుదర్‌లాండ్‌పై పెట్టేసింది. ఆమె కోసం రూ. 2 కోట్లు వెచ్చించిన క్యాపిటల్స్ అందుబాటులో ఉన్న పర్సులో ఏకంగా 88 శాతం ఖర్చు చేసింది. శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు రూ. 30 లక్షల కనీస ధరతో వేలంలోకి రాగా.. ఎవరూ ఆసక్తి చూపలేదు. విండీస్ మాజీ కెప్టెన్ డాటిన్, ఆసీస్ ఆల్‌రౌండర్ కిమ్ గార్త్‌లకు సైతం వేలంలో నిరాశే ఎదురైంది. భారత క్రికెటర్లు ఏక్తా బిస్త్ రూ. 60 లక్షలు, వేద కృష్ణమూర్తి, సబ్బినేని మేఘన రూ. 30 లక్షలు దక్కించుకున్నారు. తొలి సీజన్‌లో రూ. 1.6 కోట్లు దక్కించుకున్న దేవిక వైద్య.. ఈ సారి బిడ్లను ఆకర్షించలేదు. షబ్నిమ్ ఇస్మాయిల్ (దక్షిణాఫ్రికా) కోసం ముంబయి ఇండియన్స్ రూ. 1.2 కోట్లు వెచ్చించగా.. ఆసీస్ బ్యాటర్ లిచ్‌ఫీల్డ్‌ను రూ. 1 కోటితో గుజరాత్ జెయింట్స్ సొంతం చేసుకుంది. ఇక తెలుగమ్మాయి త్రిష పూజిత రూ. 10 లక్షల కనీస ధరకు గుజరాత్ జెయింట్స్ గూటికి చేరుకుంది. ఇక మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ 2024 ఫిబ్రవరిలో జరుగనుంది. ముంబయి, బెంగళూర్‌లలోని ఏదేని నగరం సీజన్ మొత్తానికి ఆతిథ్యం ఇవ్వనుంది.

ఇక ధనాధన్

- భారత్, దక్షిణాఫ్రికా తొలి టీ20 నేడు
- ఇరు జట్లు నుంచి బరిలో యువ ఆటగాళ్లు

రాత్రి 7.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



ఇటు భారత్, అటు దక్షిణాఫ్రికా.. 2024 టీ20 ప్రపంచకప్ ముంగిట ఆడనున్న సన్నాహక మ్యాచులు ఆరు టీ20లు. భారత్‌తో సిరీస్ అనంతరం సఫారీ ఏకంగా ప్రపంచకప్ జట్టును ప్రకటించనుంది. భారత్‌కు అఫ్గనిస్థాన్‌తో సిరీస్ సైతం ఉంది. రెండు జట్లు ఐపీఎల్, ఎస్‌ఏ20 లీగ్‌ల్లో ప్రదర్శనను సైతం పరిగణనలోకి తీసుకుంటాయి. ఇరు జట్లలో సీనియర్లు దూరమైన వేళ కుర్ర క్రికెటర్లు ప్రపంచకప్ జట్టులో బెర్త్‌పై కన్నేసి బరిలోకి దిగుతున్నారు. భారత్, దక్షిణాఫ్రికా తొలి టీ20 పోరు నేడు.



నవతెలంగాణ-డర్బన్

సెలక్షన్ డైలామా!

టీమ్ ఇండియా తుది జట్టు కూర్పుపై కుస్తీ పడుతోంది. శుభ్‌మన్ గిల్ రాకతో ఓపెనింగ్ జోడీ ఎవరనేది ఉత్కంఠగా మారింది. ఆసీస్‌తో సిరీస్‌లో యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్ రాణించారు. రుతురాజ్ ఓ మ్యాచ్‌లో శతకంతో చెలరేగాడు. యశస్వి పవర్‌ప్లేలో పవర్‌ఫుల్ ప్రభావం చూపించాడు. గిల్ ఓపెనర్‌గా వస్తే ఈ ఇద్దరిలో ఒకరు బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. శ్రేయస్ అయ్యర్ వైట్‌బాల్ ఫార్మాట్‌లో దూకుడు చూపిస్తున్నాడు. వేగంగా పరుగులు సాధిస్తున్నాడు. అయినా, యువ క్రికెటర్ తిలక్ వర్మకు ఈ ఫార్మాట్‌లో అవకాశం ఇవ్వాలనే వాదన బలంగా వినిపిస్తోంది. బ్యాటింగ్ లైనప్‌లో కుడి-ఎడమ కాంబినేషన్‌కు సైతం తిలక్ వర్మ ఉపయుక్తం. సూర్య కుమార్, రింకూ సింగ్‌లు మంచి ఫామ్‌లో ఉన్నారు. యువ వికెట్ కీపర్ జితేశ్ శర్మ కంగారూలపై ఖతర్నాక్ ప్రదర్శన చేశాడు. క్రీజులోకి వచ్చీ రాగానే దంచికొడ్తున్నాడు. జితేశ్‌కు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు జట్టు మేనేజ్‌మెంట్ సుముఖంగా కనిపిస్తోంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరల్డ్ నం.1 రవి బిష్ణోయ్‌తో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పోటీపడుతున్నాడు. ఆసీస్‌తో సిరీస్‌లో బిష్ణోయ్ అత్యధిక వికెట్లు కూల్చాడు. సఫారీలపైనా ప్రభావం చూపేందుకు సిద్ధమవుతున్నాడు. మరోవైపు కుల్దీప్ యాదవ్ సైతం భీకర ఫామ్‌లో ఉన్నాడు. ఈ ఇద్దరిలో ఎవరు తుది జట్టులో నిలుస్తారో చూడాలి. మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, ముకేశ్ కుమార్‌లలో ఒకరు బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. రవీంద్ర జడేజా, దీపక్ చాహర్‌లు ఆల్‌రౌండర్లుగా జట్టులో నిలువనున్నారు!.

భలే మంచి ఛాన్స్!

టీ20 ప్రపంచకప్ ముంగిట వెస్టిండీస్‌తో సఫారీలు మరో మూడు టీ20లు ఆడాల్సి ఉంది. కానీ ఆ సిరీస్‌లో ప్రపంచ కప్ జట్టే తలపడనుంది. దీంతో వరల్డ్‌కప్ రేసులో నిలిచేందుకు, సత్తా చాటేందుకు సఫారీ క్రికెటర్లకు ఇదే చివరి అవకాశం. దీంతో భారత్‌తో సిరీస్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగేందుకు సిద్ధమవుతున్నారు. రీజా హెండ్రిక్స్, స్టబ్స్, ఫెరీరా, మార్కో జాన్సెన్ సహా జెరాల్డ్, బర్గర్‌లు వరల్డ్‌కప్ బెర్త్‌పై కన్నేశారు. స్వదేశంలో అనుకూల పరిస్థితుల్లో మెరిస్తే.. ప్రపంచకప్ జట్టు రేసులో నిలిచేందుకు అవకాశం ఎక్కువ. కెప్టెన్ ఎడెన్ మార్క్‌రామ్, డెవిడ్ మిల్లర్ సైతం తమదైన జోరు చూపించాలని ఎదురు చూస్తున్నారు. గత సీజన్ ఎస్‌ఏ20లో మార్క్‌రామ్ పరుగుల మోత మోగించాడు. కొన్నాండ్లుగా ఈ ఫార్మాట్‌లో మిల్లర్ అద్భుతాలు చేస్తున్నాడు. ఈ జోడీ బ్యాట్‌తో అంచనాలు అందుకుంటే.. సఫారీలకు బ్యాటింగ్ లైనప్‌లో కష్టాలు ఉండవు. షంషి, కేశవ్ మహరాజ్‌లు భారత్‌పై మాయ చేసేందుకు చూస్తుండగా.. జాన్సెన్, జెరాల్డ్‌లు పేస్ సత్తా చాటనున్నారు.

రూ.450 కోట్లు ఆర్జన!

దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు క్రిస్మస్‌ను ముందే జరుపుకోనుంది. మూడు ఫార్మాట్ల పర్యటనకు భారత జట్టు రావటంతో.. ఆ దేశ క్రికెట్ బోర్డు రానున్న 20 రోజుల్లో ఏకంగా రూ.450 కోట్లు ఆర్జించనుంది. మూడు టీ20లు, మూడు వన్డేలు, రెండు టెస్టులు భారత జట్టు ఇక్కడ ఆడనుంది. తొలి టీ20 మ్యాచ్‌కు ఇప్పటికే టికెట్లు పూర్తిగా అమ్ముడయ్యాయి. సిరీస్‌లో మిగతా మ్యాచులకు సైతం టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడు కానున్నాయి. దీంతో పండుగ సీజన్‌లో సఫారీ క్రికెట్ బోర్డు కాసుల పంట పండనుంది.

పిచ్, వాతావరణం

డర్బన్‌లో నేడు ఉదయం వర్షం కురిసే అవకాశం ఉంది. మధ్యాహ్నం వరకు చిరుజల్లులు కొనసాగనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. మ్యాచ్ సమయంలో వర్షం సూచనలు లేకపోయినా వాతావరణం మేఘావృతమై ఉండనుంది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో పేసర్లు వికెట్ల వేటలో ప్రభావం చూపనున్నారు. ఇక్కడ గతంలో ఆసీస్‌తో మ్యాచుల్లో తొలి ఇన్నింగ్స్‌ల్లో 190 పైచిలుకు పరుగులు నమోదయ్యాయి. నేడు భారత్, సఫారీ టీ20లోనూ భారీ స్కోర్లకు అవకాశం ఉంది. ఇక్కడ టాస్ ప్రభావం పెద్దగా ఉండదు.

తుది జట్లు (అంచనా)

భారత్ : యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్/రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, దీపక్ చాహర్, కుల్దీప్ యాదవ్/రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్/ముకేశ్ కుమార్.

దక్షిణాఫ్రికా : హెండ్రిక్స్, మాథ్యూ, మార్క్‌రామ్ (కెప్టెన్), క్లాసెన్ (వికెట్ కీపర్), డెవిడ్ మిల్లర్, ఫెరీరా, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, జెరాల్డ్, బర్గర్, షంషి.

ముగిసిన జిమ్నాస్టిక్స్ పోటీలు



హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా 27వ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్స్ శనివారం ముగిశాయి. సుచిత్రలోని విజె జిమ్నాస్టిక్స్ అకాడమీలో జరిగిన పోటీల్లో గర్ల్స్, బాయ్స్ విభాగాల్లో కలిపి సుమారు 500 మంది జిమ్నాస్ట్‌లు పోటీపడ్డారు. డిసిపి సత్యనారాయణ, సిఎంఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమ, జిమ్నాస్టిక్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌పాల్ రెడ్డి తదితరులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

సోనియాకు మోడీ, స్టాలిన్ ప్రభృతుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్ర నాయకులు, మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ 77వ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రభృతులు శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ కూడా చిరకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మోడీ ట్వీట్ చేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, శశిథరూర్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అణగారిన ప్రజల హక్కుల కోసం సోనియా గాంధీ పోరాటం చేస్తున్నారని ఖర్గే పేర్కొన్నారు. సోనియా జీవన ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకమని వేణుగోపాల్ కొనియాడారు. కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించి ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో ఆ విజయాన్ని సోనియాకు పుట్టినరోజు కానుకగా అభివర్ణించిన స్థానిక నేతలు ఆమె జన్మదిన వేడుకలను హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావుతో 78 కిలోల కేక్ కట్ చేయించి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఇతర మంత్రులు, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహారాష్ట్ర, కర్ణాటకలో

- ఎన్ఐఎ విస్తృత సోదాలు
- 44 చోట్ల ప్రత్యేక ఆపరేషన్
- 15 మంది అరెస్ట్

పూణె/బెంగళూరు : మహారాష్ట్ర, కర్ణాటకలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) శనివారం విస్తృత సోదాలు నిర్వహించింది. ఈ రెండు రాష్ట్రాల్లో 44 ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహించిన ఈ సోదాల్లో 15 మందిని అరెస్టు చేసినట్లు ఎన్ఐఎ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) కుట్ర కేసుకు సంబంధించి ఈ సోదాలు నిర్వహించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలోని పడ్గాబోరివలి, థానె, మీరా రోడ్, పూణేలోనూ కర్ణాటకలోని బెంగళూరులో ప్రాంతంలో శనివారం ఉదయం నుంచి ఎన్ఐఎ అధికారులు స్థానిక పోలీసులతో కలిసి సోదాలు చేపట్టారు. ముంబయి పక్కనే ఉన్న థానె, పూణేతో పాటు మీరాభయాందర్‌లో ఎన్ఐఎ సిబ్బంది, స్థానిక పోలీసులతో కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో ఆకిఫ్ అతీఖ్ నాచన్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. నాచన్ ఆగస్టులో పేలుడు పదార్థాల తయారీ కేసులో అరెస్టయ్యాడని ఎన్ఐఎ పేర్కొంది. ఆ తర్వాత బెయిల్‌పై బయటకు వచ్చి తిరిగి టెర్రర్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు తెలిసిందని పేర్కొంది. దీంతో ఈ కేసుతో సంబంధమున్న వారందరినీ పట్టుకునేందుకు ఎన్ఐఏ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన ప్రాంతాల్లో భారీ మొత్తంలో నగదు, పేలుడు పదార్థాలు, పదునైన ఆయుధాలు, కుట్రలకు సంబంధించిన పత్రాలు, ఫోన్లు, పలు ఇతర డిజిటల్ గాడ్జెట్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఐఐటీల్లో తగ్గిన నియామకాలు

ఆర్థిక మందగమనమే కారణం3



న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా ఆర్థికాభివృద్ధి నత్తనడక నడుస్తోంది. ఈ వాతావరణం మన దేశంలోనూ కన్పిస్తోంది. ఫలితంగా ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీలు)లలో సైతం క్యాంపస్ నియామకాలు తగ్గిపోతున్నాయి. ఐఐటీలలో తుది నియామకాల వారం ఈ నెల 1న ప్రారంభమైంది. గత సంవత్సరంతో పోలిస్తే నియామకాలు 15%-30% మధ్య తగ్గిపోయాయి. నియామకాల ప్రక్రియ ప్రారంభమై వారం రోజులు గడిచినప్పటికీ అనేకమంది విద్యార్థులకు ఇప్పటికీ ఉద్యోగాలు రాలేదు. రాబోయే రోజులలో పరిస్థితి మరింత దారుణంగా ఉండవచ్చునని అంచనా. సాధారణంగా కంప్యూటర్ సైన్స్ కోర్సులు చదివే విద్యార్థులకు పలు రకాల ఉద్యోగాలు లభిస్తుంటాయి. వారికి అనేక ఆఫర్ లెటర్లు కూడా వస్తుంటాయి. కానీ ఈ సంవత్సరం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కొందరు విద్యార్థులకైతే ఒక్క ఆఫర్ కూడా రాలేదు. '8-10 మంది విద్యార్థులను తీసుకునే కంపెనీలు ఇప్పుడు ఒకరిద్దరిని మాత్రమే తీసుకుంటున్నాయి. కొన్ని కంపెనీలు క్యాంపస్‌కు వస్తున్నప్పటికీ ఎవరినీ ఉద్యోగంలోకి తీసుకోవడం లేదు' అని ఖరగ్‌పూర్ ఐఐటీకి చెందిన ఓ విద్యార్థి వాపోయాడు. టెక్నాలజీ, కన్సల్టింగ్, ఇతర సేవల రంగాలు సహా పలు రంగాలలో ఆర్థికాభివృద్ధి మందగించడమే ఈ పరిస్థితికి కారణం. ఆర్థిక మార్పిడులు, భౌగోళిక రాజకీయ ఆర్థిక ఆందోళనలు, మాంద్యం భయాలు అంతర్జాతీయంగా ఆర్థిక వృద్ధికి ప్రతిబంధకాలుగా మారాయి. ముఖ్యంగా ఐటీ రంగంలో ఈ పరిస్థితి కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. రాబోయే రెండు మూడు త్రైమాసికాలలో కూడా ఇది కొనసాగవచ్చునని ఫౌండిట్ జాబ్ పోర్టల్ (గతంలో మాన్‌స్టర్) సీఈఓ శేఖర్ గారిస తెలిపారు. ఆటోమొబైల్, రిటైల్, బ్యాంకింగ్ వంటి టెక్నాలజీ యేతర రంగాలు నియామకాలను గణనీయంగా తగ్గించాయి. పాత ఐఐటీలు ఢిల్లీ, బాంబే, కాన్పూర్, మద్రాస్, ఖరగ్‌పూర్, రూర్కీ, గౌహతి, వారణాసిలో కూడా ఆందోళనకర పరిస్థితులు కన్పిస్తున్నాయి. దేశంలో మొత్తం 23 ఐఐటీలు ఉండగా ఇతర సంస్థల కంటే పాత ఐఐటీలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవి. ఈ సంస్థలలో ప్రవేశం పొందాలంటే ఎంతో పోటీని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ సంస్థలలో చదివిన విద్యార్థులను ఉద్యోగాలలోకి తీసుకునేందుకు కంపెనీలు పోటీ పడుతుంటాయి. అయితే ఇప్పుడు ఆ వాతావరణం కన్పించడం లేదు. 'ఇది ఓ చక్రం లాంటిది. గతంలో తాకిడి ఎక్కువగా ఉన్నప్పుడు విద్యార్థులను ఉద్యోగాలలో చేర్చుకునేందుకు కంపెనీలు ఒకదానితో మరొకటి పోటీ పడ్డాయి. ఇప్పుడు వేగం మందగించింది. గతంలో తీసుకున్నంత మంది విద్యార్థులు ఇప్పుడు అవసరమా అని ఇతరులు కూడా ప్రశ్నించుకుంటున్నారు' మరో విద్యార్థి చెప్పాడు. ఖరగ్‌పూర్ ఐఐటీలో ఇప్పటి వరకూ ఏడుసార్లు నియామక ప్రక్రియను నిర్వహించారు. 1,181 మంది విద్యార్థులకు ఆఫర్ లెటర్లు అందాయి.

గత సంవత్సరం ఇదే సమయంలో 1,300 మందికి ఆఫర్ లెటర్లు ఇచ్చారు. ఐఐటీ వారణాసి (బీహెచ్‌యూ) గత సంవత్సరం నాలుగు రోజులలోనే వెయ్యి ఆఫర్ లెటర్లు పొందగా ఇప్పుడు 850 లెటర్లు మాత్రమే వచ్చాయి.

స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్

ఈనెల14న ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

శాసనసభ స్పీకర్ ఎన్నిక ఈ నెల 14న జరగనుంది. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఆధ్వర్యంలో ఆ ఎన్నిక జరగనుంది. గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ నోటిఫికేషన్ ద్వారా సమయాన్ని నిర్ణయించాల్సి ఉన్నది. స్పీకర్ పదవికి ఇప్పటికే కాంగ్రెస్ పక్షం తరపున మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ పేరును ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉన్నది. స్పీకర్ ఎన్నిక తర్వాత కొలువుదీరిన ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. దానిపై సభ్యులు చర్చిస్తారు.

అనంతరం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) సమావేశమై...సభను ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించనుంది. శనివారం శాసనసభలో ఎమ్మెల్యేలు ప్రమాణం చేశారు. కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణం ముగిసిన తర్వాత శాసనసభ ఈ నెల14కు వాయిదా పడింది.

మేడిగడ్డపై సీబీఐ దర్యాప్తు కోరుతూ పిల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మేడిగడ్డ రిజర్వాయర్ కుంగుబాటుకు బాధ్యులు ఎవరో తేల్చేందుకు ఆ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును సీబీఐకి బదలాయించాలంటూ కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి నిరంజన్ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ రూ.86 వేల కోట్ల సేకరణ వ్యవహారంపై కూడా సీబీఐ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ)లతో దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరారు. పిల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సీబీఐ, డ్యాం సేఫ్టీ అథారిటీ, జాతీయ విపత్తుల నిర్వహణ మండలి, ఎస్ఎఫ్ఐఓలను ప్రతివాదులుగా పేర్కొన్నారు. మహదేవ్‌పూర్ పోలీసులు నమోదు చేసిన కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తేనే కుంగుబాటుకు అసలు కారణాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ కౌన్సిల్ ఈ ఏడాది నవంబరు 1న ఇచ్చిన రిపోర్టును కూడా పరిగణనలోకి తీసుకుని బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలని కోరారు. మేడిగడ్డతోపాటు ఇతర రిజర్వాయర్ల భద్రతకు వీలుగా చర్యలు తీసుకునేలా నేషనల్ డ్యాం సేఫ్టీ కౌన్సిల్‌కి ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. సీబీఐ దర్యాప్తు జరిపించాలని కోరారు. ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది.

గాఢాంధకారంలో శ్రీలంక..

- దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా బంద్



కొలంబో: ఆర్థిక సంక్షోభంతో కొట్టిమిట్టాడుతున్న ద్వీప దేశం శ్రీలంకను విద్యుత్ సమస్య కూడా చుట్టుముట్టింది. సాంకేతిక సమస్య తలెత్తడంతో దేశ వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ మేరకు విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న సిలోన్ ఎలక్ట్రిసిటీ బోర్డు (సీఈబీ) ప్రకటన విడుదల చేసింది. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్టు సీఈబీ అధికార ప్రతినిధి వెల్లడించారు. విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. కాట్‌మలే-బియగమా మధ్య ప్రధాన విద్యుత్ లైనులో సమస్య ఏర్పడంతో సరఫరాకు అంతరాయం తలెత్తినట్టు తెలుస్తోంది. 2022 నుంచి శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దీంతో ఇంధనం, ఆహారపదార్థాలు, ఔషధాలు ఇలా అన్నింటికీ కొరత ఏర్పడింది. విదేశీ మారక నిల్వలు కూడా తక్కువ కావడంతో ఇంధన రవాణాకు డబ్బులు చెల్లించలేని పరిస్థితి తలెత్తింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.